*సంపాదకీయం:*

## హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యత.

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యద హుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ సంవత్సరపు ప్రత్యేక సంచిక కొరకు " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత " అనే శీర్షికను ప్రచురించుటకు అనుమతి నిచ్చిరి. వారు నిర్విర్యామంతో ఉన్నప్పటికి వారు విశ్వాసభరిత సందేశమును అందించిరి. ఆ సందేశము నిశ్చయముగా పాఠకులకు విశ్వాసంతో పాటు విజ్ఞానంను కూడ పెంపొందించును. పరిపూర్ణ తేజస్సు గల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ఈ కరుణా, ప్రేమలకు మనము కృతజ్ఞులము కావలెను. మనస్పూర్తిగా వారి కొరకు దుఆ చేయవలెను. **అల్లాహుమ్మ అయ్యద్ ఇమామన బి రూహిల్ ఖుద్స్, వ బారిక్ లనా ఫి ఉమ్రి హి, వ అమ్రి హి.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతకు చెందిన ఆధారాలన్నింటిని ఏకం చేయడం అసాధ్యమనడంలో ఎలాంటి సందేహం లేదు. అనగా వారి (అ) జీవిత మంతయు, వారి (అ) రచనలు, వారి ఉపన్యాసాలు, వారి రూపు రేఖలు, వారి అలవాట్లు అభిరుచులు. వారి అనుచరులు, వారి సంతానం, వారి దైవాభిమానం, వారికి ప్రవక్త పట్ల గల ప్రేమ, వారికి ఖుర్ఆన్ పట్ల గల ప్రేమాభిమానాలు, వారి భవిష్యవాణులు, వారి సంకేతాలు, నిదర్శనాలు, వారి దుఆల స్వీకరణ, వారి విజ్ఞానం, విజ్ఞత, వారి ఇస్లాం సేవలు, ప్రాణుల పట్ల వారి సేవలు, మానవుల పట్ల వారికి గల సానుభూతి ఇలా మొత్తానికి అనేక కోణాలలో గల వారి సత్యతకు చెందిన ఆధారాలను సేకరించడం ముమ్మాటికి అసాధ్యం. కావున మేము కేవలం వారి ఒక కోణాన్ని మాత్రమే పాఠకుల ముందు ప్రవేశపెట్టుటకు ప్రయత్నించాము. వారి సత్యతకు చెందిన అనేక కోణాలు, అనేక ఆధారాలు నిశ్చయముగా మిగిలిపోయాయి అనే భావన మాలో గలదు.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతకు చెందిన అనేక ఆధారాలు నలువైపుల వ్యాపించి ఉన్నాయి. ఒకవేళ ఏ బాధితుడైన వాటిని సేకరించి వాటిని కూలంకుశంగా అధ్యాయణం చేసినచో వారిపై తప్పకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత బహిర్గతమగును. మనస్పూర్తిగా అన్వేషించిన వారు తప్పకుండా వాస్తవాన్ని గ్రహిస్తారు. అలాంటి వారు వారిని స్వీకరిస్తూ వారి జమాఅత్‌లో చేరుతారు.

వారు (అ) అల్లాహ్ మరియు అతని ప్రవక్త భవిష్యవాణుల ప్రకారం ముస్లిం సమాజానికి అవసరమున్న నిర్ణీత సమయంలో అవతరించిరి. సమాజం మొత్తం వారి రాక కోసం ఎదురు చూడసాగెను. ముస్లిం సమాజ మహాత్ముల భవిష్యవాణులను అనుసరించి ఆ సమయంలో ప్రతి ఒక్కరి నోట మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 14వ శతాబ్దములో అవతరించునని వెలువడు చుండెను. కావున సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం వారు నిర్ణీత సమయంలో అనగా 13వ శతాబ్దపు చివరిలో మరియు 14 శతాబ్ధపు ప్రారంభములో అవతరించినారు.

## విషయ సూచిక


సంపాదకీయం 1
పవిత్ర ఖుర్ఆన్ 2
హదీస్ 4
ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 5
హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సంక్షిప్త చరిత్ర. 6
(ఉపన్యాసము: ఫలహ్ అహ్మద్ ఖమర్, మురబ్బి సిల్‌సిలా.)
దైవాభిమానం, ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (స) పట్లగల అభిమానం వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర. 13
(ఉపన్యాసము : సయ్యద్ సయీదొద్దీన్, ఖాదియాన్.)
హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విరోధుల భయంకర మరణం. 20
(ఉపన్యాసం: హిదాయతుల్లాహ్ మండాషి, ఖాదియాన్. )
హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)పై ఏడు వ్యాజ్యములు, తమరి సత్యతకు ఏడు నిదర్శనములు. 28
(ఉపన్యాసం : నసీర్ అహ్మద్ ఆరీఫ్, ఖాదియాన్)


అల్లాహ్ తాలా కూడ తన సాంప్రదాయం మరియు వాగ్దానాల మేరకు అనగా **ఇన్నా ల ననసురూ రుసులనా, కతబల్లాహు ల అఘ్లిబన్న అనా వ రుసులి** మరియు **ఇన్నహుం లహుం మన్సూరూన్.** వారికి సహాయ సహకారము లనందించెను. వారి వ్యతిరేకులు ముసల్మానులైనను, హిందువులైనను, ఆర్యులైనను, క్రైస్తవులైనను అందరు ఒంటరిగా ఆ తర్వాత ఏకముగా వారిని అంతం చేయుటలో ఎలాంటి ప్రయత్నంను వీడలేదు. ఎహ్‌జాబ్ యుద్ధం వలే వారిపై దాడికి పాల్పడిరి. కాని అల్లాహ్ తాలా సహాయ సహకారములు అనుక్షణం వారిని అంటి పెట్టుకొనే ఉండేవి. వారు తమ రచనలలో, ఉపన్యాసాలలో అనేక చోట్ల తమ వ్యతిరేకులకు ఈ విషయాన్ని విడమర్చి చెప్పుటకు ప్రయత్నించిరి. వారిట్లనిరి. " ఒకవేళ నేను అసత్యుడిని అయినచో ఇలాంటి అసత్యుడికి గతంలో అల్లాహ్ తాలా సహాయ సహకారములను అందించినట్లుగా ఏ ఒక్కరినైన నిదర్శనం కొరకు చూపించుము." కాని ఎవరు కూడ చూపించలేక పోయిరి.

వారికి ఎదురైన వ్యతిరేకతలను ఈ కొన్ని పుటలలో వ్రాయడం సాధ్యం కాని పని. భారతదేశపు 200 మంది ఉలమాలు వారు అవిశ్వాసులని ఫత్వా జారి చేశారు. మక్కా నుండి కూడ అవిశ్వాస ఫత్వాను తెపించడం జరిగింది. హతమార్చుటకు అర్హుడని ఆదేశాలిచ్చారు. సలాంలు, సంభాషణలు, కలయికలు, సంబంధాలు అన్నింటి నుండి బహిష్కరించడం జరిగింది. భయంకరమైన వ్యాజ్యాలలో ఇరికించుటకు ప్రయత్నించిరి. ఉత్తరాలలో, ఉపన్యాసాలలో, రచనలలో దూషణలను ప్రారంభించిరి. కాని చివరికి ఏమైంది. వారు ఒక్కరే కాని, అల్లాహ్ తాలా వారికంటు ఒక సమాజాన్ని ఏర్పాటు చేశాడు.

# ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ. మరియు వారి (అ) సత్యతను సూచించు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు.

۞ يُسَبِّحُ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ الْمَلِكِ الْقُدُّوْسِ الْعَزِيْزِ الْحَكِيْمِ ○ هُوَ الَّذِيْ بَعَثَ فِي الْاُمِّيّٖنَ رَسُوْلًا مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَيُزَكِّيْهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ ۚ وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ لَفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ○ وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ ؕ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ○ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ○

అనువాదం: భూమ్యాకాశములలో నున్న దంతయు అల్లాహ్‌నే స్తుతించును. అతడు రాజు, పరిశుద్ధుడు. శక్తిమంతుడు. వివేకవంతుడు. ం నిరక్ష రాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రలుగా చేయును. వారికి గ్రంథపు, వివేకపు బోధ బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడివుండిరి. ం వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తి మంతుడు. వివేక వంతుడు. ం ఇది అల్లాహ్ అనుగ్రహము. దానిని అతడు కోరిన వానికి ప్రసాదించును. అల్లాహ్ చాలా గొప్ప అనుగ్రహము గలవాడు. **(జుమఅ: 2-5)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పినారు: " దైవ గ్రంథములో ఈ అంశం నిర్ణయించబడింది. అదేమనగా ఈ సమాజపు రెండవ భాగం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వర్గం అవుతుంది. అందుకే అల్లాహ్ తాలా ఈ వర్గమును వేరుగా ప్రస్తావించాడు. అతడు తెల్పినట్లుగా **వ ఆఖరీనా మిన్ హుం లమ్మ యల్‌హఖూ బిహిం** అనగా ముహమ్మదియ్య సమాజంలో మరొక వర్గం గలదు. అది తరువాత చివరి కాలంలో బహిర్గతము కానున్నది. సహీ హదీస్‌లో ఈ విధముగా గలదు. ఈ సూక్తి అవతరించిన సమయంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ హస్తంను హజ్రత్ సల్మాన్ ఫార్సీ భుజంపై పెట్టి **లౌ ఖానల్ ఈ మాన్ ముఅల్లఖన్ బిస్సురయ్య లనా లహు రజులున్ మిన్ ఫారిస్** అని ప్రకటించిరి. వాస్తవానికి ఈ భవిష్యవాణి నా గురించి చేయడం జరిగింది. ఈ భవిష్యవాణిని బలపర్చుతూ అల్లాహ్ తాలా బరాహీనే అహ్మదియ్యలో కూడ ఈ హదీస్‌నే దైవవాణి రూపంలో నాపై అవతరింపజేసెను. దైవవాణి ప్రకారముగా చూసినచో నా కన్న ముందు ఈ భవిష్యవాణికి ఎవరు కూడ అర్హులు లేకుండిరి. అల్లాహ్ సువార్తవాణి కేవలం నన్నే ఇందుకు అర్హుడిగా ఎంచుకొన్నది. అల్ హందులిల్లాహ్.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి. " అల్లాహ్ తాలా ఆశించిన దంతయు కేవలం రెండు యుగాలలోనే పూర్తి కావలసి యుండెను. ఒకటి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుగంలో, మరొకటి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యుగంలో. అనగా ఒక యుగంలో ఖుర్ఆన్ మరియు స్వచ్ఛమైన బోధనలు అవతరించినప్పటికి తరువాత వచ్చిన ఆందోళన కాలంలో అవి మసకబారి పోయినవి. కావున ఆ మసకను మసీహ్ కాలంలోనే దూరం చేయబడునని నిర్ధారించ బడింది. కావున ముందుగా తెల్పబడినట్లు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి ముందున్న సమాజీకులను అనగా అనుచర వర్గీయుల (రజి) సమాజంను పరిశుద్దులను చేసిరి. అంతేగాకా**లమ్మ యల్‌హఖు బిహిం** అని తెలుపబడినటు వంటి రానున్న మరొక గొప్ప సమాజంను కూడ పరిశుద్ధులుగా చేయవలసి యుండెను. ఈ విధముగా అల్లాహ్ తాలా ఈ ధర్మమును అందోళనల కాలంలో కూడ వృధా కానివ్వనని పైగా రాబోవు కాలంలో ఖుర్ఆన్ విజ్ఞానములను బహిర్గతం చేయుదునని శుభవార్తనిచ్చెను. రాబోవు మసీహ్ ఖుర్ఆన్ అవగాహనను, వివేకములను కలిగి ఉండునని, ఖుర్ఆన్ అవగాహన లేకపోవడం వలన ప్రజలలో ఏర్పడిన తప్పుడు సిద్ధాంతాలను కేవలం ఖుర్ఆన్ సూక్తుల ద్వార ఖండిస్తూ ప్రజల తప్పిదములను వారికి తెలియజేస్తూ వారిని హెచ్చరించునని, అసర్‌లో వారిని గూర్చి ఒక విశిష్టతను పేర్కొనబడి యున్నది. " **(నివేదిక వార్షిక బహిరంగ సభ 1897, పుట 52-53. సేకరణ తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, సంపుటి3, తఫ్సీర్ సూరహ్ జుమ, పుట 147).**

۞ وَاِذْ قَالَ عِيْسَى ابْنُ مَرْيَمَ يٰبَنِيْٓ اِسْرَآءِيْلَ اِنِّيْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ مُّصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرٰىةِ وَمُبَشِّرًۢا بِرَسُوْلٍ يَّاْتِيْ مِنْۢ بَعْدِي اسْمُهٗٓ اَحْمَدُ ؕ فَلَمَّا جَآءَهُمْ بِالْبَيِّنٰتِ قَالُوْا هٰذَا سِحْرٌ مُّبِيْنٌ ○ وَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ الْكَذِبَ وَهُوَ يُدْعٰٓى اِلَى الْاِسْلَامِ ۭ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ○ يُرِيْدُوْنَ لِيُطْفِـُٔوْا نُوْرَ اللّٰهِ بِاَفْوَاهِهِمْ وَاللّٰهُ مُتِمُّ نُوْرِهٖ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ○ هُوَ الَّذِيْٓ اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ ۙ وَلَوْ كَرِهَ الْمُشْرِكُوْنَ ○ (الصّف:7تا10)

మరియమ్మ కుమారుడు ఏసు ఇట్లనినది (జ్ఞప్తికి తెచ్చుకొనుడు.) ఓ ఇస్రాయీల్ సంతతి ప్రజలారా! నిశ్చయముగా నేను మీ వద్దకు అల్లాహ్ ప్రవక్తగా వచ్చిన వాడను. తౌరాత్‌లో నుండి నా ముందున్న దానిని ధృవపరుచుచు, ఒక గొప్ప ప్రవక్త శుభవార్త నిచ్చును. అతడు నా తరువాత వచ్చును. అతని నామము అహమద్ వుండును. కనుక అతడు స్పష్టమైన సంకేతములతో వారి వద్దకు వచ్చినపుడు వారిట్లనిరి. ఇదొక స్పష్టమైన మంత్రజాలము. ం అతనికి ఇస్లామ్ వైపు పిలువబడినను అల్లాహ్‌కు అబద్ధము అంటగట్టు వాని కంటే అన్యాయుడేవడుండును? అల్లాహ్ అన్యాయపు జాతిని మార్గదర్శనము చేయడు. ం వారు తమ నోటితో ఊది అల్లాహ్ జ్యోతిని ఆర్పవలెనని దలతురు. కాని అల్లాహ్ తన జ్యోతిని అవిశ్వాసులు ఇష్టపడకున్నను పూర్తి చేసి తీరును. ం విగ్రహారాధులు చెడుగా భావించినను తమ ప్రవక్తను మార్గము, సత్య ధర్మము నిచ్చి అతడు దానిని ధర్మము (ప్రతి రంగము) ను పూర్తిగా జయింపజేయవలెనని అతడే పంపెను.

**(అస్సఫ్ : 7-10)**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. " పవిత్ర ఖుర్ఆన్ పేర్కొనబడిన ఇదొక గొప్ప భవిష్యవాణి. ఈ భవిష్యవాణి మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారానే పూర్తిగావింప బడుననే విషయంపై పండితులు, పరిశోధకులు ఏకాభిప్రాయంను కలిగి ఉన్నారు. " **(తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 232).**

మరల వారిట్లు తెల్పిరి.

" وَمُبَشِّرًۢا بِرَسُوْلٍ يَّاْتِيْ مِنْۢ بَعْدِي اسْمُهٗٓ اَحْمَدُ ؕ " అను ఈ సూక్తిలో ఆc

హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి కాలంలో మరొక రూపంలో అవతరించెదరు. ఆ విధముగా ఆ అవతరణ కూడ వారిదిగానే భావించవచ్చును. అలా వారు మసీహ్ రూపంలో శాంతియుతముగా ధర్మమును వ్యాపింపజేయుదురు. " (అనుబంధము తోహఫ గోల్డవియా, పుట 21, అర్బయీన్ భాగం 3, పుట 31)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

" దైవవాణిలో అల్లాహ్ తాలా నా నామమును ఈసా అని పేర్కొనెను. ఆపై హజ్రత్ ఈసా అలైహిస్సలాంకు ప్రత్యేకించి నటు వంటి ఈ ఖుర్ఆన్ భవిష్యవాణి هُوَ الَّذِيْٓ اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ కి నన్నే నిదర్శుడిని చేసెను. అంతేగాకా అవతరించవలసిన మసీహ్ మౌవూద్ గుణగణాలన్ని నాలో స్థిరపర్చెను. " (అయ్యామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి ..., పుట 41)

۞ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۪ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا ؕ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ۝

అనువాదం: "మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసి యున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తారాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగును. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాకు ఎవరిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు." (అన్నూర్ :56)

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" ఓ ప్రియులారా! అనాదిగా రెండు శక్తులను ప్రదర్శించడం అల్లాహ్ సాంప్రదాయం. తద్వారా వ్యతిరేకులు ఇరు అసత్యా నందములను అంతమొందించును. కావున అనాదిగా కొనసాగుచున్న సాంప్రదాయమును అల్లాహ్ తాలా వీడడం సాధ్యం కాదు. అందుకే నేను మీ ముందు ప్రస్తావించినటు వంటి విషయం గూర్చి మీరు ఆందోళన చెందకుము. మీ హృదయాలు కలత చెందకూడదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడడం కూడ అనివార్యమగును. దాని రాకడ మీ కోసం శుభప్రదముగా నిలుచును. ఎందుకనగా అది శాశ్వతమైనది. మరియు ప్రళయకాలం వరకు అంతరించనిది. నేను వెళ్ళనంత వరకు ఆ రెండవ శక్తి రాలేదు. కాని నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ తాలా ఆ రెండవ శక్తిని మీ కోసం పంపును. అది ఎల్లప్పుడు మీతోనే ఉండును."

(అల్ వసియ్యత్ రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 305)

۞ وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْاَقَاوِيْلِ ۝ لَاَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ ۝ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ ۝ فَمَا مِنْكُمْ مِّنْ اَحَدٍ عَنْهُ حٰجِزِيْنَ ۝

అనువాదం: " కొన్ని విషయములను అతడు మావైపు అంటగట్టి వుండినచో .. మేమతనిని తప్పక కుడిచేతిలో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని ప్రాణ ధమనిని కోసి వేయువారము. మీలో నుండి ఏ ఒక్కడు కూడ దానితో (మమ్ములను) ఆపువాడు కాదు." ( అల్ హాఖ్అ: 45-48).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

అల్లాహ్ తాలా ఖుర్ఆన్‌లో ప్రకాశించుచు నిదర్శనం వలే ఈ విధముగా ఆదేశించెను. ఈ ప్రవక్త ఒకవేళ నాపై అబద్ధమును అంట గట్టినచో, నేను చెప్పిన విషయాలను కల్పితం చేసినచో అతని ప్రాణ ధమనిని కత్తిరించి వేసేవారము. ఇంతకాలం అతడు జీవించి ఉండే వాడు కాదు. కావున ఈ ప్రామాణికముగా మనము మన మసీహ్ మౌవూద్‌ను పరిశీలించినచో మరియు బరాహీనే అహ్మదియ్యను చూసినచో మనకు తెలియునదేమనగా, వారు దేవుని వైపు నుండి వచ్చారని, దైవ సంభాషణల పరంపర కొనసాగుతుందని గత 30 సంవత్సరాలుగా ప్రకటిస్తూనే ఉన్నారు. బరాహీనే అమ్మదియ్య ప్రచురించి సుమారుగా 21 సంవత్సరాలు అవుతుంది. ఇంత కాలం ఈ మసీహ్ నాశనం కాకుండా సురక్షితముగా ఉండడం వారి సత్యతకు ఇది నిదర్శనం కాదా?. ఒకవేళ అలాకానిచో మరి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 23 సంవత్సరాల వరకు సజీవంగా ఉండడం కూడ సత్యతకు నిదర్శనముగా ఇతరులు స్వీకరించరు. ఎందుకనగా ఇక్కడ అల్లాహ్ తాలా ఒక అబద్ధ ప్రకటన చేయువాడికి 30 సంవత్సరాల కాలం అవకాశం కొరకు ఇవ్వడం జరిగింది. లౌతఖవ్వల అలైన అనే వాగ్దానం పట్ల ఎలాంటి పట్టింపు లేకుండెను. కావున ఈ కోణంలో చూసినచో (ముస్లిమేతరులు ఆరోపించినట్లుగా) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం కూడ అసత్యుడైనను 23 సంవత్సరాలు జీవించారని ప్రచారం చేయుదురు. వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అసత్యులు కారు. కావున ఆరోపణలు చేయువారు స్వయముగా ఆరోపణల క్రింది వచ్చెదరు. ఈ ఖుర్ఆన్ సూక్తి కూడ ఈ విషయాన్నే తెల్పుచున్నది. ఈ అసత్యుడికి ఒకవైపు దైవం నుండి వచ్చానని ప్రకటించుకొని, మరోవైపు ప్రాణులను మార్గభ్రష్టులను చేయుటకు ప్రయత్నించినచో అల్లాహ్ తాలా ఎన్నడు ఇలాంటి అవకాశంను ఇవ్వడు. ఇదే సృష్టి ధర్మం. ఎందుకనగా ఇలా చేసినచో అతని సామ్రాజ్యం చెల్లాచెదురవును. సత్యవంతులకు, అసత్యులకు ఏ మాత్రం వ్యత్యాసం ఉండదు.

۞ وَقَالَ رَجُلٌ مُّؤْمِنٌ ۖ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَكْتُمُ اِيْمَانَهٗۤ اَتَقْتُلُوْنَ رَجُلًا اَنْ يَّقُوْلَ رَبِّيَ اللّٰهُ وَقَدْ جَآءَكُمْ بِالْبَيِّنٰتِ مِنْ رَّبِّكُمْ ؕ وَاِنْ يَّكُ كَاذِبًا فَعَلَيْهِ كَذِبُهٗ ۚ وَاِنْ يَّكُ صَادِقًا يُّصِبْكُمْ بَعْضُ الَّذِيْ يَعِدُكُمْ ؕ اِنَّ اللّٰهَ لَا يَهْدِيْ مَنْ هُوَ مُسْرِفٌ كَذَّابٌ ۝ (المؤمن :29)

విశ్వాసులలో రెండు వర్గములు పోట్లాడినచో వారి మధ్య సంధి కుదుర్చుడు,వాటిలోని ఒకటి రెండవ దానికి విరుద్ధముగా ఎదురు తిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో అది అల్లాహ్ తీర్పు వైపు తిరిగి వచ్చు వరకు కోట్లాడుము. కనుక అది తిరిగి వచ్చినచో ఈ రెండింటి మధ్య న్యాయముతో సంధి కుదుర్చుడు, న్యాయము చేయుడు. నిశ్చయముగా అల్లాహ్ న్యాయము చేయు వారిని ప్రేమించును. విశ్వాసులు సోదరులే, కనుక తమ ఇద్దరు సోదరుల మధ్య సంధి కుదుర్చు చుండుడు. మీరు అనుగ్రహింప బడుటకు అల్లాహ్‌కు బయపడుడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

"దేవుని సత్యదూతలను, అవతార పురుషులను బలహీన పర్చుటకు వారికి వ్యతిరేకముగా అనేక రకాల ప్రయత్నాలు చేయుదురు. కాని అల్లాహ్ తాలా వారికి తోడు ఉండును. వారి ప్రయత్నాలన్ని మట్టిలో కలిసిపోతాయి. ఇలాంటి సందర్భాలలో కొందరు సహృదయులు, సత్యవంతులు ఇలా وَاِنْ يَّكُ صَادِقًا يُّصِبْكُمْ بَعْضُ الَّذِيْ يَعِدُكُمْ అందురు. సత్యవంతుల సత్యతయే స్వయంగా వారి సత్యతకు ఒక గొప్పనిదర్శనం. అసత్యవంతుని అసత్యమే వాడిని నాశనం చేస్తుంది. కావున నన్ను వ్యతిరేకించుటకు ముందు సత్యవంతులను గుర్తించుటకు దైవ గ్రంథములో ఇదొక మార్గము గలదని గుర్తించవలసింది. కాని విచారం ఏమిటంటే వీరు ఖుర్ఆన్ పఠిస్తుంటారు కాని దాని భావం వారి గొంతులో నుండి క్రిందికి దిగదు. " (తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సంపుటి 3, సూరహ్ అల్ మోమినూన్ పుట 199).

# ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి

## సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రద ఉపదేశములు

● يُوْشِكُ مَنْ عَاشَ مِنْكُمْ اَنْ يَّلْقٰى عِيْسَى بْنَ مَرْيَمَ اِمَامًا مَهْدِيًّا حَكَمًا عَدْلًا يَكْسِرُ الصَّلِيْبَ وَيَقْتُلُ الْخِنْزِيْرَ۔

మీలో సజీవంగా నున్నవారు (ఇన్షా అల్లాహ్) మరియమ్మ కుమారుడు ఈసా కాలంను పొందెదరు. అతడే ఇమాం మహ్దీ. న్యాయాధికారి, న్యాయ నిర్ణేత. సిలువలను పగలగొట్టును, పందులను అంతమొందించును.(మస్నద్ అహ్మద్ సంపుటి 2, పుట 156, హదీస్ 948)

● عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: اَلْاَنْبِيَآءُ اِخْوَةُ الْعَلَّاتِ اَبُوْهُمْ وَاحِدٌ وَاُمَّهَاتُهُمْ شَتّٰى وَاَنَا اَوْلَى النَّاسِ بِعِيْسَى ابْنِ مَرْيَمَ لِاَنَّهٗ لَمْ يَكُنْ بَيْنِيْ وَبَيْنَهٗ نَبِيٌّ وَاِنَّهٗ نَازِلٌ فَاِذَا رَاَيْتُمُوْهُ فَاَعْرِفُوْهُ فَاِنَّهٗ رَجُلٌ مَرْبُوْعٌ اِلَى الْحُمْرَةِ وَالْبَيَاضِ سَبْطٌ كَاَنَّ رَأْسَهٗ يَقْطُرُ وَاِنْ لَمْ يُصِبْهُ بَلَلٌ بَيْنَ مُمَصَّرَتَيْنِ فَيَكْسِرُ الصَّلِيْبَ وَيَقْتُلُ الْخِنْزِيْرَ وَيَضَعُ الْجِزْيَةَ وَيُعَطِّلُ الْمِلَلَ حَتّٰى يُهْلِكَ اللّٰهُ فِيْ زَمَانِهِ الْمِلَلَ كُلَّهَا غَيْرَ الْاِسْلَامِ وَيُهْلِكُ اللّٰهُ فِيْ زَمَانِهِ الْمَسِيْحَ الدَّجَّالَ الْكَذَّابَ وَتَقَعُ الْاَمَنَةُ فِي الْاَرْضِ حَتّٰى تَرْتَعَ الْاِبِلُ مَعَ الْاَسَدِ جَمِيْعًا وَالنُّمُوْرُ مَعَ الْبَقَرِ وَالذِّئَابُ مَعَ الْغَنَمِ وَيَلْعَبَ الصِّبْيَانُ وَالْغِلْمَانُ بِالْحَيَّاتِ لَا يَضُرُّ بَعْضُهُمْ بَعْضًا فَيَمْكُثُ مَا شَآءَ اللّٰهُ اَنْ يَّمْكُثَ ثُمَّ يُتَوَفّٰى فَيُصَلِّيْ عَلَيْهِ الْمُسْلِمُوْنَ وَيَدْفِنُوْنَهٗ۔ (ابوداود، کتاب الملاحم، باب خروج الدجال، صفحہ 594، مسند

Go to Settings to activate Windows

### ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్
### (అ) రూపు రేఖలు, కార్యములు.

హజ్రత్ అబూహురైరహ్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. ప్రవక్తలందరి అనుబంధము మారు తల్లి కుమారుల వలె ఉండును. అనగా తండ్రి ఒక్కడే కాని తల్లులు వేరు. ప్రవక్తలందరిలో హజ్రత్ ఈసా ఇబ్నే మరియంతో నాకు చాలా దగ్గరి సాన్నిహిత్యం గలదు. ఎందుకనగా నాకు మరియు అతనికి మధ్యలో మరే ప్రవక్తలేదు. (ఈ ఆధ్యాత్మిక సామీప్యం వలన వారు నా పోలికలతో అవతరించును.) మీరు వారిని చూసినచో వారి రూపురేఖలను చూసి గుర్తుపట్ట గలరు. వారు మధ్య రకంగా ఉందురు. ఎరుపు తెలుపు మిశ్రమ రంగు, నీళ్ళను వాడకున్న కూడ వారి చక్కటి పొడుగాటి వెంట్రుకల నుండి నీటి బొట్లు కారును. అనగా వారి వెంట్రుకలు నీటి బిందువుల వలే మెరుస్తుండవచ్చును. వారు అవతరించి సిలువలను పగల గొట్టెదరు. అనగా క్రైస్తవ ధర్మ అసత్యాలను చూపుదురు. పందులను అంతమొందించును. అనగా దుష్టస్వభావం గలవారిని నాశనం చేయును. వారి ద్వారా క్రైస్తవ ధర్మం మరియు దుష్ట స్వభావం గల వారిని అంతమోనర్చబడును. పన్నులు రద్దుచేయుదురు. అనగా వారి కాలంలో ధార్మిక యుద్ధాలు జరుగవు. వారి కాలంలో అల్లాహ్ తాలా ఇస్లాం ధర్మమును కాకుండా ఇతర ధర్మాలన్నింటిని ఆధ్యాత్మిక పరంగా, వాటికి గల వైభవపరంగా నాశనం చేయును. అసత్య మసీహ్ దజ్జాల్‌ను అంతమొందించును. ఎంతటి శాంతియుత వాతవరణం ఏర్పడుననగా ఒంటే సింహంతో, పులి ఆవుతో, తోడేల్లు మేకలతో కలసి ఉండును. పిల్లలు, పెద్దలు పాములతో ఆడుకుందురు. అల్లాహ్ తాలా ఆదేశానుసారం అల్లాహ్ ఆశించినంత కాలం వారు భూమిపై ఉందురు. తరువాత వారు మరణించుదురు. ముసల్మానులు వారి జనాజ చదువెదరు. ఆ తరువాత వారిని సమాధి చేయుదురు.

### ఇమాం మహ్దీకి ఆం హజ్రత్ (స) సలాంలు తెల్పు ఆదేశం:

● اَلَا اِنَّ عِيْسَى بْنَ مَرْيَمَ لَيْسَ بَيْنِيْ وَبَيْنَهٗ نَبِيٌّ وَلَا رَسُوْلٌ، اَلَا اِنَّهٗ خَلِيْفَتِيْ فِيْ اُمَّتِيْ مِنْ بَعْدِيْ، اَلَا اِنَّهٗ يَقْتُلُ الدَّجَّالَ وَيَكْسِرُ الصَّلِيْبَ وَيَضَعُ الْجِزْيَةَ، وَتَضَعُ الْحَرْبُ اَوْزَارَهَا اَلَا مَنْ اَدْرَكَهٗ فَلْيَقْرَأْ عَلَيْهِ السَّلَامَ ۔ (طبرانی الاوسط والصغیر)

జాగ్రత్తా! ఈసా ఇబ్నే మరియం (మసీహ్ మౌవూద్) నా మధ్యలో ఏ ప్రవక్త గాని, సందేశహరుడు గాని లేడు. శ్రద్ధగా ఆలకించుడు!. నా తరువాత అతడునా సమాజానికి అతడు ఉత్తరాధికారి అగును.వారు తప్పకుండా దజ్జాల్‌ను అంతమొందించెదరు. సిలువలను ముక్కలు ముక్కలు చేయును. పన్నులను రద్దు చేయబడును. ఆ కాలంలో ధార్మిక యుద్ధాలు అంతమగును. వారిని చూచు భాగ్యం ఎవరికి దక్కినను వారు తప్పకుండా వారికి నా సలాంలు తెలుపవలెను.

● قَالَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ : يَخْرُجُ الْمَهْدِيُّ مِنْ قَرْيَةٍ يُقَالُ لَهَا كَدْعَهْ وَيُصَدِّقُهُ اللّٰهُ تَعَالٰى وَيَجْمَعُ اَصْحَابَهٗ مِنْ اَقْصَى الْبِلَادِ عَلٰى عِدَّةِ اَهْلِ بَدْرٍ بِثَلَاثِ مِائَةٍ وَثَلَاثَةَ عَشَرَ رَجُلًا وَمَعَهٗ صَحِيْفَةٌ مَخْتُوْمَةٌ فِيْهَا عَدَدُ اَصْحَابِهٖ بِاَسْمَائِهِمْ وَبِلَادِهِمْ وَخِلَالِهِمْ۔

జవాహిరుల్ రచయిత ఇలా వ్రాసిరి. అర్బయీన్‌లో ఇలా ఒక ఉల్లేఖనం గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. మహ్దీ ఒక గ్రామములో అవతరించును. ఆ గ్రామము పేరు "కద్అ" (ఖాదియాన్ వైపు సూచన) అల్లాహ్ వారిని సమర్ధిస్తూ సంకేతములను చూపును. బద్రీ అనుచరుల వలే వారికి కూడ వివిధ ప్రాంతాలలో నివసించే 313 మంది ధైర్యవంతులైన అనుచరులు అనుగ్రహింపబడుదురు. వారి పేర్లు, వారి చిరునామలతో సహా ఒక విశ్వాసభరిత గ్రంథములో పొందుపర్చబడును. (ఇర్షాదాతే ఫరీది, సంపుటి 3, పుట 70, ప్రచురణ ముఫీద్ ఆమ్ ప్రెస్ ఆగ్రా, 1330 హి,)

● اَلَا اِنَّ عِيْسَى بْنَ مَرْيَمَ لَيْسَ بَيْنِيْ وَبَيْنَهٗ نَبِيٌّ وَلَا رَسُوْلٌ، اَلَا اِنَّهٗ خَلِيْفَتِيْ فِيْ اُمَّتِيْ مِنْ بَعْدِيْ، اَلَا اِنَّهٗ يَقْتُلُ الدَّجَّالَ وَيَكْسِرُ الصَّلِيْبَ وَيَضَعُ الْجِزْيَةَ، وَتَضَعُ الْحَرْبُ اَوْزَارَهَا اَلَا مَنْ اَدْرَكَهٗ فَلْيَقْرَأْ عَلَيْهِ السَّلَامَ ۔ (طبرانی الاوسط والصغیر)

జాగ్రత్తా! ఈసా ఇబ్నే మరియం (మసీహ్ మౌవూద్) నా మధ్యలో ఏ ప్రవక్త గాని, సందేశహరుడు గాని లేడు. శ్రద్ధగా ఆలకించుడు!. నా తరువాత అతడునా సమాజానికి అతడు ఉత్తరాధికారి అగును.వారు తప్పకుండా దజ్జాల్‌ను అంతమొందించెదరు. సిలువలను ముక్కలు ముక్కలు చేయును. పన్నులను రద్దు చేయబడును. ఆ కాలంలో ధార్మిక యుద్ధాలు అంతమగును. వారిని చూచు భాగ్యం ఎవరికి దక్కినను వారు తప్పకుండా వారికి నా సలాంలు తెలుపవలెను.

### ఇమాం మహ్దీ బైఅత్ చేయు ఆదేశం:

● فَاِذَا رَاَيْتُمُوْهُ فَبَايِعُوْهُ وَلَوْ حَبْوًا عَلَى الثَّلْجِ فَاِنَّهٗ خَلِيْفَةُ اللّٰهِ الْمَهْدِيُّ۔

ఓ ముసల్మానులారా! వారిని గూర్చి తెలిసిన వెంటనే ఒకవేళ మంచు పర్వతాలను మోకాళ్ళతో దాటవలసి వచ్చినను దాటి వారి బైఅత్ చేయండి. ఎందుకనగా వారు దేవుని ఖలీఫా మరియు మహ్దీ.

✡ ✡ ✡

**బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

గర్వితుడు ఇతరుల పట్ల స్వచ్ఛమైన సానుభూతిని చూపలేడు. తమ సానుభూతిని కేవలం ముసల్మానుల వరకే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరికి చెందునట్లు వ్యవహరించుడు. ఒకవేళ ఒక హైందవుడి పట్ల సానుభూతి చూపనిచో స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను వారి వరకు ఎలా చేర్చగలవు?. దేవుడు అందరి సంరక్షకుడు. హాం ముసల్మానుల పట్ల ప్రత్యేక సానుభూతిని కనబర్చుము. పావనులు మరియు నిష్టాపరత గల వారి పట్ల మిక్కిలి ప్రత్యేకతతో సానుభూతిని కనబర్చుము. ప్రపంచము, ధనముపై అమితాసక్తి పెంచుకోకుము. దీని అర్థం వ్యాపారములను వదిలి వేయుమని కాదు, కాని మనస్సు దేవుని ధ్యానంలో, చేతులు పనులలో నిమగ్నం కావలెను. వ్యాపారం చేయకూడదని అల్లాహ్ తాలా నిలవరించడం లేదు, కాని ప్రపంచమునకు ధార్మికంపై ప్రాధాన్యత నిచ్చుటను నిలువరిస్తున్నాడు. కావున నీవు ధర్మమునకే అధిక ప్రాధాన్యతనివ్వుము.

**(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 593, ముద్రణ 2003)**

నిస్సహాయ సోదరులకు సహాయం చేస్తూ, వారికి చేయుత నిచ్చుట ఆనవాయితి కావలెను. ఇది ఎంతటి విచారకర విషయం అనబడును. ఇద్దరు సోదరులు ఉన్నప్పుడు ఒకరి ఈత కొట్టడం వచ్చును, రెండవ వాడికి ఈత కొట్టడం రాదు, అలాంటప్పుడు మునిగిపోతున్న రెండవ వాడిని కాపాడడం మొదటి వాడి బాధ్యత కాదా? రెండవ వాడు మునిగిపోకుండా కాపాడడం మొదటి వాడి బాధ్యత. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్‌ఆన్ ఈ విధముగా పేర్కొనెను. **తఆవను అలల్ బిర్రి వ తఖ్వా** (మా ఇయిదా: 3) బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు. అందుకు సరైన మార్గం వారి బలహీనతలను కప్పి పుచ్చడం. నూతన ముసల్మానుల బలహీనతలను చూసి హేళన చేయకుము అని అనుచర వర్గమునకు బోధించడం జరిగింది. ఎందుకనగా పూర్వంలో మీరు కూడ బలహీనులుగానే ఉండేవారు. అదే విధముగా అనుభవజ్ఞులు అనుభవం లేని వారికి సేవలందించ వలెను. ప్రేమతో, సున్నితత్వంతో వ్యవహరించవలెను. ఒకరు ఇతరులను నాశనం చేయాలని చూచు వారు, నలుగురు కూర్చున్నప్పుడు బలహీన సోదరుని బలహీనతల గూర్చి చర్చించుకొను వారు, వారి లోపాలను ఎత్తి చూపేవారు, పేదవారిని హేళన చేయువారు, తక్కువ చేసి చూసేవారు, ద్వేషించుకునే వారు అందరు కలసి ఒక సమాజం వారిగా ఉండలేరు. కావున ఇలా వ్యవహరించకూడదు.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 263, ముద్రణ :2003)**

వాస్తవమేమనగా నాతో నా మిత్రుల వ్యవహారము అవయవాలను పోలినట్లు ఉండును. ఈ విషయం నా రోజువారి కార్యక్రమముల వలన నిరూపించ బడుతుంది. ఉదా॥ ఒక చిన్నపాటి వ్రేలుకు నొప్పి పుట్టినప్పుడు శరీరమంతయు ఆందోళన కరముగా, అస్వస్థతగా ఉంటుంది. సరిగా ఇదే విధముగా నా మిత్రులందరు సౌకర్యవంతముగా, క్షేమముగా ఉండాలని అన్ని వేళల, అన్ని సమయాలలో ఆలోచిస్తూ, విచారిస్తూ ఉంటాను. ఈ సానుభూతి ఈ అవేధన ఏదేని బాధతో గాని, కల్పితముగా గాని చూపడం లేదు. కేవలం ఒక తల్లి, తనకు ఎంత మంది పిల్లలు ఉన్నను తన పిల్లలందరు సౌకర్యంగా, క్షేమముగా ఉండాలని కోరుకుంటుందో అదే విధముగా నేను కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఈ బాధను, ఆవేధనను నా మిత్రుల కొరకు నా హృదయంలో అనుభవిస్తున్నాను. వారి పట్ల గల ఈ సానుభూతి ఎంత ఆందోళన కరముగా ఉండుననగా, నా మిత్రులలో ఎవరైన ఒకరు తాను ఏదేని బాధలో చిక్కుకున్నానని లేదా అనారోగ్యమునకు గురి అయ్యానని నాకు ఉత్తరము వ్రాసినచో నా మనసంత ఆవేధన చెందుతూ, భయాన్ని కల్గిస్తుంది. అలా ఆవేధన తోడవుతుంది. క్రమేణా సభ్యుల సంఖ్య పెరిగిన కొలది, ఆవేధన కూడ పెరుగుతుపోతుంది. అప్పుడు ఏ సమయం కూడ నన్ను ఆవేధన, బాధ లేకుండా వదిలివేయదు. ఎందుకనగా ఇంత మంది సభ్యులలో ఎవరో ఒకరు, ఏదో ఒక రకమైన తీవ్ర ఇబ్బందికి గురి అయ్యి ఉంటారు. ఈ విషయం తెలిసినప్పుడు మనస్సు మనస్సులో ఉండకుండా, కలత చెందుతూ విచారణలోకి వెళ్ళిపోవును. ఎంత సమయం ఆవేధనలో గడుస్తుంది అనే విషయాన్ని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ఉనికి కాకుండా మరే ఉనికి కూడ ఇలాంటి బాధ కరమైన , విచారణకరమైన అంశాల నుండి విముక్తి కల్గించలేదు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును. ఎందుకనగా వారి సమస్యలే నన్ను బాధలలోకి, ఆవేధనలోకి నెట్టి వేస్తుంటాయి. ఏ వ్యక్తికైన, బాధ కల్గినప్పుడు, సమస్య వచ్చినప్పుడు సామూహిక దృకోణంతో అందరి కోసం దుఆ చేయడం జరుగుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఆయా సమస్యల నుండి విముక్తి చేకూర్చును. అల్లాహ్ తాలాతో దుఆ చేయాలనే ఉత్సాహము, తొందర పాటు తనం అధికముగా ఉంటుంది. దుఆలు ఆమోదించబడుతాయని ఎంతో సమ్మకం ఏర్పడుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 66, ముద్రణ 2003).**

ఒక హదీస్‌లో ఇలా ఒక ఉల్లేఖనం గలదు. ప్రళయ దినమున అల్లాహ్ తాలా తన కొందరు దాసులతో " మీరు చాలా గౌరవప్రదనీయులు, మీ పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకనగా నేను చాలా ఆకలితో ఉండగా నీవు నాకు భోజనం వడ్డించావు, నేను నగ్నంగా ఉండగా, నాకు నీవు దుస్తువులు ఇచ్చావు. నేను దప్పికతో ఉండగా, నాకు నీవు దాహం తీర్చావు . నేను అనారోగ్యముతో ఉండగా నన్ను పరామర్శించావు" అని హర్షం వ్యక్తం చేయగా, ఆ దాసుడు ఓ అల్లాహ్ ! నీవు చాలా పవిత్రుడవు. నీవు ఆయా పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు?, మేము నీకు ఎలా సపరిచర్యలు చేశాము అని విన్నవించుకోగా, అప్పుడు అల్లాహ్ తాలా ఇట్లనును: నా ఫలాన దాసుడు ఆయా స్థితులలో ఉండగా నీవు వారి పట్ల ఈ విధముగా వ్యవహరించావు. కావున ఆ వ్యవహారము నాతో వ్యవహరించినట్లు అవుతుంది. ఆ తరవాత మరొక సమాజం వచ్చును. వారితో అల్లాహ్‌తాలా ఈ విధముగా అనును. మీరు నాపట్ల దురుసుగా వ్యవహరించారు. నేను ఆకలితో ఉండగా, మీరు నాకు భోజనం వడ్డించలేదు. నేను దాహంగా ఉండగా, మీరు నీళ్ళు త్రాగించలేదు. నేను నగ్నంగా ఉండగా మీరు నాకు దుస్తువులు ఇవ్వలేదు. నేను అనారోగ్యముగా ఉండగా మీరు నన్ను పరామర్శించుటకు రాలేదు. అప్పుడు ఆ వర్గము వారు ఓ అల్లాహ్! నీవు ఇలాంటి విషయాలకు అతీతుడవు. నీవు అలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు? మేము ఎప్పుడు నీతో ఇలా దురుసుగా ప్రవర్తించాము. అందుకు అల్లాహ్ తాలా ఫలాన నా దాసుడు ఆయా స్థితులలో ఉండెను. కాని నీవు అతని పట్ల ఎలాంటి సానుభూతిని, సత్ప్రవర్తనను చూపలేదు. కావున నీవు నా పట్ల కూడ దురుసుగా వ్యవహరించిన వాడవైనావు.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 438, ముద్రణ 2003)**

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంక్షిప్త జీవిత చరిత్ర.

వ్యాసకర్త: **ఫలహ్ ఉద్దీన్ ఖమర్, మురబ్బి సిల్‌సిలా, నజారత్ ఊల్యా, జునూబి హింద్, ఖాదియాన్.**
అనువాదకులు: **ముహమ్మద్ అక్బర్, తమ్మడపల్లి, ముఅల్లిమ్ సిల్‌సిలా, ఇస్లాహ్ వ ఇర్షాద్, జునూబి హింద్, ఖాదియాన్.**

పాఠకులారా! ప్రియతమ నాయకులు, ప్రవక్తల యజమాని మరియు మానవుల ఉత్తముడు హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా భవిష్యవాణి చేశారు. ముస్లిములపై ఇటువంటి కాలం కూడ వచ్చును. విశ్వాసం ఆకాశ నక్షత్రములపైకి వెళ్ళినప్పుడు అనగా భూమి విశ్వాసంతో ఖాళి అయిపోవును. ధర్మము రెండు వర్గములలో విభజించుకపోవును. ప్రతి విధమైన చెడు వాటిలో ఏర్పడును. పండితుల పరిస్థితి వారు ప్రజల సన్మార్గమునకు బదులుగా వారి దుర్మార్గపు వారిలో ఆశాంతి, ఉపద్రవము రేకెత్తించుటకు మరియు వారి మధ్య హత్య ఉద్దాంతములకు కారణమయ్యేంతగా దిగజారిపోవును. కాని దీనితో పాటు వారు (స) ధర్మమునకు శుభవార్తను కూడ ఇలా ప్రస్తావించారు. దాని వసంత దినములు కూడ ఖచ్చితముగా తిరిగి వచ్చును. ఆకాలము ఇమామే మహ్ది మరియు మసీహ్ మౌవూద్ కాలమై ఉండును. అప్పుడు విశ్వాసంను మళ్ళి భూమిపై స్థిరపర్చడం జరుగును. వారు (స) ఇలా ఉపదేశించారు. ఖైఫ అన్‌తుం ఇజా నజల ఈసా ఇబ్నే మరియమ ఫీకుమ్ వ ఇమామకుం మిన్‌కుం. (బుఖారి, కితాబుల్ అన్బియ, బాబ్ నుజూలే ఇసా ఇబ్నే మరియం సంపుటి 2, పేజి 336)

హ్రజత్ అబూహురైర (రజి) ఉల్లేఖనం ప్రకారము ఆః హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు. మీలో ఇబ్నే మరియం అవతరించినప్పుడు మీ పరిస్థితి ఏమై ఉండును. వారు మీకు ఇమామ్ అయి ఉండును. మీలో నుండి అయ్యి ఉండును. అన్ని వర్గములు ఆః హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ఇంకా పూర్తి కాలేదని అంటున్నాయి. కాని జమాఅతే అహ్మదియ్య హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానిని మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్ రూపంలో పూర్తి చెందినదని సంపూర్ణముగా విశ్వసిస్తుంది.

సయ్యిద్నా హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను అల్లాహ్ తాలా ఈ కాలపు ఇమాం మసీహ్ మరియు మహ్దిగా చేసి అవతరింపజేశాడు. కొన్ని వందల సంవత్సరాల ఒక పొడి సంవత్సరము తరువాత ఒక సంవత్సరము ఒక ప్రవక్త తన ముఖమును చూపించాడు. కాని దాసులపై విచారము! ఏమనగా ఎప్పుడు కూడ వారి వద్దకు ఎవరైన అల్లాహ్ ప్రవక్త వచ్చినప్పుడు వారు వారిని హేళన చేశారు. మన వ్యతిరేకులు ప్రపంచ వ్యతిరేకతను హేళన మరియు ఎగతాళిని హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మౌవూద్‌ను అబద్దీకుడు అయ్యే చిహ్నముగా చేస్తున్నారు. కాని దేవుడు వాటిని మరి వారి యొక్క నిజాయితికి చిహ్నముగా చేస్తున్నాడు. అల్లాహ్ తాలా సత్యమైన ప్రవక్త యొక్క ఒక చిహ్నము. వారు తమ ప్రచార కార్యములో ఖచ్చితముగా సఫలమగుదురని మరియు యావత్ ప్రపంచ వ్యతిరేకత వారిని ఏమియు చేయలేదని తెలుపాడు. ఈ విధముగా అల్లాహ్ తాలా ఉపదేశిస్తున్నాడు. **"ఖతబల్లాహు లా అఘ్లిబన్నా అనా వరసూలిహి ఇన్నల్లాహ్ ఖవియ్యున్ అజీజ్"** ( ముజాదిలా: 21) అనగా " అల్లాహ్ మరియు అతడి ప్రవక్తలు ఖచ్చితముగా విజయం సాధించుదురని అల్లాహ్ తాలా వ్రాసిపెట్టాడు. నిశ్చయముగా అల్లాహ్ తాలా శక్తి మంతుడు మరియు విజయం కలవాడు. "

ఈ వ్యాసములో రెండు పుస్తకములు సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ యం.ఏ (రజి) రచించిన సిల్ సిలా అహ్మదియ్య మొదటి సంపుటి మరియు అహ్మదియ్య చరిత్రకుడు మౌలానా దోస్త్ ముహమ్మద్ షాహిద్ సాహెబ్ గారు రచించిన హ్రజత్ మసీహ్ మౌవూద్ వ మహ్ది మౌవూద్ అలైహిస్సలాం నుండి సయ్యిద్నా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చరిత్ర చాలా సంక్షిప్తముగా ప్రవేశపెట్టబడును.

**కుటుంబ స్థితి గతులు:-**

సయ్యిద్నా హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలం మసీహ్మ ఔవూద్ వ మహ్ది మౌవూద్ ప్రముఖ ఇరాని తెగ బర్లాస్ యొక్క నేత్రము మరియు జ్యోతి ఉండెను. తమ వంశము రాజవంశము అయి ఉండెను. వారి మూల పూర్వీకుడు మిర్జా హాది బేగ్. అతడు 1530 వ సంవత్సరములో తన కుటుంబముతో సహా పంజాబ్‌లో ప్రవేశించి ఖాదియాన్ ఆదర్శ ప్రభుత్వమును స్థాపితం చేశారు. అది 1802 వరకు స్థిరముగా ఉన్నది. చివరికి దీనిపై వారి తాతాగారు మిర్జా అతా ముహమ్మద్ సాహేబ్ కాలంలో సిక్కులు ఆక్రమించుకున్నారు. మరియు వారి కుటుంబీకులకు కపూర్తల ప్రభుత్వంలో ఆశ్రయం తీసుకోవలసి వచ్చింది. మహారాజ రంజిత్ సింగ్ కాలంలో మళ్ళి ఖాదియాన్ రావడం జరిగింది. వారి తండ్రి గారు హ్రజత్ మిర్జా గులాం ముర్తాజా గారికి తమ సామ్రాజ్యం నుండి 5 గ్రామములు తిరిగి లభించినవి.

**జననం:-**

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హ్రజత్ చిరాఘ్ బిబి సాహిబా పవిత్ర గర్భము నుండి క్రీ॥ శ॥ 13 ఫిబ్రవరి 1835 ప్రకారము14 షవ్వాల్ 1250 హిజ్రి సం॥లో ఖాదియాన్‌లో శుక్రవారం రోజున ఫజర్ నమాజ్ తరువాత జన్మించారు. హ్రజత్ మసీహ్ నాస్రి (ఏసుక్రీస్తు) విధముగా వీరి జననంతో కూడ చమత్కార విధానము ఉండెను. ఎందుకనగా వీరు (అ) మోహియోద్దిన్ ఇబ్నే అరబి రహ్మ, భవిష్యవాణి ప్రకారం కవలలుగా జన్మించారు.

**పవిత్ర బాల్యం, విద్యా, మరియు ముస్తఫా ధర్మము:-**

వారు (అ) ఇలా ఉపదేశించారు. ప్రారంభము నుండే దేవుడి గృహము నా యొక్క స్థావరము. నీతి మంతులు నా సోదరులు, దైవ స్మరణ నా సంపద, మరియు దైవ సృష్టి నా కుటుంబం అయి ఉంది. ఒక మహాత్ముడు మరియు అల్లాహ్ మిత్రుడు మౌల్వీ గులాం రసూల్ సాహేబ్ గారు వీరిని బాల్యంలో చూసినప్పుడు అనుకోకుండా ఇలా ఉపదేశించాడు. బహుశా ఈ కాలంలో ఎవరైన ప్రవక్త అయినచో ఆ ప్రవక్తృత్వమునకు ఈ బాలుడు అర్హుడు.

6,7సంవత్సరముల వయస్సులో వారు ఖాదియాన్‌లో ఒక హన్‌ఫీ మహానీయుడు ఫజ్లే ఇలాహి సాహేబ్ ద్వారా ఖుర్ఆన్ కరీం నేర్చుకున్నారు. మరియు కొన్ని ఫార్సీ పుస్తకములను చదువారు. దాదాపు 10 సంవత్సరములు అయినప్పుడు ఒక అహెలే హదీస్

పండితుడు మౌల్వీ ఫజల్ అహ్మద్ సాహేబ్ గారు ఎంతో శ్రద్ధ కృషితో సర్ఫ్ యొక్క కొన్ని పుస్తకములను మరియు నౌహ్ నియమాలు చదివించారు. 17,18 సం॥లో బటాలాకు సంబంధించిన ఒక షియా పండితుడు మౌల్వీ గుల్ అలి షా సాహేబ్ ద్వారా వారు నహ్వ్, తర్క శాస్త్రము మరియు పరిజ్ఞానము తదితర ఆచరణాలలో గల జ్ఞానములు పొందినారు. మరియు వైద్య పుస్తకములు వారి తండ్రి గారి ద్వారా పొందినారు. విద్యా సమయములో తొలిసారి వారు (అ) స్వప్నంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ధర్శించు భాగ్యమును పొందినారు. వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైంహి వసల్లం పై కప్పుకు దగ్గరగా చేరుకునేంత ఎత్తుకు చేరుకొనుటను మరియు వారి (స) పవిత్ర ముఖము సూర్యుడి మరియు చంద్రుని యొక్క కిరణములు పడుతున్నట్లుగా, మెరుస్తున్నట్లుగా చూశారు.

### సియాల్కోట్‌లో ఇస్లాం ప్రచారం:-

1864 నుండి 1867 వరకు వారు సియాల్కోట్‌లో ఉద్యోగ రీత్య నివాసమున్నారు. వారి అధిక సమయం ఖుర్‌ఆన్ పారాయాణం ప్రార్థనలలో గడుపుట సృష్టి సేవ మరియు ఇస్లాం ప్రచారంలో గడిచేది. క్రైస్తవులు పంజాబ్‌ను మరియు ముఖ్యముగా పంజాబ్‌లోని సియాల్కోట్‌ను క్రైస్తవ మతమును ప్రకశింప జేయుటకు ప్రాధాన కేంద్రముగా ఏర్పాటు చేశారు. హజ్రత్ అఖ్దస్ ఇక్కడ ఇస్లాం ప్రచారం మరియు క్రైస్తవ మత ఖండనకు ఉత్సాహభరిత యుద్ధ రంగమును తెరిచారు. మరియు ముఖ్యముగా స్కాబ్ ప్రచార కేంద్రము యొక్క గొప్ప పేరు గల సాద్రి బట్లర్‌తో వీరికి పెద్ద పెద్ద భేటీలు జరిగినవి.

### చర్చ నుండి వెనుకంజ మరియు ఆకాశ శుభవార్త:-

సియాల్కోట్ నుండి తిరిగి వచ్చిన తరువాత వారు (అ) మళ్ళీ ఖాదియాన్ విచ్చేసారు. మరియు ధర్మ జాతి సేవకు చర్యలు కొనసాగించారు. 1868లో బటాలలో వారు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీలతో కేవలం అల్లాహ్ కొరకు చర్చ చేయుటకు నిరాకించారు. మరియు హన్ఫీల ఆందోళన ఉన్నప్పటికి ఖుర్‌ఆన్ మజీద్‌ను ప్రవక్త ఉపదేశములపై ఆధిక్యత గలదని సాధారణ ప్రకటన చేశారు. అప్పుడు దేవుడు దానికి సంతోషం వ్యక్తం చేశారు. మరియు వారితో మీ దేవుడు నీ యొక్క ఈ కార్యముతో సంతోషించాడు మరియు అతడు నీకు చక్రవర్తులు నీ వస్త్రములలో శుభములు వెతికేంతగా చాలా శుభములు కల్పించును.

### కాలముతో ధర్మ యుద్ధం ప్రారంభము:-

1872వ సం॥లో వారు (అ) ఇస్లాంకు సహాయముగా ఉన్న కాలములో యుద్ధము ప్రారంభము చేశారు. మరియు మన్‌షూరి ముహమ్మది ఆఫ్ బెంగుళూర్ పత్రిక మరియు ఇతర ముస్లిం ముద్రణలలో వ్యాసములు ప్రచురించుటను ప్రారంభించారు. దాదాపు 1873వ సం॥ ప్రారంభములో వారు పద్యములను సత్య ప్రచారమును మార్గముగా ఎంచుకున్నారు.

### ఉపవాసములతో గొప్ప ప్రారంభము:-

1875వ సం॥లో వారు 9 మాసముల వరకు ఉపవాసములతో గొప్ప పోరాటం చేశారు. ఇందులో వారికి ఆధ్యాత్మిక లోకమును ఆరోహణము చేయించారు. మరియు గత ప్రవక్తలు మరియు నీతి వంతులు హజ్రత్ అలీ, ఫాతిమా, హజ్రత్ హుస్సేన్ (రజి) కాకుండా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించు భాగ్యము కల్గింది.

### తండ్రి మరణం తరువాత అధిక సంభాషణల పరంపర:-

జూన్ 2, 1872లో వారి తండ్రి గారు హజ్రత్ మిర్జా గులాం ముర్తాజా గారు పరమపదించారు. వెంటనే చాలా తీవ్రముగా వారిపై సంభాషణలు మరియు ప్రసంగముల అవతరణ మొదలైంది. ఆ తరువాత వారు సంపూర్ణముగా ఆత్మ సేవ ప్రక్రియలలో నిమగ్నమైనారు. మరియు ముఖ్యముగా ఆర్య సమాజంపై సంపూర్ణ శక్తితో దాడి చేశారు. అందులో ఇస్లాంకు విజయము ప్రాప్తించింది.

### బరాహీనే అహ్మదియ్య ప్రచురణ:-

1880 నుండి 1884 వరకు వారు పవిత్ర కలముతో బరాహీనే అహ్మదియ్య బ్రహ్మాండమైన పుస్తకము ప్రజల ముందుకు వచ్చింది. దీనితో ఉపఖండము పాక్ మరియు హిందుస్తాన్‌లో తీవ్ర సంక్షోభము నెలకొంది. మరియు భారతీయ ముస్లిములు, ఇతర ధర్మాల భయంకరమైన దాడులతో సగము ప్రాణముతో అలసిపోయారు. ఇస్లామ్ యొక్క బరాహీనే అహ్మదియ్యవంటి బ్రహ్మాండమైన రక్షణతో ఒక నూతన శక్తిని గమనించారు. మరియు ముస్లిమ్ పండితులు, విద్యావంతులు ఉదా॥ అహ్లే హదీస్ అడ్వకేట్ అబూ సయీద్ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ, హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ లుధియాన్వీ మౌలాన ముహమ్మద్ షరీఫ్ సాహేబ్ బెంగాళీలు ఈ పుస్తకమును ఒక గొప్ప సాటిలేని కార్యముగా అంగీకరించారు.

### సంస్కర్త ప్రకటణ మరియు చిహ్న ప్రదర్శన కొరకు అంతర్జాతీయ ఆహ్వానము:-

మార్చి 1882లో వారికి సంస్కర్త కానుకతోసత్కరించడం జరిగింది. ఆ తరువాత 1884లో మరియు 1885లో వారు యావత్ ప్రపంచ ముస్లిమేతర నాయకులకు మరియు మార్గ నిర్దేశకులకు చిహ్న ప్రదర్శనకై అంతర్జాతీయ ఆహ్వానము ఇచ్చారు. మరియు ఈ క్రమములో ఇరవై వేల ఉర్దూ మరియు ఆంగ్ల పత్రికలను రిజిష్టర్డు ద్వారా పంపించారు. కాని పరీక్ష కొరకు ఎవరూ రాలేదు. ప్రతి ఒక్కరిని ప్రతి విరోధిని మేము పోటికి పిలిచాము.

### పవిత్ర వంశస్థాపన మరియు ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి:-

నవంబర్ 1884లో డిల్లి సూఫీ హజ్రత్ ఖ్వాజా మీర్ దర్ద్ రహ్మ. గారి మనుమడు హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ గారి కుమార్తె హజ్రత్ సయ్యదా నుస్రత్ జహాc భేగము గారు, వీరి వివాహములోకి వచ్చిరి. ఈ విధముగా దేవుడు సర్వ లోకాల సహాయము కొరకు ఒక పవిత్ర మరియు శుభప్రదమైన వంశమునకు పునాది వేశాడు. 1886లో దైవాజ్ఞ ప్రకారము వారు హోష్యార్‌పూర్‌లో నలుబది దినములు ప్రార్థన చేశారు. దాని ఫలితముగా వారికి, తమరి భవదీయులు మరియుతమరి కుటుంబము గురించి మహా శుభవార్తలు అందినవి. అంతేగాకుండా ముస్లేహ్ మౌవూద్ వంటి పుత్రుడి వార్తనివ్వడం జరిగింది. అది 12 జనవరి 1889న సయ్యిద్నా ముహమ్మద్ అల్ ముస్లేహ్ మౌవూద్ రజి. గారి కాంతి వంతమైన అస్థిత్వ జననముతో పూర్తి అయినది.

1885సం॥ చివరలో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సహాయముగా ఒక వింత చిహ్నము ప్రదర్శించాడు. అనగా 25 మరియు 28 నవంబర్ 1885 యొక్క అర్థరాత్రి నక్షత్రములు విరిగే వింత ప్రదర్శన కనబడింది. ఆ రాత్రి అధికముగా నక్షత్రములు విరిగినవి. అనగా అధికముగా

జ్వాలల వర్షము కురిసింది. ఈ విధముగా నక్షత్రములు విరుగుట చిత్ర భాషలో ఇప్పుడు ప్రపంచ సైన్యములపై దయామయుడి సైన్యముల దాడి సమయము వచ్చిందనే విషయమునకు సంకేతము, ఆకాశ శక్తులు అసాధారణ కదలికలో ఉన్నవి.

**లుధియానలో బైఅత్ కార్యక్రమము:-**

23 మార్చి 1889 యొక్క పవిత్ర దినము నిరంతము అహ్మదియ్య చరిత్రలో వైభవముగా ఉండును. ఎందుకనగా ఆ రోజు హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ లుధియాన్వి గారి యొక్క నూతన వీధిలో గల గృహములో తొలి సారి బైఅత్ కార్యక్రమము జరిగింది. మరియు 40 మంది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర హస్తముపై బైఅత్ చేశారు. మరియు ధర్మమునకు ప్రపంచముపై ఔనత్యమును కల్పించు ప్రతిజ్ఞ చేశారు. అందరి కంటే ముందుగా మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ సాహెబ్ భేర్వీ (మసీహ్ మౌవూద్ ప్రథమ ఖలీఫా) గారికి ప్రథమ బైఅత్ చేయు భాగ్యము లభించింది.

**మసీహియ్యత్ ప్రకటణ:-**

1890వ సం॥చివరలో వారిపై అల్లాహ్ ప్రవక్త మర్యమ్ కుమారుడు యేసు మరణించాడు మరియు అతడి ప్రకారముగా వాగ్దానము ప్రకారము నీవు వచ్చావు అని వెల్లడించడము జరిగింది. అప్పుడు 1891వ సం॥లో వారు ఫతహ్ ఇస్లాంను తౌజీయే మరామ్ మరియు ఇజాలే ఔహాం పుస్తకములను ప్రచురించి సమయ పండితులపై కర్తవ్యమును పూర్తి చేశారు. ఇంతే కాకుండా లుధియానాలో మౌల్వీ మమమ్మద్ హుస్సేన్ బటాల్వీతో మరియు ఢిల్లీలో బషీర్ అహ్మద్ సాహెబ్ భూపాలీతో సాటిలేని చర్చలు చేశారు.

**మహ్దియ్యత్ ప్రకటణ:-**

ఇస్లామ్‌లో మసీహ్ మౌవూద్ కాలమును గూర్చి వాగ్దానము చేయబడిన మహ్దిని నేనే కాని నేను ఏ యుద్ధ ప్రచారముతో అవతరించబడలేదు. నా యొక్క పని శాంతి మరియు సంధి పద్ధతిన నియమించ బడిందనే ప్రకటన కూడ వారు చేశారు. వారు హత్యలు చేయు మహ్ది వచ్చుననే ముస్లిముల ఆలోచనను తప్పు మరియు అసత్యమని నిరూపించారు. వాస్తవమునకు మసీహ్ మరియు మహ్ది వేరు వేరు అస్తిత్వము కాదని ఒకే వ్యక్తికి రెండు వేరు వేరు నామములు. అనగా మసీహ్ పోలిక అయినందు వలన రాబోవు వాగ్దత్త పేరు మసీహ్ అని మరియు ఆం హజ్రత్ (స.అ.స) యొక్క ఛాయ మరియు శిష్యత్వము అయినందున వారి పేరు మహ్ది అగును. ఒక హదీసులో కూడ వచ్చిన విధముగా మసీహ్ మౌవూద్‌తప్ప ఇంకెవరూ మహ్ది లేరని వారు (అ) ఉపదేశించారు.

**ప్రథమ వార్షిక మహసభ:-**

27 డిసంబర్ 1891 సం॥లో జమాఅతే అహ్మదియ్య యొక్క ప్రథమ వార్షిక సభ ఖాదియాన్‌లోని మస్జిద్ అక్సాలో జుహర్ నమాజ్ తరువాత నిర్వహించబడింది. ఇందులో హజ్రత్ మౌలానా అబ్దుల్ కరీమ్ సియాల్కోట్ రజి.హుజూర్ రచన ఆస్మానీ ఫైసాలా ను చదివి వినిపించారు. సభ ముగిసింది. ఈ ప్రథమ సభలో కేవలము 75 మంది పాల్గొన్నారు.

**విక్టోరియా మహారాణికి ఇస్లాం అహ్వానము:-**

1893సం॥లో వారు ఆయినా కమాలాతే ఇస్లామ్ పేరుతో ఒక పరిపూర్ణ గ్రంథమును వ్రాశారు. అందులో విక్టోరియా మహారాణి ఇస్లామ్ స్వీకరించుటకు ఆహ్వానమిచ్చారు. అప్పుడు నిజాయితి గల అల్లాహ్ వ్యక్తి ఖ్వాజాగులామ్ ఫరీద్ చాచడ్ గారు ఘననివాళి సమర్పించారు. జూన్ 1897లో మహారాణి యొక్క జూబ్లివేదుక జరిగినది. ఆ వేడుకలో వారు మహారాణికి మళ్లీ ఇస్లామ్ ఆహ్వానము ఇవ్వడమే కాకుండా ఇంగ్లాండ్‌లో ఒక సర్వధర్మ సభ గురించి ప్రతిపాదన కూడ ప్రవేశపెట్టారు.

**మూడు ప్రధాన పరిశోధనలు:-**

1895 సంవత్సరమునకు ఒక ప్రత్యేకత గలదు. ఆ సంవత్సరము వారు అల్లాహ్ సహాయ సహకారములతో ఇస్లామ్‌కు విజయ భేరిని మ్రోగించే మూడు జ్ఞాన పరిశోధనలు చేశారు. ఈ విధముగా వారు బ్రహ్మాండమైన నిదర్శనములతో

1) అరబీ భాష అన్ని భాషలకు తల్లి వంటిది. 2) హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు) యొక్క సమాధి ఖానియార్ లో గలదు. 3) సిక్కు ఉద్యమ స్థాపికులు ముస్లిములై ఉండెనని నిరూపించారు.

**అరబ్బీలో పోటికి ఆహ్వానము:-**

దేవుడు వారిని ఇస్లామ్ సేవ కొరకు అవతరింపజేశాడు మరియు వారిని ఖుర్‌ఆన్ జ్ఞానములతో సుసంపన్నము చేశాడు. వారు (అ) 1893వ సం॥లో పండితులకు, అరబ్బీని వాగ్ధాటి, వాక్చాతుర్యముగా ఖుర్‌ఆన్ మజీద్ యొక్క వివరణలో తనతో పోటి చేయగలరని ఆహ్వానించారు. వారు దేవుడి వైపునుండి ఒక రాత్రి వారికి 40వేల అరబ్బీ విషయములను నేర్పించడము జరిగిందని కూడ ప్రకటన చేశారు. దేవుడు వారికి అరబ్బీలో ఇతర వ్యక్తి వారికి పోటిగా నిలబడలేని విధముగా సంపూర్ణ శక్తిని ప్రసాదించాడు. అంతిమ జీవితం వరకు వారు ఈ ప్రకటనను పునరావృత్తం చేశారు కాని ఎవరికి కూడ వారి యొక్క అరబ్బీ రచనలకు పోటి గా వ్రాయు సహాసం కలుగలేదు. వారి యొక్క అరబ్బీ మొత్తం పుస్తకములు దాదాపు 21 వరకు గలవు.

**సూర్యచంద్ర గ్రహణముల చిహ్నము:-**

1894లో అల్లాహ్ తాలా వారికి సహాయముగా ఒక గొప్ప చిహ్నము చూపించాడు. అదేమనగా పూర్వము నుండి మహ్ది మౌవూద్ గురించి తెలుపబడిన ఆ ప్రాచీన భవిష్యవాణి ప్రకారము 1311 హిజ్రి ప్రకారము 1894వ సంవత్సరము రమజాన్ మాసంలో చంద్రుడు మరియు సూర్యుడికి గ్రహణము సంభవించినది. ఈ గ్రహణము ప్రత్యేకత ఏమనగా దీని గురించి ముందు నుండే రమజాన్ మాసములో ఫలాన ఫలాన తేదీలలో సూర్యుడు మరియు చంద్రుడికి గ్రహణము సంభవించునని నిర్ధీత తేదీలు తెలుపడంజరిగింది. మరియు అప్పుడు ఒక వ్యక్తి మహ్దివియ్యత్‌కు వాదియై యుండును. అతడు దేవుడి వైపు నుండి అయి ఉండును. 1894 రమజాన్‌లో సరిగ్గా ఈ నియమములోనే ఈ చిహ్నము వెలువడింది ఇంతకు ముందు చిహ్నము ఎప్పుడూ వెలువడలేదు.

**ప్రవక్త (స.అ.సం) గౌరవ సంరక్షణ కొరకు చట్టపరమైన ఉద్యమం:-**

1895 సం॥లో భారతీయ శిక్షల సేక్షన్ 298ని విస్తృతం చేయవలసినదిగా అభ్యర్థించారు. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క గౌరవ సంరక్షణ కొరకు ఒక చట్టపరమైన ఉద్యమమును చేపట్టారు. దీనికి ముస్లిమ్ వీధులలో బ్రహ్మాండముగా స్వాగతించడం జరిగింది.

**శుక్రవారము సెలువు గురించి ఉద్యమము:-**

జూన్ 1, 1886న వారు “వైస్రాయ్ హిందూ” నామమున

ముస్లిమ్ ఉద్యోగులకు శుక్రవారము రోజున సెలువు ఇవ్వవలెనని ఈ పవిత్ర దినము ఇస్లామీయా ఆచారము యొక్క స్థాయిని కలిగి ఉందని పత్రికను ప్రచురించారు.

**ప్రపంచ ధర్మముల మాహా సభ లాహోర్:-**

డిసెంబర్ 1896 సంవత్సరము చివరి వారములో లాహోర్‌లో ఒక ప్రపంచ ధర్మముల సదస్సును నిర్వహించడము జరిగింది అందులో వారు ఇస్లామి వ్యాఖ్యాతగా భాధ్యతను నిర్వర్తించారు. వారు ఇస్లామ్ తత్వజ్ఞానము శీర్షికన ఒక వివేకవంతమైన వ్యాసమును వ్రాసారు. దీనిని హజ్రత్ మౌలానా అబ్దుల్ కరీం సయాల్కోట్ గారు చాలా వాగ్దాటిగా వినిపించారు. వారు అంతకు ముందు ఈ వ్యాసము ఉన్నతముగా ఉండునని పత్రికా ప్రకటన ద్వారా భవిష్యవాణి చేశారు. అదే విధముగా ఆచరణలోకి వచ్చింది. మరియు ఇస్లామ్‌కు వారి హస్తముల ద్వారా గొప్ప విజయము ప్రాప్తించింది. దీనిని ఉర్దూ మరియు ఆంగ్ల పత్రికల వారు కూడ అంగీకరించారు.

**హజ్రత్ బాబా నానక్ రహ్మతుల్లాహ్ గూర్చి ఒక గొప్ప పరిశోధన:-**

అదే కాలములో అనగా 1895లో వారు ఒక గొప్ప పరిశోధనా ప్రకటన చేశారు. అదే మనగా హజ్రత్ బాబా నానక్ సాహెబ్ గారు హిందువుల కుటుంబములో జన్మించారు, కాని వాస్తవానికి వారు ఒక పవిత్రమైన ముస్లిం సాధువుగా జీవించారు. వారు హిందువు ధర్మముతో విసిగిపోయి చివరికి ఇస్లామ్‌ను స్వీకరించినారు. బాబా సాహెబ్ ఎలాంటి శాసన గ్రంథమును ప్రవేశపెట్టలేదు. అంతేగాకుండా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వము మరియు ఖుర్ఆన్ కరీమ్ శాసన గ్రంథమును విశ్వసించేవారు. మరియు ముస్లిముల వలే నియమానుసారం నమాజ్ సలుపేవారు. మరియు ఇస్లామ్ సర్వ ఆజ్ఞనలను పాటించేవారు. మరియు అల్లాహ్ గృహము (ఖాన కాబా) కు హజ్ కూడ చేశారు. మరియు గుర్దాస్‌పూర్ జిల్లాలో గల డేరా బాబానానాక్ లో చోలా గలదు. అది కూడ వారు ముస్లింలే అగునని నిరూపిస్తుంది.

**భవిష్యవాణి ప్రకారము లేఖ్రాం వినాశనము:-**

పండిత్ లేఖ్రాం సంబంధము ఆర్య సమాజంతో నుండెను. ఇస్లామ్ మరియు ఇస్లాం స్థాపికులను దుర్భాషలాడేవారు. సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ప్రశ్నకు అతడు చాలా నిసిగ్గుగా మరియు పోకిరి తనముతో నా గురించి ఏది అనుకుంటే ఆ భవిష్యవాణిని ప్రచురించగలవని అన్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఆరు సంవత్సరాల లోపు అతడి మరణంను గూర్చి భవిష్యవాణి ప్రచురించారు. ఆ విధముగా 2 మార్చి 1897న ఈ ప్రవక్త విమర్శకుడు సరిగా తమరి భవిష్యవాణి ప్రకారము ముహమ్మద్ (స) వారి పదునైన కత్తితో ముక్కలు ముక్కలు చేయబడ్డాడు.

అహ్మదీయేతరుల వెనుక నమాజ్ చేయకుండా ఉండుటకు మరియు వారికి అహ్మదీ అమ్మాయిలను ఇవ్వకుండా ఉండుటకు గురించి ఆదేశములు:-

1898వ సం॥లో వారు దేవుడి ఆజ్ఞతో రెండు ఆదేశములు జారి చేశారు. మొదటిది ఒక ముందు ఏ అహ్మదీ, ఇతర అహ్మదీయేతర ఇమామత్ (అనుచరుత్వము)లో నమాజ్ చేయకూడదు. ఈ ఆజ్ఞ ప్రకటనను వారు 1900 సం॥లో లిఖిత పూర్వకముగా కూడ జారి చేశారు. రెండవది ఏ అహ్మదీ అమ్మాయి ఇతర ఏ అహ్మదీయేతర అబ్బాయితో వివాహము చేసుకోకూడదు.

**పంజాబ్‌లో ప్లేగ్ వ్యాధి తీవ్రత మరియు జమాఅత్ అసాధారణ అభివృద్ధి:-**

ప్లేగ్ వ్యాధి ఒక అంటువ్యాధి, దీని సూక్ష్మజీవులు ఎలుక ద్వారా వ్యాపిస్తాయి. మరియు ఈ వ్యాధి ప్రకృతి శక్తి ప్రకారము ఏర్పడుతుంది. ఆ విధముగా ప్రారంభములో ప్లేగ్‌వ్యాధి ముంబైలో ప్రబలింది . అది ఇంకా పంజాబ్‌లో రాలేదు. అప్పుడు 1898 సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక స్వప్నమును చూశారు. పంజాబ్‌లో కొందరు నలుపు రంగు వికారమైన మొక్కలు నాటుచున్నారు. తమరు వారిని ఇవి ఎలాంటి మొక్కలు అని అడిగినప్పుడు వారు ఇవి ప్లేగ్ వ్యాధి మొక్కలు, అది ఇప్పుడు ఈ పంజాబ్ ప్రాంతములో వ్యాపించును. మరియు ప్రజల అధర్మము మరియు వారి పరిస్థితి క్షీణించుటకే ఈ వ్యాధి వ్యాపించుటకు ఆధ్యాత్మిక కారణము అని కూడ వారికి తెలుపడం జరిగింది. ఈ ప్లేగ్ వ్యాధి ద్వారా దేవుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను విశ్వసించు, తిరస్కరించు వారి మధ్య తారతమ్యము నెలకొల్పారు. వారు (అ) నిలయములో (గృహము) పాల్గొన్నవారిని అల్లాహ్ తాలా కాపాడుతాడు. తద్వారా అది ప్రజల కొరకు భయంకరమైన చిహ్నముగా ఉండును.


**ఏజాజుల్ మసీహ్ మరియు తోహఫ గోలడ్వియాల రచన మరియు ప్రచురణ:-**

28 ఆగష్టు 1900న హుజూర్ గోల్డా షరీఫ్ ప్రముఖ మఠాధిపతి అయినా మెహర్ అలీ షా గారికి వివరణ వ్రాయుటకు ఆహ్వానించిరి. ఆ పెద్ద మనిషి ఈ ఆహ్వానమును తప్పించుకున్నారు. కాని హుజూర్ వారిపై వేరే విధముగా ఆ కార్యము పూర్తి చేశాడు. ఆ విధముగా ఒకటి ఏజాజుల్ మసీహ్ పేరుతో సూరహ్ ఫాతిహా నామమున అరబీలో బహుమాన వివరణను ప్రచురించినారు. అందులో తమరి నిజాయితికి తిరస్కరణకు వీలుకాని నిదర్శనములను లిఖించారు. పీర్ మెహర్ అలీ గారు జీవితమంతా దీనికి సమాధాన మివ్వలేకపోయాడు.

**దైవవాణి ప్రసంగము:-**

క్రీ.శ 1900 సం॥ ఆరంభములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వాస్తవముల ద్వారా ఒక అతి రమణీయమైన

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.



మరియు విజ్ఞానమైన చమత్కారము ప్రదర్శితమైనది. ఈదుజ్జహా (బక్రీద్) సందర్భమున నీవు అరబీ భాషలో ప్రసంగము ఇవ్వవలెను. మేము నీకు సహకరించుదుమని దేవుడు తమరిని ఆజ్ఞాపించాడు. ఇంతకు ముందు వారు ఎన్నడు అరబీ భాషలో ఉపన్యాసము చేయకున్నను వారు ఆ దేవుడి ఆదేశము ప్రకారము ప్రసంగం కొరకు నిలబడినారు. మరియు త్యాగము అనే అంశముపై ఒక సుదీర్ఘ ఉపన్యాసమును ప్రారంభించారు. ఈ ఉపన్యాసము దైవవాణి ప్రసంగము (కుత్బా ఇల్హామియా ) పేరుతో ప్రచురించబడింది.

**అహ్మదియ్య సంఘము నామకరణము:-**

1901సం॥లో ప్రభుత్వము ప్రకారం జనాభా లెక్కలు జరుగుచున్నవి. కావున తమరు 4 నవంబర్ 1900 సం॥లో పత్రికా ప్రకటణ చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కరుణామయ నామము అహ్మద్ ఉండెను. అందువలన ఈ వర్గము పేరు అహ్మదీయ్య సంఘము అని నామకరణం చేయడం జరుగుచున్నది. తద్వారా ఈ పేరు వింటూనే ప్రతి వ్యక్తి ఈ సంఘము ప్రపంచములో శాంతి మరియు సంధిని వ్యాపించుటకు వచ్చిందని తెలుసుకొందురు.

**రివ్యూయుఆఫ్ రిలీజియన్స్ ఆరంభము మరియు ఇతర పత్రికలు సంచికలు:-**

1902న తమరి ఆజ్ఞతో ఉర్దు ఆంగ్లములో రియూయు ఆఫ్ రిలీజియన్స్ సంచికను ప్రారంభించడం జరిగింది. దీరి ద్వారా పశ్చిమ దేశాలలో ప్రచారమునకు నూతన శకము ప్రారంభమైనది. ఈ సంచిక ధార్మిక విప్లవ వాతవరణమును సృష్టించింది.

**అహ్మదియ్య సంఘ అద్భుతమైన అభివృద్ధి:-**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవుడి ద్వారా ముందే దైవవాణి పొంది దేశము ప్లేగు వ్యాధి వలయములో రానున్నదని ఈ ప్రమాదము నుండి అల్లాహ్ తాలా తమరిని, తమరి పుణ్యసంఘము వారిని దివ్య చమత్కార రూపంలో రక్షించునని తెలిపారు. అదే విధముగా 1902 సం॥లో ప్లేగు వ్యాధి ప్రతివైపున ఒక ప్రళయమును రేపింది. కాని సంఘ నీతి మంతులు మరియు ముఖ్యముగా వారి అద్దార్ (గృహము వారు) ఈ దాడి నుండి పూర్తి సురక్షితముగా ఉన్నారు. దేవుడి ఈ చమత్కార వ్యవహారము ను చూసి లెక్కలేని పవిత్ర ఆత్మలు, వారిని విశ్వసించాయి. దాఫి ఉల్ బలా మరియు కిస్తీయే నూహ్ ఆ కాలపు గుర్తుంచుకోదగిన రచనలు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనల సారంశాము:-**

1902వ సం॥లో ప్లేగ్‌వ్యాధి ఉధృతమైనప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన సంఘమునకు హితబోధ చేశారు. ప్రజలను వినాశనం నుండి కాపాడుటకు ఒక పుస్తకమును వ్రాసి ప్రచురించారు. తమరు దాని పేరు కిస్తియే నూహ్ అని నామకరణం చేశారు. అనగా వినాశ ఉప్పెనలో ఈ పుస్తకము ఒక నూహ్ అలైహిస్సలాం పడవ లాంటింది. ఇందులో కూర్చొని ప్రజలు వినాశనము నుండి కాపాడబడుదురు. ఈ పుస్తకములో వారు తమ బోధనల సారాంశమును ప్రవేశపెట్టిరి. తమ సంఘముతో ఏ సిద్ధాంతములను మరియు ఏ సత్కర్మలను ఆశించవచ్చునో తెలిపారు.

**జమాఅత్‌లో చందాలా వ్యవస్థ:**

తమరు అలైహిస్సలాం వైపు నుండి ప్రతి ఒక్కరు ఖచ్చితముగా నియమాను సారం నెలసరి చందా ఇవ్వవలెనని ఎలాంటి ప్రేరణ లేకుండెను. జమాఅత్ యొక్క అన్ని విధముల వ్యయాలు జమాఅత్ మిత్రులు తమ సంతోషంతో పంపించిన చందాలతో పూర్తి చేసేవారు. కాని ఇప్పుడు ప్రతి శాఖ వ్యయములు పెరిగినవి. ప్రత్యేకముగా అతిథి గృహముల ఖర్చులు చాలా ఎక్కువైనవి. కావున తమరు 1902 సం॥లో ఒక పత్రికా ప్రకటన ద్వారా సంఘము పేరున ఇక ముందు ప్రతి అహ్మది నియమానుసారం నెలసరి చందా ఇవ్వవలెను. ఇందులో ఏ విధమైన వెనుకంజ ఉండకూడదు. తమరు ఈ చందాకు ఎటువంటి నిర్ణీత శాతం నియమించలేదు. డబ్బు నిర్ణయము ప్రతి వ్యక్తి యొక్క నిర్ణీత శాతం మరియు పరిస్థితులపై వదిలినారు. కాని ప్రతి వ్యక్తి తన కొరకు ఒక మొత్తమును నియమించుకొని సమాచారమిచ్చుట అని వార్యము చేశారు. ఈ పునాది రాయిపైనే పరంపర యొక్క చందాల, రాబడుల భవనము నిలబడి ఉన్నది.

**ఏజాజ్ అహ్మదీ రచన :-**

8 నవంబర్ నుండి 12 నవంబర్ అనగా కేవలం నాలుగు రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అమృతసర్ చర్చ గురించి ఒక పుస్తకమును రచించారు. ఇందులో ఒక అద్భుత అరబ్బీ స్తోత్రమును కూడ వ్రాశారు. 15 నవంబర్‌న ప్రచురించి దాని పేరు ఏజాజ్ అహ్మది అని నామకరణం చేశారు. అందులో మౌల్వీ సనా ఉల్లా అమృత్సర్ మరియు ఇతర పండితులకు ఒకవేళ వారు అయిదు రోజులలో అంతే ప్రామాణికమైన వ్యాసముతో ఇటువంటి అరబ్బీ స్తోత్రమును ప్రచురించినచో నేను ఎటువంటి జాప్యం లేకుండా వారికిపది వేల రూపాయలను ఇచ్చెదను. కాని దానితో పాటు ఇది ఎప్పుడు జరుగదు అని భవిష్యవాణి చేశారు. " దేవుడు వారి కలములను విరిచి వేయును మరియు వారి హృదయమును మంద బుద్ధిగా చేయును" ఆ విధముగా రాచ కలము యొక్క భవిష్యవాణి అక్షరాలుగా పూర్తి అయినది.

**వ్యాజ్యముల నూతన పరంపర:-**

1903 నుండి 1905 వరకు వారు వ్యాజ్యముల ఒక నూతన పరంపరను ఎదుర్కొన్నారు. దీని ప్రారంభములో తమరు జీలమ్‌కు ప్రయాణము చేయవలసి వచ్చింది. అందులో వారికి అల్లాహ్ తాలా గొప్పస్వీకారమును ప్రసాదించాడు. మరియు వేల మంది ప్రజలు వారి సంఘములో ప్రవేశించారు. జీలమ్ వ్యాజ్యములో విముక్తి పొందారు. కాని వెంటనే మౌల్వీ కరీందీన్

| ఇమామ్ వాఖ్యము. | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు : ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

| ఇమామ్ వాఖ్యము. | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు : మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహబూబ్ నగర్ (తెలంగాణ)

కూడ జీలమ్ న్యాయస్థానములో అభియోగము దాఖాలు చేశారు. అది జూన్ 1903లో బదిలీ అయి గుర్దాస్ పూర్‌లో ఒక మత పక్షపాతి అయినా ఆర్య చందులాల్ యొక్క న్యాయస్థానముకు వచ్చింది. ఆర్య ప్రజలు లేఖ్రామ్ హత్య తరువాత తమరి రక్తమునకు దాహోర్థులు అయిరి. ఆ అవకాశమును అమూల్యమైనదిగా భావించారు. చందులాల్‌ను కలసి వారి(అ) ఖైది గురించి పన్నాగము చేశారు. కాని చందులాల్ దేవుడి ఆగ్రహ జ్వాలలకు గురి అయినాడు. మరియు తమరు హైకోర్టులో సగౌరవంగా విడుదల అయినారు. ఇది జనవరి 7, 1905 నాటి సంఘటన.

**మినారతుల్ మసీహ్ శంఖుస్థాపన:-**

13 మార్చి 1903వ సం॥లో శుక్రవారము రోజున హుజూర్ (అ) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని నెరవేర్చుటకు మినారతుల్ మసీహ్‌కి శంఖుస్థాపన చేశారు. ఇది ద్వితీయ ఉత్తరాధికత్వ తొలి నాళ్ళలో పూర్తి అయినది.

**తాలీముల్ ఇస్లాం కాలేజ్ (కళాశాల) ప్రారంభము:-**

18 మే 1903న ఖాదియాన్‌లో తాలీముల్ ఇస్లాం కాలేజీ ప్రారంభము జరిగింది. ఈ వేడుకకు హుజూర్ అనారోగ్యముగా ఉండుట వలన స్వయముగా రాలేకపోయారు. కాని బైతుద్దుఆలో ఈ కాలేజి కొరకు చాలా ప్రార్థనలు చేశారు. వీటి స్వీకారముతో తాలిముల్ ఇస్లామ్ కాలేజ్ ఒక సజీవ మరియు మూర్తిభవించిన సిద్ధాంతముగా మారింది.

**మూడు వందల సంవత్సరాలలో అహ్మదియ్యత్ విజయము గురించి భవిష్యవాణి:-**

14జులై 1903న హజ్రత్ సాహెబ్జాదా అబ్దుల్ లతీఫ్ సాహెబ్ కాబుల్‌లో అమరులైనారు. అప్పుడు హుజూర్ తజ్‌కిరతుష్షాహాదతైన్‌ను రచించారు. మరియు అందులో చాలా బాధతో హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ సాహెబ్ మరియు హజ్రత్ సాహెబ్జాదా అబ్దుల్ లతీఫ్ సాహెబ్ గార్ల అమరత్వమును గూర్చి వివరణ వ్రాశారు. మరియు హజ్రత్ సాహెబ్జాదా అబ్దుల్ లతీఫ్ గారిని ఉద్దేశిస్తూ " ఓ అబ్దుల్ లతీఫ్ నీపై వేల కరుణలు, నీవు నా జీవితములోనే సత్యస్ఫూర్తిని చూపించావు. " అని ఉపదేశించిరి. అంతేగాకుండా మూడు శతాబ్దాలలో ప్రపంచమంతా అహ్మదియ్యత్ విజయం సాధించునని వైభవమైన భవిష్యవాణిని చేశారు. అదే విధముగా ప్రపంచములో ఒకే ధర్మముండును. మరియు ఒకే మార్గ దర్శకుడు ఉండును. నేను విత్తనము వేయుట గురించి వచ్చాను. కావున నా హస్తములతో ఆ విత్తనమును విత్తాను. ఇప్పుడు అది పెరుగును. పుష్పించును. మరియు ఎవరు కూడ దానిని ఆపువారు ఉండరు. " అని ఉపదేశించారు.

**దేశములోని ముఖ్య నగరాలలో విశ్వాసపూరిత ప్రసంగము:-**

హుజూర్ (అ) 3 సెప్టెంబర్ 1904న లాహోర్ మరియు 2 నవంబర్ 1904న సియాల్‌కోట్ బహిరంగ సభలలో విశ్వాసపూరిత ప్రసంగము చేశారు. తరువాతి సంవత్సరము అక్టోబర్ 1905లో డిల్లి చివరి ప్రయాణం చేశారు. తిరుగు ప్రయాణంలో తమరు లుధియానలో 6 నవంబర్‌న మరియు అమృతసర్‌లో 9 నవంబర్‌న ప్రసంగము చేశారు.

**ఒక ప్రమాదకర భూకంపము మరియు దైవ భవిష్యవాణి బహిర్గతము:-**

14 ఏప్రిల్ 1905న ఒక భయంకరమైన భూకంపము సంభవించింది. కాంగ్డా జిల్లాలోని పర్వతములలో ఈ భూకంపముల కేంద్రము ఉండెను. అక్కడ అన్నిటి కన్న ఎక్కువ వినాశనము జరిగింది కాని ఈ వినాశనము ధర్మశాల వారకే పరిమితము కాకుండా పంజాబ్‌లోని అధిక ప్రాంతములో కూడ వచ్చింది. కొన్ని మాసముల క్రితము ప్రచురించిన తమరి ఒక భవిష్యవాణి ప్రకారము ఈ వినాశకర భూకంపము వచ్చింది. మరియు ఆ వాక్యములు " అఫతుద్దియార్ ముహల్లిహా వ ముఖాముహా" అనగా అతి త్వరలో ఒక వినాశనము రానున్నది. ఇందులో నివాసం గల తాత్కాలిక ప్రదేశములు, శాశ్వత ప్రదేశములు రెండు కనుమరుగు అవును. అదే విధముగా మరొక దైవవాణి " భయంకరమైన మరణాలతో విచిత్రమైన ప్రళయ తాండవము నెలకొన్నది. మరియు మృత్యుమయమైంది." అని కలిగింది.

ఈ రెండు భవిష్యవాణీల ప్రకారము ప్రపంచము ఒక ప్రళయ దృశ్యమును తన కన్నులతో చూసింది. మరియు ఎంతో పారదర్శకముగా ఈ రెండు భవిష్యవాణులు పూర్తి అయినాయి.

**మరణ ఆసన్నము గురించి దైవ వాణీలు:-**

తమరికి అక్టోబర్ మరియు డిసెంబర్ 1905న దైవ వాణీలు మరియు స్వప్నముల ద్వారా తమరి మరణ సమయము ఆసన్నమైనదని తెలియపర్చడము జరిగింది. అప్పుడు వారు డిసెంబర్ 1905లో అల్ వసియ్యత్ పుస్తకమును రచించారు. అందులో తమ సంఘముకు ముఖ్య హితోపదేశములు చేశారు.

**ద్వితీయ దైవ శక్తి గురించి సమాచారము:-**

ఈ పుస్తకములో తమరు ముఖ్యముగా ద్వితీయ దైవశక్తి అనగా ఖిలాఫత్ వ్యవస్థ నా తరువాత ప్రళయదినము వరకు స్థిరముగా ఉండునని తెల్పిరి.

**బహిష్తిమఖ్బర మరియు సదర్ అంజుమన్ అహ్మదియ్య స్థాపన:-**

అల్ వసియ్యత్ పుస్తకము ద్వారా అల్లాహ్ తాలా ఆజ్ఞతో తమరు ఒక బహిష్తి మఖ్బరను కూడ నెలకొల్పినారు. దాని రాబడి ధర్మ ప్రచార ఉద్దేశములకు వెచ్చించుటకు సదర్ అంజుమన్ అహ్మదియ్య ను నెలకొల్పినారు. మరియు ఈ పరంపర యొక్క ఆర్థిక మరియు పర్యవేక్షక సేవలకు దానికి అప్పగించడము జరిగింది.

**మదర్సా అహ్మదియ్య స్థాపన:-**

సదర్ అంజుమన్ అహ్మదియ్యతో పాటు మదర్సా అహ్మదియ్యను వ్యవస్థాపనను ధర్మశాస్త్ర తరగతులరూపములో చేయడము జరిగింది. అది అంతకు పూర్వము తాలీముల్ ఇస్లామ్ హైస్కూల్‌తో అనుసంధానముగా ఉండెను. ప్రథమ ఉత్తారాధికత్వములో ఒక శాశ్వత విద్యాసంస్థగా రూపుదిద్దుకొంది. దీని శిష్యులు తరువాత ప్రపంచ వ్యాప్తముగా ప్రచార సేవలను నిర్వహించారు. మరియు నిర్వహిస్తున్నారు. జమాఅత్ యొక్క ఇద్దరు విశిష్ట విద్వాంసులు హజ్రత్ మౌలానా అబ్దుల్‌కరీం సహెబ్ సియాల్కోట్ మరియు హజ్రత్ బుర్హానొద్దీన్ సాహెబ్ జిహలమీ రజియల్లాహు అనుహుమాలు అదే సంవత్సరము పరమపదించారు. ఫలితముగా తీవ్ర శూన్యత ఏర్పడింది. ఈ శూన్యతను పూరించుటకు, ఆ తరువాత విద్వాంసుల ఏర్పాటు కొరకు ఈ మదర్సా అవసరం వచ్చింది.

**హఖీఖతుల్ వహీ రచన మరియు ప్రచురణ:-**

15 మార్చి 1907న హ జ్రత్ మసీహ్ మౌవూద్

అలైహిస్సలాం కలముతో మసీహ్యయ్యత్ కాలము యొక్క ఒక సంపూర్ణ మరియు స్థూల గ్రంథము " హఖీఖతుల్ వహి" రచించడము జరిగింది. దీనితోపాటు అనర్గ్గళమైన వాగ్ధాటి గల అరబీ పుస్తకము " అల్ ఇస్తఫ్తా" ను కూడ కలుపడం జరిగింది. ఇందులో ధర్మ న్యాయాధిపతులకు ప్రతి క్షణము తమ వెంట ఉన్న ఆ ఆకాశ సహాయముల వైపు శ్రద్ధ కల్గించారు.

**జీవిత అర్పితమును గూర్చి ప్రథమ ప్రేరణ:-**

నేడు అహ్మదియ్య జమాఅత్ ప్రచార శాఖ దినదినమునకు విస్తృతమగుచున్నది. అందువలననే హుజూర్ అన్వర్ సెప్టెంబర్ 1907లో జీవిత అర్పితము గురించి మొదటి సాధారణ ప్రేరణ చేశారు. అందులో చాలా మంది అహ్మదియ్యా నవ యువకులు అద్భుత ఉత్సాహాము మరియు కోరికతో మేమున్నాము అన్నారు.

**తమరి జీవితపు చివరి వార్షిక సభ:-**

డిసంబర్ 26,27,28 1907న తమరి జీవితపు చివరి వార్షిక సభ నిర్వహించడము జరిగింది. అందులో వారు రెండు ఉపన్యాసములు చేశారు. అవి చాలా అమిత విలువైన బోధనలతో కూడి యుండెను. సభ మొదటి రోజు హుజూర్ బయటకు నడుచుకుంటు వచ్చినప్పుడు అనుచరుల సమూహాము వారిని వెంబడించెను. దీనిని చూసి హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ గారు అనుకోకుండా పాపము ప్రజలు నిజాయితీ పరులు, ఏమి చేయుదుము. పదముూడు వందల సంవత్సరముల తరువాత ఒక ప్రవక్త ముఖము కనిపించింది.

**చివరి ప్రయాణం లాహోర్:-**

చశ్మయే మఅరుఫత్ రచన మరియు కొన్ని ఇతర వరుస విజ్ఞాన మరియు ధార్మిక నిమగ్న పనుల వలన తమరి ఆరోగ్యము ఆందోళన కరముగా మారింది. వారు అలైహిస్సలాం 27 ఏప్రిల్ 1908న లాహోర్ కు ప్రయాణమైనారు. అక్కడ అహ్మదియ్య బిల్డింగ్ లాహోర్‌లో బస చేసి ఉపన్యాసములను, హితోపదేశములను ప్రారంభించారు. ఇది హుజూర్ యొక్క చివరి ప్రయాణం. ఇందులో షహెజాదా సుల్తాన్ ఇబ్రహీం సాహెబ్ గారు, మిష్టర్ అలీ గారు, జాఫ్రీ, ప్రొఫేసర్ కల్మట్‌రేగ్, మిష్టర్ ఫజల్ హుస్సేన్ మరియు చాలా మంది ఇతర ప్రఖ్యాతి గల వ్యక్తులు తమరి సేవలో హాజరయ్యారు. తమరి పవిత్ర నాలుకతో పవిత్ర వచనములు విని భాగ్యమును పొందారు. మే 17న తమరు ఒక బహిరంగ సభలో లాహోర్ ప్రముఖులకు ప్రచారం చేశారు. దీని వలన ప్రజలు చాలా వరకు ప్రభావితులైనారు. మే 25న హుజూర్ ఒక వైభవోపేతమైన ఉపన్యాసము చేశారు. దాని తుది మాటలు. ఈ విధముగా ఉన్నవి. " యేసును చనిపోనివ్వుము అందులోనే ఇస్లాం జీవితము కలదు. అదే విధముగా మూస్వీ ఏసుకు బదులుగా ముహ్మదీ ఏసును రానివ్వుము. అందులోనే ఇస్లామ్‌కు వైభవము గలదు. "

**శాంతి సందేశము:-**

లాహోర్‌లో ఉన్న సమయంలో హుజూర్ (అ) ఒక పుస్తకమును పైఘామే సులహ్ (శాంతి సందేశము)ను రచించారు. అందులో వారు ముస్లిములకు, హిందువులకు, ఐక్యత్యము మరియు సంఘటితముగా నుండుటకు హితబోధ చేశారు. ఇందులో వారు ఇలా కూడ వ్రాసారు. " మేము భూమిలోపల గల సర్పములతో మరియు అడవిలో గల గొర్రలతో సంధి చేసుకుందుము కాని మాకు, తమ ప్రాణము మరియు తల్లిదండ్రుల కంటే కూడ ఎక్కువ ప్రేమగల మా ప్రియతమ ప్రవక్త స.అ.సంపై అపవిత్ర దాడులు చేయువారితో మేము సంధి చేసుకోలేము. "

**పవిత్ర మరణము:-**

హుజూర్ (అ) గారి కుమార్తె హజ్రత్ నవాబ్ ముబారకా బేగం గారు ఆ చివరి లాహోర్ ప్రయాణమునకు ముందు ఖాదియాన్‌లో ఈ విధముగా స్వప్నము చూశారు. "నేను క్రింద వారి ప్రాంగణములో నున్నాను. మరియు గుంద్రని గదివైపు వెళ్ళాను. అక్కడ ఒక ముఖ్యమైన సమావేశం వలె చాలా మంది ఉన్నారు. మౌల్వీ అబ్దుల్ కరీం సియాల్కోటి గారు గుమ్మం వద్దకు వచ్చి బీ.బీ వెళ్ళి ప్రవక్తగారు మరియు అనుచరులు విచ్చేశారు. తమరిని పిలుస్తున్నారని నాన్నకు చెప్పమని అన్నారు. నేను పైకి వెళ్ళి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ0 మంచముపై కూర్చోని చాలా వేగంగా వ్రాయుచున్నారు. వారి ముఖములో ఆ సమయం ఒక ప్రత్యేక స్థితి మరియు కాంతి, ఉత్సాహాము కలదు. అబ్బా (నాన్నా!) అబ్దుల్ కరీం సాహెబ్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు అనుచరులతో పాటు విచ్చేశారు. తమరిని పిలుచుకొని రమ్మంటున్నారు అని చెప్పాను. తమరు వ్రాస్తూనే తమ దృష్టిని పైకెత్తి ఈ వ్యాసము ముగింపునకు వచ్చింది. నేను వస్తున్నాను అని చెప్పుమని నాతో అన్నారు. "

ఈ ఆకాశ వార్త ప్రకారము సరిగ్గా మే 25 సాయంత్రము పైఘామే సులహ్ (శాంతి సందేశము) వ్యాసము ముగిసింది. తరువాతి రోజు ఉదయము తొమ్మిది గంటలకు తమరి ఆత్మ శరీరము నుండి విడిపోయినది. మరియు తమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదాల దగ్గర హాజరయ్యారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మరణ సమయమున హుజూర్ గారి వయస్సు 73 సంవత్సరముల వరకు ఉండెను. అప్పుడు మంగళవారము. రోజు మరియు సూర్య కాలమాన తేది ప్రకారము మే 26 1908. అది ఒక నూతన పరిశోధన ప్రకారము ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు పరమపదించిన రోజే అని కూడ తెలిసింది. (సమాప్తం).

**ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ**

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. (అల్ ఆరాఫ్:157)

**దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ ఉమ్మడి రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాద్**

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

# దైవాభిమానం, ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానం వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జీవిత చరిత్ర.

**వ్యాసకర్త:** సయ్యద్ సయీదొద్దీన్ అహ్మద్, మురబ్బి సిల్‌సిలా బదర్ వారపత్రిక కార్యాలయము.
**అనువాదకులు:** ముహమ్మద్ ఇస్మాయిల్ కాట్రపల్లి, ముఅల్లిమ్ సిల్‌సిలా ఇస్లాహ్ వ ఇర్షాద్.

ప్రపంచములో అంధాకరం, అజ్ఞానం పెరిగిపోయినప్పుడు మానవాళి సంస్కరణ మరియు మర్గా దర్శనానికై అల్లాహ్ తాలా తన ప్రతి నిధులను అవతరింపజేస్తాడని చరిత్ర మనకు సాక్ష్యమిస్తున్నది. వారు తమ ఆచరణాత్మక కార్యాలతో ప్రజలను సంస్కరించి ఋజుమార్గం వైపు తీసుకవస్తారు, ఈ సాంప్రదాయము ప్రకారమే అల్లాహ్ మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహ వసల్లంను అవతరింపజేసినాడు. మరియు అంతిమ యుగంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య ప్రేమి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసినాడు.

అంతిమ యుగపు సంస్కర్త హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరిత్రను అధ్యాయనం చేసినచో వారిలో మనకు అనేక ఉత్తమమైన నైతిక సుగుణాలు కనిపిస్తాయి. కాని వీటి అన్నింటిలో ముఖ్యమైన మరియు మానవాళి సంస్కరణ జీవిత లక్ష్యాయాన్ని చేరుకునే వాటిలో మూడు గుణాలు చాలా ప్రధానమైనవి. అందులో 1) నిజ దైవం పట్ల ప్రేమాభిమానం 2) అల్లాహ్ గ్రంథముపై (ఖుర్ఆన్) ప్రేమ 3) అల్లాహ్ ప్రవక్తపై అభిమానం అనగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రేమాభిమానం ఈ మూడు నైతిక లక్షణాలు వారి ప్రతి రచన ఉపన్యాసం మరియు వాక్కు మరియు పనిలో ప్రతి కదలిక ప్రశాంతతలోను ఈ ప్రేమాభిమానాల స్ఫూర్తితోనే వారి చరిత్ర నిండి యున్నది. మరియు ప్రపంచ చరిత్ర ఇందుకు సాటి చూపలేని స్థాయిలో ఇవి ఉన్నవి.

ఖుర్ఆన్ మజీద్‌లో అల్లాహ్ మానవ సృష్టి ముఖ్యోద్దేశం దైవారాధన అని తెల్పినాడు.కావున మానవుడు తన సృష్టి ముఖ్యోద్దేశాన్ని పొందే అందుకై మనస్ఫూర్తిగా అల్లాహ్‌ను ఆరాధిస్తూ ఆ ఆరాధనలో వానికి ఒక మాధుర్యము అభిరుచి వస్తుంది. అంతేగాకా ఈ ఆరాధన ఫలితముగా క్రమ క్రముగా దైవ మరియు మానవుల మధ్య ధృఢమైన సంబంధ మేర్పడుతుంది. ఈ సంబంధాన్ని దైవాభిమానం అంటారు.

గత ప్రవక్తలందరి మాదిరిగానే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్రను పరిశీలించినప్పుడు వారిలోను దైవ ప్రేమాభిమానం నిండియున్నదని తెలుస్తుంది. బాల్యంలోను, యవ్వనంలోను, వృద్ధాప్యంలోను జీవితపు ప్రతి దశలోను వారి(అ)లో ఈ సుగుణం మనకు ప్రత్యేకముగా కనపిస్తుంది. వారు (అ) నిలబడటం, కూర్చోవడం, నిద్రించడం మేల్కొవడం ప్రతి కదళిక మరియు వాక్కులోను అల్లాహ్ ప్రేమా భిమానాలను పొంది ఆయన్ను ప్రసన్నం చేసుకునేందుకై ఉండేవి.

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెల్పినారు. " దైవ ప్రసన్నతతోనే నిజమైన జీవనం లభిస్తుంది. నిజ జీవితమే ముక్తి మార్గం మరియు అది దైవ ప్రేమాభిమానం మరియు దైవ ప్రసన్నత పొందనిదే లభించదు." (చశ్మయే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 366)

ఇందువలనే చూసేవారు వారి (అ)లో గొప్పదైవాభిమానం ఉండేదని తెల్పుతారు. వారు (అ) దైవ సంస్కరణ ఖుర్ఆన్ పారయణం మరియు నాఫిల్‌లోనే ఎక్కువగా నిమగ్నమై ఉండేవారు. దైవంతో ఎంత ధృడ సంబంధం ఉండేదనగా మానవుడు భౌతిక సుఖసౌఖ్యాలు ప్రపంచ అభివృద్ధి , ప్రశాంతత కోరుకునే యుక్త వయస్సులోనే అల్లాహ్ కోసం తన ఉద్యోగాన్ని సైతం వీడినారు. కావున ఒకానోక సందర్భములో వారి (అ) తండ్రిగారు ఒక సిక్కు భూస్వామి ద్వారా ఇలాగ ఒక కబురు పంపినారు. ఇప్పుడు నాకు బాగా తెలిసిన ఉన్నతిధికారి పదవిలో ఉన్నారు. ఒకవేళ నీవు ఏదైనా ఉద్యోగం చేయాలనుకుంటే వారి ద్వారా నీకు మంచి ఉద్యోగం ఇప్పిస్తాను. ఆ సిక్కు వారు (అ) ఈ సందేశాన్ని అందించిన తరువాత ఇది చాలా గొప్ప అవకాశమని దీని వదులు కోవద్దని సూచించారు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్మోహమాటంగా ఇలా సమాధానం ఇచ్చారు. "నాన్న గారికి నాపై గల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు. నా ఉద్యోగం కోసం చింతించకండి. నేను ఎక్కడైతే ఉద్యోగంలో చేరాలో అక్కడే చేరిపోయాను. "

(సీరతుల్ మహ్దీ, సంపుటి 1, భాగం 2, పుట 43)

ఈ సిక్కు భూస్వామి ఆశ్చర్యము మరియుఆందోళనతో వారి (అ) తండ్రి గారి విషయాన్ని అంత వివరించినారు. లోపాలు వేతికే తత్వం గల వారి (అ) తండ్రి గారు కొంత సేపు మౌనంగా ఉండి ఇలా అన్నారు.:- " గులాం అహ్మద్ (అ) తాను ఉద్యోగం కుదుర్చుకున్నాను అన్నాడా?. అయితే మంచిది. అల్లాహ్ అతనిని ఎప్పుడు వృధా చేయడు". ఆ తరువాత (అ) తండ్రిగారు నిస్సహాయతతో ఇలా తెల్పినారు. " మిర్జా గులాం అహ్మద్ ఎంచుకున్న మార్గమే నిజమైనది. ప్రపంచ పనులలోనే మనం మన వయసంతటిని వృధా చేస్తున్నాము. " (సీరత్ తయ్యాబాహ్ సేకరణ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఎం.ఏ పుట 3,4)

ఒకసారి ఒక సంఘటన ఇలా జరిగింది. ఒక ఉన్నతాధికారి వారి (అ) తండ్రి గారిని మీకు చిన్న కుమారుడు కూడ ఉన్నాడని విన్నాను. కాని నేను ఇప్పటి వరకు అతనిని చూడనేలేదు అన్నాడు. అప్పుడు చిరు మందహాసంతో వారి (అ) తండ్రి ఇలా అన్నారు. నాకు చిన్న కుమారుడు కూడ ఉన్నాడు, కాని వారు నవ వదువు వలే తక్కువగా కనిపించెదరు. వారిని చూడాలంటే ఏదైన మస్జిద్‌కు వెళ్ళి చూడవచ్చు. వారు ఏకాంత ప్రియులు, వారిని మస్జిద్‌లో మాత్రమే చూడగలము. వారికి ప్రాపంచిక పనులలో ఎటువంటి ఆసక్తి లేదు. (సీరతుల్ మహ్దీ, సంపుటి 1, భాగం 2 పుట 367) వారు వారి (అ) పట్ల గల సానుభూతి సహజ ప్రేమవలన వారి (అ) జీవనోపాధి (నా తరువాత నా కుమారుడి పరిస్థితి ఏమిటి) గూర్చి ఎల్లప్పుడు ఆందోళన చెందేవారు. కాని ఇస్లాం దైవం గొప్ప విశ్వసనీయుడు మరియు బాధ్యతగలవాడు. కావున వారు (అ) తండ్రి గారి మరణానికి ముందే యుక్త వయస్సునుండి తన వెంటే ఉన్నా తన విధేయున్ని అల్లాహ్ ఈ అత్యంత తన దైవవాణితో ఇలా మనశ్శాంతి కల్పించినాడు " అ లైసల్లాహు బికాఫిన్ అబ్దుహు " అనగా ఓ నా విధేయుడా! నీవు ఎందుకు ఆందోళన చెందు తున్నావు, దైవం తన దాసుని కొరకు సరిపోడా?.

(తజ్‌కిరా పుట 20)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ దివ్యవాణి గురించి ఎల్లప్పుడు ఇలా తెలిపేవారు. ఎంతో వైభవముగా మరియు మహాద్భుతముగా అవతరించిన ఈ దివ్యవాణి నా మనస్సులోతుల్లోకి తుపాకి తూటాల్లాగా దూసుకపోయి నాటుకుంది. ఆ తరువాత అల్లాహ్ తాలా నన్ను ఏ విధముగా పోషించినాడంటే ఏ తండ్రి లేదా బంధువు లేదా స్నేహితుడు అలా పోషించలేరు. ఇంకా ఇలా తెల్పినారు. ఆ తరువాత అల్లాహ్ తాలా నాకు చేసిన ఉపకారములను లేక్కించడం ఆసాధ్యం .

(కితాబుల్ బరియ్యా, పుట 3)

వారి (అ) మనోభావాలను ఈ క్రింది పద్య పదాలతో గమనించవచ్చు.

ఇబ్‌తదా సే తేరేహి సాయమే మేరే దిన్ కటే
గోద్‌మే తేరి రహామే మస్లేహ్ తిఫిల్ షేర్‌ఖార్.

అనగా మొదటి నుండి నేను నీ ఆస్థానంలోనే రోజులు వెల్లదీసినాను. నీ ఒడిలో ఒక సింహపు పిల్ల వలే గడిపాను. అల్లాహ్‌పై హజ్రత్ మసీహ్

మౌవూద్‌కు ఎంత ప్రేమాభిమానం ఉండేదంటే వారి (అ) నిద్రలోను పెదాలపై సుబ్‌హానల్లహ్ అనే పలుకులే ఉండేవి. (సీరతుల్ మహ్ది, సంపుటి 1 భాగం 1, పుట 287) వారి (అ) మరణ సమయంలోను వారి పవిత్ర పెదాల నుండి అల్లాహ్ మేరే ప్యారే అల్లాహ్ ఓ అల్లాహ్ ! నా ప్రియమైన అల్లాహ్! అనే పదాలే ఉన్నవి. సిల్‌సిలా అహ్మదియ్య సంపుటి 1, పుట 177) అప్పుడు కూడ వారు (అ) ఎంత ప్రశాంతముగా ఉన్నారంటే ఒక ప్రయాణికుడు తన సుదూర ప్రయాణం తరువాత తన గమ్యం స్థానాన్ని చేరుకున్నప్పుడు ఎంతటి ప్రశాంతముగా ఉన్నారు. కాని ఇవే గాకా వారి(అ) కు అల్లాహ్ పట్ల గల ప్రేమాభిమానంలను అంచాన వేసేందుకై వారు (అ) మరణం తరువాత హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి)కు లభించిన వారి (అ) ఏకాంతములో వ్రాసిన ఒక పుటలో గల పదాలు ఇవి. వారికి (అ) అల్లాహ్ పట్ల గల ప్రేమాభిమానాలను మనోభావాలను సాక్షాత్కరిస్తున్నాయి. ఇవి ఒక దాసుడు ఏకాంతములో తన ప్రభువుతో మాట్లాడినప్పుడు వ్రాసుకున్న వ్యాఖ్యాలు. అప్పుడు వారి మరియు వారి ప్రభువు మధ్యలో మూడవ వారేవరు లేరని గమనించి తన మనస్సులోతుల్లో ఆయనపై గల ప్రేమాభిమానాలను వెలిబుచ్చేందుకు తన పదాలలో ఆ శక్తి వెతుకుచున్నారు. వారి మనోపరిస్థితిని తన ప్రభువు కంటే ఎక్కువగా ఎవరికి తెలుసును అనే విషయజ్ఞానం కూడ ఉంటుంది. అయినా కూడ తన భావాలకు పదరూపాన్నిచ్చి తన పరిస్థితిని అవగతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాడు. అటువంటి సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నుండి జాలువారిన పదాలు వారికి అల్లాహ్‌పై గల ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తున్నాయి. కావున వారు (అ) ఆ నోట్‌లో ఇలా వ్రాసుకున్నారు. " ఓ నా ప్రభువు! నా ప్రియ పరిపాలకుడా! నా ప్రియతమ మరియు నా ప్రియమైన దైవమా! ప్రపంచము నీవు కాఫిర్ (అవిశ్వాసి) అని అంటున్నది. కాని నీకంటే ప్రియమైన వారు నాకు మరెవరైనా దొరుకుతారా? . ఒకవేళ ఎవరైనా ఉంటే వారికోసం నిన్ను వదులుకుంటాను. కాని నేను గమణించిన దేమిటంటే ప్రజలు ప్రపంచము నుండి దూరమైనప్పుడు మరియు నా స్నేహితులకు శత్రువులకు ఇప్పుడు నేను ఏ పరిస్థితులో ఉన్నానో తెలియని సమయంలో నీవు నన్ను మేలుకొల్పు. ప్రేమతో నేను నీతోనే ఉన్నాను. నీవు దు:ఖిచకు అంటావు. కావున ఓ నా ప్రియపరిపాలకుడా! ఇంత ఉపకారం చేస్తున్న నిన్ను నేను విడుచట ఎలా సాధ్యమౌతుంది. అసాధ్యం, అసాధ్యం. " (అన్వారుల్ ఉలూమ్ సంపుటి 1, పుట 375-376)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి హృదయంలో గల దైవ ప్రేమ అభిమానం ముందు ఇతర ప్రేమలన్ని బలాదూరే. మరియు వారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశానికి నిలువెత్తు నిదర్శనం వంటి వారు. " అల్ హుబ్బు ఫిల్లాహి వల్‌బుఘ్జు ఫిల్లాహి" (అబూదావూద్ కితాబ్ సున్నహ్) అనగా నిజమైన విశ్వాసి ప్రతి ప్రేమా మరియు అసంతృప్తి దైవ ప్రేమా మరియు దైవ అసంతృప్తికి అనుసంధానమై ఉంటాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవంతో నిజమైన అభిమాన ప్రమాణం గురించి తన ఒక ఫార్సి పద్యంలో ఇలా తెల్పినారు. "హర్ చా ఫైర్ కుదా బఖాతిర్ తస్త్, ఆన్‌బుత్ తసే యే బ ఇమాన్ సత్,
.........

దైవానికి సాటిగా ఏ వస్తువైతే నీ మనస్సులో ఉందో అది నీ హృదయము యొక్క విగ్రహం. కావున నీవు రహస్య విగ్రహాల నుండి జాగారూకతతో ఉంటూ తమ హృదయాంతరాలను ఈ విగ్రహాల నుండి తమను తాము రక్షించుకొనుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు తన నిజసృష్టి కర్తపై గల ప్రేమా మరియు స్వాభిమానంపై గర్వముగా ఉండేది. కావున ఒక సంఘటన ఇలా గలదు. క్రీ॥ శ॥ 1904వ సం॥లో వారు (అ) మౌల్వీ కరీమోద్దిన్ వ్యాజ్యములో ఉండగా హిందూ మేజిస్ట్రేట్ దురాలోచనలో ఉన్నారని వారి(అ) ని జైలుకు పంపేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిసింది. ఆ సమయంలో వారు కొద్దిగా అలసట వలన పడుకొని ఉన్నారు. ఈ వార్త తెలియగానే ఆవేశంగా లేచి కూర్చొని చాలా బిగ్గరగా ఇలా అన్నారు. వారు దైవ సింహాన్ని ముట్టుకొని చూడనియ్యి. (సీరతుల్ మహ్ది సంపుటి 1, భాగం 1, పుట 86)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి యొక్క పద్యములో ఇలా తెల్పుచున్నారు.

జో ఖుదాకా హై ఉసే లల్‌కార్నా అచ్చ నహీం
హాత్ షేరోంపే నా డాల్ ఏ రుబయే జారో నజార్.
సర్‌సే మేరే పావుం తక్ ఓ యార్ ముజ్ మే హై నిహాం,
యే మేరే బద్ ఖ్వా కర్నా హెూష్ కర్‌కే ముజ్‌పే వార్.

అనగా దైవ ప్రత్యేక దాసులను రెచ్చగొట్టడం శ్రేయస్సుకరం కాదు. నా కళ్ళముందే ఉన్న ఓ నా శత్రువు! దైవ సింహాన్ని ముట్టుకోకుము. నా తల నుండి పాదాల వరకు అణువణులో ఆ దైవం నాలో లీనమై ఉన్నాడు. కావున నాకు కష్టము కలుగాలని కాంక్షించేవాడా! జాగ్రతగా నన్ను డీ కొట్టుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇబ్బంది పెట్టుందుకై మరియు వారి మిషన్‌లో ఆటంకాలను సృష్టించేందుకు అనేక రకాలుగా ఇబ్బంది పెట్టినారు. మరియు నేరపూరిత మరియు హత్యా యత్న వ్యాజ్యాలు వేసినారు. అయినా వారికి అల్లాహ్‌పై గల ప్రేమాభిమానాల వలన తనను ఈ ఇబ్బందులు ఆపదలన్నింటిలో నుండి బయట పడేస్తాడనే విశ్వాసం ఎంతగా ఉండేదో చూడండి.

ఇది 1897కు సంబంధించిన సంఘటన . హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై వ్యతిరేకులు మార్టెన్ క్లార్క్‌పై హత్య యత్నా నిందవేసి నేరపూరిత వ్యాజ్యాన్ని వేసినారు. కాని అల్లాహ్ తాలా ఎప్పటిలాగే ఈ సారి కూడ వ్యతిరేకుల ప్రణాళికలను సఫలం కానివ్వలేదు. మరియు వారు అలైహిస్సలాం సమయానికి ముందే నిర్దోషిగా విడుదల అవుతారని శుభవార్తను అందించినారు. ఇదే విషయాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు. " అల్లాహ్ తాలా నాకు ముందుగానే శుభవార్త నందించినాడు మరియు నేను ఆయన సహాయ సహకారముల కొరకే వేచి చూస్తున్నాను. అందువల్ల నేను దైవ భవిష్యవాణి ప్రారంభములో సంతోషముగా ఉన్నాను. మరియు అంతిమ ఫలితము ఉపయోగ కరముగా ఉంటుందని విశ్వసిస్తున్నాను. నా సంఘ సభ్యులు భయపడవలసిన పని లేదు. " ( కితాబుల్ బరియ్యా, మొదటి ఎడిషన్ , పుట 237)

ఆ వ్యాజ్యాముసు గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరోచోట ఇలా పేర్కున్నారు. " నా వెంట దైవం ఉన్నాడు. వారి వెంట లేదు. అల్లాహ్ తాలా తన నిర్ణయాన్ని నాకు తెలిపినాడు. కావున ఈ వ్యాజ్యములో ప్రపంచమంతయు నాకు పోటిగా నిలబడిన నాకు భయము లేదు. ఎందుకనగా నేను ఆయన్నే విశ్వసిస్తున్నాను. ఆయన తలచినదే జరుగుతుంది. అల్లాహ్ సువార్తవాణి తరువాత కూడ సందేహించడం నేను మహా పాపమని భావిస్తున్నాను. " ( హయాతే అహ్మద్ సంపుటి 4, పుట 597-598)

ఈ సంఘటనతో అల్లాహ్‌కు వారి (అ)కి ఒక దృఢ సంబంధమున్నదని అర్థమవుతుంది. అందువలనే వారికి జీవిత ప్రతి దశలోను అల్లాహ్ యొక్క ప్రత్యేక సహాయము సహకారములు అందుచుండేవి. వారు (అ) ఇదే విషయాన్ని తన పద్యములో ఇలా వివరించారు.

" ఖుదాకే పాక్ లోగోంకో ఖుదాకి నుస్రత్ ఆతి హై.
జబ్ ఆతి హైతో ఫిర్ ఆలంకో ఎక్ ఆలం దిఖాతి హై.
ఓ బన్‌తి హై హవా అవుర్ హర్ ఖస్ రహ్‌కో ఉడాతి హై.
ఓ హెూజాతి హై ఆగ్ అవుర్ హర్ ముఖాలిఫ్‌కో జలాతిహై.
కభి వో ఖాక్ హెూకర్ దుష్మనోం కే సర్ పర్ పడితి హై.
కభి హెూకర్ ఓ పాని ఉన్‌పే ఎక్ తూఫాన్ లాతిహై.
ఘర్జ్ రుక్‌తే నహి హర్‌గిజ్ ఖుదాకే కామ్ బందోం సే.
భలా ఖాలిక్ కే ఆగే ఖల్ఖ్ కీ కుచ్ పేష్ జాతి హై.

అనగా దైవ అవతార పురుషలకే దైవ సహాయం అందుతుంది. అది అందినప్పుడు యావత్తు విశ్వానికి ఒక నిదర్శనాన్ని చూపిస్తుంది.

అది వాయువై ప్రతి ఎండిపోసను లేపుకెళ్ళుతుంది. అది అగ్ని లాగా మారి ప్రతి వ్యతిరేకిని దహిస్తుంది. ఒక్కొసారి అది ఇసుక తుఫానై శత్రువులపై విరుచుక పడుతుంది. మరొకసారి అది నీటి ఉప్పెనలాగా మారి వారిపై జల ప్రళయాన్ని తీసుకోస్తుంది. కావున ఏదేమైనా మానవుని వ్యతిరేకత వలన దైవ కార్యములు ఎప్పుడు ఆగిపోవు. సృష్టి కర్తముందు సృష్టి ఏమైన చేయగులుతుందా? చెప్పండి.

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన సృష్టికర్తతో ఎంతటి ప్రేమాభిమానలైతే ఉండేవో అంతగానే అల్లాహ్ తాలా కూడ వారి విశ్వాసాన్ని, అభిమానాన్ని గుర్తించి గౌరవించినాడు. అల్లాహ్ వారి (అ)తో అనేక మార్లు సంభాషించినాడు మరియు వారిపై దివ్యవాణుల వర్షాన్ని కురిపించినాడు. వాటి అనేక భవిష్యవాణులు కూడ ఉన్నాయి. ఆ దివ్యవాణులనే వారు (అ) తమ సత్యానికి నిదర్శనముగా చూపినారు. మరియు ఆయా భవిష్యవాణులు వైభవముగా పూర్తి అవడాన్ని కూడ మనము నిత్యం గమనిస్తూనే ఉన్నాము.

వారు (అ) అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ మహ్ది మౌవూద్గా పంపినారని దృఢ మరియు పరిపూర్ణ విశ్వాసం ఉండేది. వారి అలైహిస్సలాంకు అల్లాహ్ సర్వ వాగ్దానాలపై సంపూర్ణ విశ్వాసం ఉండేది. మరియు ఏది ఏమైనా దైవ వాక్కు వృధా కాదనే నమ్మకంతో ఉండేవారు. ఇదే విషయాన్ని తనవారే కాక పరులు కూడ అంగీకరిస్తున్నారు. భారతదేశ ఒక ఆంగ్లేయ పత్రిక పయనీర్ వారి (అ) మరణ సమయంలో వారి (అ)ను గూర్చి ఇలా ప్రచురించారు . “ మిర్జా సాహెబ్ తన ప్రకటణ పట్ల ఎప్పుడు ఎలాంటి సందేహం కలుగలేదు. మరియు వారు (అ) పూర్తి చిత్త శుద్ధి స్వచ్ఛతతో వారిపై దివ్వ వాణి అవతరిస్తున్నదని మరియు వారికి ఒక విశిష్ట చమత్కార శక్తి ప్రసాదించబడిందని పరిపూర్ణముగా విశ్వసించేవారు.” (సీరతుల్ మహ్ది సంపుటి 1, పుట 255)

అల్లాహ్ తాలాపై హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనస్సులో గల అమిత ప్రేమాభిమానాలు కేవలం తమ వరకే పరిమితం కాకుండా ఆ ప్రేమాభిమానాల జ్యోతి ఇతరులలోను ప్రజ్వరిల్లాలని ఆకాక్షించేవారు. కావున వారు (అ) తమ కిష్తియే నూహ్ పుస్తకములో ఇలా పేర్కొన్నారు. “ తనకు సర్వ శక్తి వంతుడైనా ఒక దైవం గలడని ఇప్పటికి తెలుసుకోని మానవుడు ఎంతటి దురదృష్టవంతుడు. మనదైవమే మన స్వర్గం. మన అత్యున్నత అభిరుచులన్ని మన దైవంలోనే ఉన్నాయి. ఎందుకంటే ఆయన్ను దర్శించినాము. మరియు ప్రతి సౌందర్యాన్ని ఆయన యందే పొందినాము. ఈ ధనాన్ని ప్రాణం ఇచ్చి సంపాదించవలసి వచ్చిన సంపాదించ వలసిందే. మరియు ఈ వైడుర్యాన్ని కొనేందుకై తనకు తాను కోల్పోవలసి వచ్చినను దీనిని కొనవలసిందే. ఓ అభాగ్యులారా! మీరు ఈ చెలిమను చేరండి. ఇది సత్య జీవపు చెలిమ. ఇది దాహాన్ని తీర్చి మిమ్ము రక్షిస్తుంది. నేను ఏం చేయను?. ఈ శుభవార్తను హృదయాలలో ఎలా నిలుపను?. ఏ ఢంకాను మ్రోగించి ఇదిగో ఈయనే మీ దేవుడని ప్రజలకు తెలుపను?. వీరి చెవులు వినబడుటకు ఏ మందుతో వైద్యం చేయను?. ఒకవేళ మీరు దైవంతో దృ సంబంధాన్ని ఏర్పుర్చుకుంటే దైవం ఖచ్చితముగా మీవాడేనని గుర్తించండి.”(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21-22)

వారి(అ) హృదయంలో అల్లాహ్ ప్రేమాభిమానల అగ్ని ఎంత ఉప్పోంగుతున్నదంటే దాని ముందు ఇతర సకల ప్రేమలు దిగదుడుపే. మరియు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచాన్ని త్యజిస్తున్నా కొద్ది అల్లాహ్ తాలా వారికి ఇరులోకాల వరాలను ప్రసాదించినాడు. కాని వారి (అ) దృష్టిలో అల్లాహ్పై ప్రేమాభిమానము మరియు సామిప్యత ముందు సకల వరాలు అల్పమైనవి.

ఇంతేగాదు. అల్లాహ్ తాలా ప్రియమైన గ్రంథము ఖుర్ఆన్ కరీం అది మానవుల సంస్కరణకై చిట్ట చివరి ధర్మ శాస్త్రముగా ప్రపంచములో అవతరించబడింది. దానికి దైవ వాక్కు అనే స్థాయి మరియు గౌరవం ఉంది. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు దానిపై అమితమైన ప్రేమా ఇష్టము ఉండేది. ఖుర్ఆన్ కరీంను ఎలా గౌరవించి అభిమానించాలి, ప్రేమించి ఇష్టపడాలి అనే అనిర్వచనీయమైన పద్దతులను తమరు ఆచరించి సర్వ మానవాళికి నేర్పినారు. ఖుర్ఆన్ కరీంను ప్రేమించేందుకు వారు (అ) అవలంభించిన పద్ధతికి సాటి లభించదు. ఖుర్ఆన్ను వారు తమ హృదయములో నింపుకొని తమ అనుయాయుల హృదయాలలో నింపినారు. దీని వైభవం, ఘనత ముందు ఇతరులపై భయానక వాతవరణం ఏర్పడింది. మరియు దీని సత్యతను మహోన్నతను సకల దైవ గ్రంథాల ముందు నిరుపవైందని చాటినారు. ఇందుకై వ్యతిరేకులను సైతం పోటికి ఆహ్వానించినారు. ఈ విధమైన ఖుర్ఆన్ ప్రేమాభిమానాలు పరిరక్షణ మరెక్కడ కనిపించదు. ఈ విషయాన్ని గూర్చి వారు (అ) ఇలా తెల్పినారు.

“ దిల్ మే యహి హై హర్ దమ్, తేరా సహీఫ చూమూం.
ఖుర్ఆన్ కే గిర్ద్ ఘూమూ కాబా మేరా యహి హై. ”

అనగా (నా మనస్సంతా ఈ గ్రంధమే నిండియున్నది. ఈ గ్రంథాన్నే పఠించాలనిపిస్తుంది. ఖుర్ఆన్ చుట్ట ప్రదక్షణలు చేయాలనుంది. ఎందుకనగా ఇదికూడ నాకు ప్రియమైన కాబా తో సమానం. ) అంటే ఖుర్ఆన్ సుగుణాలు అందరికి తెలిసినవే దీనితో గల నా ప్రేమకు కారణమేమిటంటే ఓ నా ఆకాశ ప్రభువు! ఇది స్వయముగా నీవే అవతరింపజేసిన పవిత్ర గ్రంథము. ఎల్లప్పుడు దీనినే పఠించాలని, దీని చుట్టూ ప్రదక్షణలు చేయాలని నా మనస్సు కోరుకుంటున్నది.

మరోచోట ఖుర్ఆన్ కరీం విశిష్టత గొప్పదనం గూర్చి ప్రస్తావిస్తూ వారు (అ) ఇట్లు తెల్పినారు.

“ జమాలో హుస్న్ ఖుర్ఆన్ నూరే జాం హర్ ముసల్మాం హై.
ఖమర్ హై చాంద్ అవురోంకా హమార చాంద్ ఖుర్ఆం హై.”

అనగా ఖుర్ఆన్ వైభవము సౌందర్యము ప్రతి ముసల్మానుల యొక్క ప్రాణం. చంద్రుడు ఇతరులకు ప్రకాశకుడైతే, ఖుర్ఆన్ మాకు ప్రకాశకుడు.

వారు (అ) ప్రఖ్యాతిగాంచిన బరాహీనే అహ్మదియ్యా పుస్తకములో ఒక చోట ఇలా వ్రాసినారు. “ ఖుర్ఆన్ షరీఫ్ గ్రంథము తన మహోన్నతులను వివేకాలను సత్యతలను మరియు తన సమోయోచిత సంభాషణలు, విజ్ఞాన మార్గ దర్శకాలు మరియు తన ఆధ్యాత్మిక కాంతులను గూర్చి తానే స్వయముగా ప్రకటించింది. మరియు ఆయా సుగుణాలలో దానికి సాటి మేటి లేదని స్వయముగా నిరూపించింది. దీని సుగుణాలను మరియు అద్భుతాలను కేవలం ముసల్మానులు మాత్రమే కనుగొనలేదు. దాని అద్భుతాలను తానే స్వయముగా ప్రకటిస్తున్నది. మరియు తనకు సాటి మేటి లేదన్నది విశ్వమంతటికి సాటి చెప్పుచున్నది. అంతేగాకా హల్ మిన్ మహారిజ్ అని గట్టిగా ఢంకా మ్రోగించుచున్నది. మరియు ఎవరైనా దాని సుక్ష్మాంశాలు మరియు సత్యాలు కేవలం రెండు మూడే ఉన్నాయేమోనని ఏ అవివేకి అయినా సందేహించవచ్చు. అందుకే దాని సుక్ష్మాంశాలు, సత్యాలు పూర్తిగా నిండి ఉన్న సముద్రం వలే ఉప్పోంగుతూ ఆకాశ నక్షత్రాల వలె ఎటు చూసిన కనిపిస్తుంది. ” ( బరాహీనే అహ్మదియ్యా భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి1, పుట 662-663) పాద పీఠిక 11).

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖుర్ఆన్పై గల ప్రేమ మనకు వారి అనేక పుస్తకాలలోనే గాకా వారి పద్యాలలోను స్పష్టముగా కనిపిస్తుంది. మరియు ఇటువంటి దృశ్యమే మనకు వారి మాటలలో కనిపిస్తుంది. కావున వారి అలైహిస్సలాం జీవితమంత ఖుర్ఆన్పై ప్రేమ మరియు వైభవాన్ని ఘనతను చాటుటలో గడిచిపోయినదని చెప్పవచ్చు. ఇదే విషయాన్ని వారు అలైహిస్సలాం ఒక చోట ఇలా తెల్పినారు. “ యుక్త వయస్సు తరువాత ఇప్పుడు నేను వృద్ధాప్యంనకు చేరుకున్నాను. నేను ఎప్పుడు ప్రపంచ పనులలో మునిగి పోలేదని కేవలం ధార్మిక పనులలోనే నాకు అమిత ఆసక్తి ఉండేదని సాక్ష్యమిచ్చేవారు నేటికి అనేక మంది ఉన్నారు. నేను ఖుర్ఆన్ గ్రంథము అత్యంత ప్రవిత్రమైనదని మరియు ఆధ్యాత్మిక విజ్ఞాన వివేకాలతో నిండి యున్నదని గమనించాను”. ( సనాతన్ ధర్మ్ రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 474)

ఖుర్ఆన్ కరీం అధ్యాయనము మరియు పరిశీలన వారి అలైహిస్సలాం నైజంలోనే ఉన్నాయి. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పరిస్థితిని గూర్చి ప్రస్తావిస్తూ హ(జత్ షేక్ యాకూబ్ అలి ఇర్ఫాని గారు ఇలా తెల్పినారు. “ వారు (అ) దైవారాధన, దైవ స్మరణ మరియు ఖుర్ఆన్

పారాయణం ఎక్కువగా చేసేవారు. వారికి అటుఇటు తిరుగుతూ పఠించే అలవాటు ఉండేది. వాస్తవం తెలియని అనేక మంది వారి ఈ అలవాటుపై అవహేళన చేసేవారు. ఖుర్ఆన్ పారాయణం నిశిత పరిశీలన మరియు పరిశోధన అలవాటు అధికముగా ఉండేది. ఖాన్ బహాదుర్ మిర్జా సుల్తాన్ అహ్మద్ సాహెబ్ ఇలా తెల్పినారు. వారి (అ) వద్ద ఒక ఖుర్ఆన్ ఉండేది. వారు దానిని పఠించి దానిలో గుర్తులు పెట్టేవారు. వారి కథనమేమిటనగా " నిస్సందేహముగా దానిని సుమారు పదివేల సార్లు అయినా పఠించి ఉంటారని " నా అభిప్రాయం. ఖుర్ఆన్ కరీం పట్ల గల ఈ రకమైన శ్రద్ధ, ఆసక్తి తో వారికి అల్లాహ్ గ్రంథముపై గల ప్రేమాభిమానాలను దానిపై గల మక్కువను తెలియజేస్తుంది. వారి పారాయణం, అధ్యాయనమే వారిలో ఖుర్ఆన్ యొక్క మహోన్నతమైన వైభవాన్ని చాటుటకు ప్రేరేపించినాయి. మరియు వీటి ఫలితముగానే అల్లాహ్ తాలా వారికి ఖుర్ఆన్ విజ్ఞాన సాగరాన్ని అందించినాడు. " (హయాతే అహ్మద్ సంపుటి 1, రెండవ భాగం పుట 172-173)

ఒకసారి ఒక సంఘటన జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పల్లకిలో ఖాదియన్ నుండి బటాలకు వెళ్ళుచున్నారు. పల్లకిలో ఈ ప్రయాణ సమయం సుమారు ఐదు గంటలు. ఖాదియాన్ నుండి బయటికి రాగనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ చిరు ఖుర్ఆన్ షరీఫ్‌ను తీసి సూరహ్ ఫాతిహాను పఠించడం మొదలు పెట్టినారు. ఇలా ఐదు గంటల పాటు ఒకే సూరహ్‌ను చాలా విలీనమై పఠించసాగినారు. (సీరత్ తయ్యబహ్ పుట 11-12, సీరతుల్ మహ్దీ సంపుటి1, భాగం 2, పుట 395).

ఖుర్ఆన్ కరీం యొక్క సద్గుణాలను వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పద్యంలో ఇలా వ్రాసినారు.

" నూరే ఫుర్‌ఖాం హై జో సబ్ నూరోం సే అజ్‌లా నిక్‌లా,
పాక్ హై వో జిస్‌సే యే అన్వార్‌కా దరియా నిక్‌లా,
హఖ్ కి తోహిద్ కా ముర్ఝాహ్ చలా థా పౌదా,
నా గహాం ఘైబ్‌సే ఏ చష్మయే అస్ఫా నిక్‌లా,
యా ఇలాహి తేరా ఫుర్‌ఖాం హై కే ఏక్ ఆలం హై,
జో జరూరీ థా వో సబ్ ఇస్‌మే మోహయ్యా నిక్‌లా."

అనగా అల్లాహ్ అంతిమ గ్రంథము ఖుర్ఆన్ యొక్క కాంతి ఇతర అన్ని కాంతుల కంటే ప్రత్యేకమైనదిగా కనిపిస్తున్నది. ఈ కాంతుల నది వెలువడిన వారు పావనులు, పవిత్రులు. సత్య మార్గము నిజదైవ కాంతి నశించిపోయే కాలం ఆసన్నమైనప్పుడు అనుకోకుండానే రహస్య ప్రాంతము నుండి ఈ పరిశుద్ధ చెలిమ ప్రారంభమైంది. ఓ నా దైవమా! నీ గ్రంథమే ఒక విశ్వము వంటింది. మానవునికి అవసరమైన విషయాలన్ని అందులో ఇముడింప జేయబడ్డాయి.

వారు (అ) కి ఖుర్ఆన్ తో ఎంతగా ప్రేమాభిమానలు ఉండే వనగా ఖుర్ఆన్ పారాయణంతోనే వారి తల నొప్పి తగ్గిపోయేది. కావున సీరతుల్ మహ్దీలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా పేర్కొన్నారు. " నాతో డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ గారు ఇలా అన్నారు. వారు హుస్సేన్ అనే రోమ్ రాయభారి ఖాదియాన్ వచ్చిన రోజు మఘ్‌రిబ్ నమాజ్ తరువాత హుజూర్ (అ) మస్జిద్ ముబారక్‌లోని మెంబర్ (ఇమాం మిద్దే)పై ఆసీనులై ఉన్నారు. ఇంతలోనే వారికి తలనొప్పి మొదలైనది. అప్పుడు వారు ఆ మిద్దే నుండి క్రిందికి దిగి నేలపై తలవాల్చు కున్నారు. కొందరు హుజూర్ గారి పవిత్ర శరీరానికి మర్దన చేయుచుండిరి. కాని హుజూర్ (అ) అందరిని వారించిరి. అనేక మంది స్నేహితులు అక్కడి నుండి వెళ్ళిపోయాక వారు (అ) మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ సియాల్‌కోట్ ను ఖుర్ఆన్ చదువి వినిపించమన్నారు. మౌల్వీ గారు చాలా సేపు వరకు మధుర స్వరంతో పఠించిరి. అప్పుడు వారి(అ) తల నొప్పి దూరమైపోయినది. "(సీరతుల్ మహ్దీ సంపుటి1, పుట 439)

ఖుర్ఆన్ పారాయాణం మధుర స్వరంతో ఎప్పుడు విన్నా హుజూర్ (అ) కన్నుల నుండి కన్నీరు కారుతుండేది. వారి (అ) ప్రత్యేక అనుచరులు, గొప్ప సహచరులు, బదర్ వార పత్రిక మాజి ఎడిటర్ మరియు అమెరికా ప్రథమ ముబల్లిఘ్ అయిన హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖుర్ఆన్ ప్రేమాభిమానలకు ప్రత్యక్ష సాక్షి . కనుక వారు ఇలా తెల్పుచున్నారు.

"ఒకసారి వారు (అ) యువకులతో విహారానికి వెళ్ళుచున్నారు. ఆ రోజుల్లోనే హాజీపూర్ వాసి అయిన హాజి హబీబుర్రహ్మాన్ గారి అల్లుడు ఖాదియాన్ వచ్చెను. వారు (అ) ఖుర్ఆన్ షరీఫ్‌ను చాలా మధురముగా పఠిస్తారని ఒకరు హుజూర్ (అ) నకు తెల్పిరి. హజ్రత్ గారు దారిలో ఒకవైపు నిలబడి కొంత ఖుర్ఆన్ పఠణమును వినిపించమని అన్నారు. అప్పుడు వారు ఖుర్ఆన్ వినిపించారు. అప్పుడు వారి (అ) కన్నులలో కన్నీరు రావడంను నేను గమనించినాను. అయితే హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం గారిని అమితముగా ప్రేమించినప్పటికి వారు మరణించినప్పుడు కూడ హుజూర్ (అ) దు:ఖించలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా తక్కువగా దు:ఖించేవారనుటలో సందేహం లేదు. మరియు వారికి చాలా నిగ్రహం ఉండేది. అయితే ఎప్పుడైనా వారు (అ) రోధిస్తే కేవలం వారి కన్నులు కనీటి మాత్రమే నిండిపోయేవి తప్ప అంతకు మించి ఏడువడం ఎప్పుడు చూడలేదు." (సీరతుల్ మహ్దీ సంపుటి 1, పుట 393-394)

ఖుర్ఆన్‌పై ప్రేమాభిమానలపై వారి (అ) దాని సేవ చేయాలనే ఆకాంక్షకూడ చాలా మెండుగా ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకవైపు తమజీవితాంతం ఖుర్ఆన్‌ను ప్రేమిస్తూ దానిపై నడుచుకుంటూనే మరోవైపు అనిర్వచనీయమైన సాటిలేని ఖుర్ఆన్ సేవలందిచారు. అందువలనే వారిని విశ్వసించేవారిని కూడ ఖుర్ఆన్ సేవ చేయాలని ఉపదేశించేవారు. వారిలో ఆ స్ఫూర్తిని నింపాలని వారు నిత్యం కృషి చేసేవారు. ఇదే విషయాన్ని వారు తమ యొక్క ఫార్సీ పద్యములో ఇలా తెల్పుచున్నారు.

" ఏ బె ఖబర్ బ ఖిద్మత్ ఖుర్ఆన్ ఖమర్ బ బంద్,
జాం పేష్తర్ బ బాంగ్ బర్ ఆం యద్ ఫలాం నుమా నింద్."

అనగా ఓ అజ్ఞాని! ఫలాన వ్యక్తి ఇప్పుడు ఈ ప్రపంచములో లేడనే వార్తను వినక ముందే ఖుర్ఆన్ సేవకై సిద్ధముకండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తమను విశ్వసించేవారు ఖుర్ఆన్ సేవ చేసేవారు కావాలని ఎవరిని ప్రేమించనంతగా ఖుర్ఆన్‌ను ప్రేమించాలని ఆకాంక్షించేవారు. మరియు అందుకు సంబంధించిన పద్ధతులను ఆచరించి చూపినారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కంటే ముందు ఇస్లాం సమాజంలో అనేక మంది ఖుర్ఆన్ ప్రేమికులు ఖుర్ఆన్‌కు వివరణలు వ్రాయువారు జన్మించినప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంటి ఖుర్ఆన్ ప్రేమికులు ఎవరు ఉండరు. ఖుర్ఆన్ కరీం ఉపకారాలు గొప్పతనాన్ని స్వయముగా అల్లాహ్ తాలాయే వారి (అ)కి నేర్పినారు. మరియు సత్య రహస్యాలను విజ్ఞానాలను వారికి అందించినాడు.

వారు (అ) తమ రచనల్లోను, ఉపన్యాసములోను తనకు దైవ ప్రసాదిత ఖుర్ఆన్ పరిజ్ఞానము ఉన్నదని అనేక సార్లు ఇస్లాం పండితులకు తెల్పి, అదే నా సత్యానికి నిదర్శనమని తెల్పినారు. కావున హుజూర్ (అ) ఒకచోట అల్లాహ్ ప్రసాదించిన నాలుగు నిదర్శనాలను గూర్చి ప్రస్తావిస్తూ ఇలా తెల్పినారు.

1. నాకు ఖుర్ఆన్ షరీఫ్ చమత్కార చాయ రూపంలో అరబి అద్భుత నైపుణ్యపు చిహ్నాము లభించినది. దీనికి పోటి ఎవరు లేరు.

2. ఖుర్ఆన్ కరీం యొక్క సత్యకాంతులను వివరించే చిహ్నాము నాకు ఇవ్వబడింది. ఇందులో నాకు పోటిగా ఎవరు నిల్వలేరు. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి13, పుట 496)

వారు (అ) ఫాతిహ్ సూరకు రాసిన వివరణలను గత 14 వందల సంవత్సరాలలో వారు అందులో వ్రాసిన నూతన సత్యాలను వివరించిన ఆంశాలను ఎవరు వివరించలేదు. ఈ విషయమును గూర్చి హుజూర్ (అ) 1900 సంవత్సరములో జులైలో పీర్ మెహర్ అలీ షా గోలిడ్వీ గారికి విసిరిని సవాలును ఇక్కడ తెలుపడం మంచిదని నేను భావిస్తున్నాను. ఆ చాలెంజ్‌లో భాగంగా వారు (అ) ఇలా సూచించిరి. లాహోర్‌లో ఒక

సమావేశాన్ని నిర్వహించి చిట్టిలా ద్వారా ఏవైన నలువై ఖుర్ఆన్ సూక్తులను ఎంపిక చేసుకొని వాటిని నవ సత్యాలను విశిష్టతలను స్వచ్ఛమైన మరియు స్పష్టమైన అరబి భాషలో ఏడు గంటలలోనే వ్రాయాలి. వారు ఈ రకమైన పోటీని స్వీకరించ కుండానే, ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే లాహోర్‌కు వచ్చేసి సంవాదనలు జరుగుతాయని ప్రకటించినారు. అంతేగాకా సవాలు విసిరిన వారు లాహోర్‌కు రాలేదని తిరిగి వెళ్ళిపోయి అనవసరపు ప్రచారం చేసినారు.

హుజూర్ (అ) పీర్ సాహెబ్ గారి మోసాన్ని మరియు పోటీ నుండి పారిపోయిన అంశాలను వివరిస్తూ ఇంట్లో కూర్చునే వివరణాత్మక నోట్స్ రాసేందుకై పోటీకి ఆహ్వానించినారు. మరియు డిసెంబర్ 15, 1900 సంవత్సరం నుండి 70 రోజులలో స్వచ్ఛమైన అరబి భాషలో సూరహ్ ఫాతిహాకు వివరణ వ్రాయాలని అందుకై అరబ్‌యేతర మరియు అరబ్ పండితుల సహాయమును సైతం తీసుకోవచ్చునని తెల్పినారు.

పోటిగా వివరణ వ్రాసిన తరువాత దానిని ముగ్గురు ప్రఖ్యాత అరబ్ సాహిత్యవేత్తలు వారి వివరణ సంపూర్ణ స్వచ్ఛం, మరియు స్పష్టమైన సకల విశిష్టతలను కలిగి ఉందంటే నేనువారికి 500 రూపాయలు బహుమానముగా ఇవ్వడంతోపాటు నా పుస్తకాలన్నింటిని కాల్చివేసి వారి బైఅత్ చేస్తాను. అదే ఫలితము మరోలా ఉంటే అనగా 70 రోజులలో ఏమి వ్రాయలేక పోతే నాకు బైఅత్ తీసుకోవలసిన అవసరం కూడ లేదు. మరియు వారి నుండి ఎటువంటి నష్టపరిహారమును ఆశించను. అయితే వారు పీర్ అయ్యి ఉండి కూడ నిస్సుగ్గుగా అబద్ధము ఆడినాడని మాత్రమే నిరూపిస్తాను.

ఈ ప్రకటణతో అల్లాహ్ తాలా దయ ప్రత్యేక సహాయముతో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఫిబ్రవరి 23, 1901కు " ఏజాజుల్ మసీహ్ " పేరుతో స్వచ్ఛమైన స్పష్టమైన అరబి భాషలో సూరహ్ ఫాతిహా వివరణను ప్రచురించినారు. కాని పీర్ మెహర్ అలి షా ఇంట్లో ఉండి కూడ పోటిగా వివరణ వ్రాయలేక పోయారు. ఇలా వారు తమ పరాజయాన్ని అజ్ఞానాన్ని మరియు అసత్యాన్ని అంగీకరించినారు.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తమ దైవ ప్రసాదిత ఖుర్ఆన్ విజ్ఞానాన్ని తమ సత్య చిహ్నముగా ఇస్లాం పండితుల ముందు ఉంచినారు. దీనికి ఉదాహరణ వారి పుస్తకము అంజామే ఆథమ్ లో ఇలా గలదు.

" వ్యతిరేకులు కూడ నాకు పోటిగా ఏదైనా ఖుర్ఆన్ సూక్తికి వివరణ వ్రాయండి, ఒక చోట ముఖాముఖిగా కూర్చొని చిట్టిలతో ఖుర్ఆన్ యొక్క మొదటి ఏడు సూక్తులకు వివరణ వ్రాస్తాను. మరియు నా వ్యతిరేకులు కూడ వ్రాయాలి. ఒకవేళ నా వివరణ అన్ని విధాలుగా నా వ్యతిరేకులపై ఉన్నతముగా లేకపోతే నేను అసత్యవంతుడిని ." ( అనుబంధము అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 304).

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా ఖుర్ఆన్ విజ్ఞాన నిధిని అందించినాడు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఖుర్ఆన్ యొక్క వాస్తవ రూపాన్ని ప్రపంచానికి తెల్పిన విధానం ప్రశంసనీయం. ఇదే విషయాన్ని మిత్రులేగాక శత్రువులు సైతం అంగీకరించినారు. వాస్తవమేమనగా మసీహ్ మౌఊద్ గురించి వారు ఖుర్ఆన్‌ను (విశ్వాసాన్ని ) కృతికా నక్షత్రము నుండి భూమిపైకి తీసుకవస్తారని హదీస్‌లలో ఉన్న దృశ్యాలను ప్రపంచము వారి ద్వారా చూసింది.

సర్వ మానవాళి ఆ బోధనలను అనుసరించాలని దానిని అమితముగా ప్రేమించాలని, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు పదే పదే ఉపదేశించారు. కిష్తిహ్ నూహ్ పుస్తకములో వారు ఇలా తెల్పుచున్నారు. "మీరు జాగ్రత వహించండి!. అల్లాహ్ బోధనలకు మరియు ఖుర్ఆన్ ఆదేశాలను వ్యతిరేకముగా ఒక్క అడుగైన వేయకుము. వాస్తవ పరిపూర్ణ ముక్తి మార్గాలన్నింటిని పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే చూపింది. కనుక మీరు ఖుర్ఆన్ కరీంను భక్తి శ్రద్ధలతో చదువండి. ఖుర్ఆన్ ఆదేశాల నుండి ఎవరైనా ఏ ఒక్క ఆదేశమునైన విడిచిపెడితే వారు మోక్ష మార్గాన్ని స్వయముగా తన హస్తాలతో మూసినవాడవుతాడని ఖచ్చితముగా తెల్పుచున్నాను. మీరు మరెవ్వరిని ప్రేమించనంతగా ఖుర్ఆన్‌ను ప్రేమించండి. అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి ఇలా తెల్పినాడు. అల్ ఖైర్ కుల్లుహు ఫిల్ ఖుర్ఆన్. అనగా సకల శుభములన్నియు ఖుర్ఆన్ గ్రంథములోనే ఉన్నాయి. ఇదే సత్యము. ఈ గ్రంథానికి తప్ప మరొక గ్రంథానికి ప్రాముఖ్యతనిచ్చే వారిపై విచారం. మీ సమస్త మేలు, మోక్ష మార్గం ఖుర్ఆన్‌లోనే ఉన్నది. ఖుర్ఆన్‌లో మీకు అవసరం గల ప్రతి ధార్మిక అంశం గలదు. ప్రళయ దినము నాడు మీ విశ్వాసాన్ని ధృవీకరించునది మరియు నిరాకరించునది కూడ ఈ ఖుర్ఆన్ గ్రంథమే. అల్లాహ్ తాలా మీకు ఖుర్ఆన్ కరీం వంటి గొప్ప గ్రంథాన్ని ప్రసాదించి మీకు ఎంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన ఈ గ్రంథము క్రైస్తవులకు ఇచ్చి ఉంటే వారు సర్వనాశనం అయ్యేవారు కాదు. మీకు ప్రసాదించబడిన ఈ వరము, మార్గదర్శకము యూదులకు తౌరాత్‌కు బదులు ప్రసాదించబడినచో వారిలో కొన్ని వర్గాలు ప్రళయదినాన్ని తిరస్కరించి ఉండేవికావు. కావున మీకు ఇవ్వబడిన ఈ బహుమానాన్ని గౌరవించండి. ఇది చాలా ప్రియమైనది మరియు ఇదే గొప్ప సంపత్తి. పవిత్ర ఖుర్ఆన్ కరీం ఈ ప్రపంచానికి రాకపోయినచో ప్రపంచం ఒక కుళ్ళిన మాంసం వలే అపరిశుభ్రముగా ఉండేది. ఖుర్ఆన్ కరీం ముందు ఏ మార్గదర్శక సూత్రాలు పనికి రావు. "(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 26-27).

ఇదే గాకా హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు అమితమైన ప్రేమను కూడ మనము చూడవచ్చును. ప్రవక్త (స) ను ప్రేమించడం వారి ఆత్మకు ప్రశాంతతనిస్తుంది. ఇందులో నిత్యం మునిగి ఉండేవారు. వారి జీవిత ప్రతి క్షణం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలోనే గడిచింది. ప్రవక్త (స) ను ప్రేమిచండంలో వారి (అ)కి ఎవరు సాటి రారు, లేరు. ఇదే విషయాన్ని వారు ఒక పద్యములో ఇట్లు తెల్పినారు.

బ దజ్ ఖుదా బ ఇష్క్ ముహమ్మద్ ముఖమ్మరమ్,
గర్ కుఫ్రు ఈం బవద్‌ఈ బ ఖుదా సఖ్త్ కాఫిరమ్.

అనగా అల్లాహ్ తాలా తర్వాత నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనే అధికముగా ప్రేమిస్తున్నాను. ఇలా ప్రవక్తను ప్రేమించడం ఒకవేళ అవిశ్వాసమైనచో అల్లాహ్ ప్రమాణం ! నేనే అందరి కన్న పెద్ద అవిశ్వాసిని.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ప్రేమించినట్లుగా ప్రపంచములో ఏ మానవుడు మరొక వ్యక్తిని ప్రేమించలేదు. ఈ సత్యప్రేమియే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమితముగా ప్రేమించినాడు. ఎందుకంటే ప్రవక్త (స) ను ప్రేమించకుండా దైవ ప్రసన్నత మరియు మోక్షము లభించదని వారు (అ) మనస్పూర్తిగా నమ్మేవారు. నమ్మడమే గాకా స్వానుభవంతోఈ విషయాన్ని తెలుసుకున్నారు. అంతేగాదు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ ప్రతిరూపమని , పరిపూర్ణ మానవుడని, గొప్పతనం, వైభవములోనూ, ధైర్యంలోనూ, విజ్ఞానంలోనూ ఆ దైవ ప్రేమికునికి సాటిగాని , సమానులుగాని ఎవరు లేరని స్వయముగా తెలుసుకున్నారు.

......................

అనగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాల్లోను, ఔనత్యాల్లోనూ, సర్వ మానవాళి కంటే ఉన్నత శిఖరంలో ఉన్నారు. ప్రవక్త (స) వైభవము, ప్రకాశములో మరియు సౌందర్యములో, మహోన్నత వజ్ర, వైఢూర్యాల కంటే ఉత్తమమైంది. అంతేగాదు. సర్వమానవాళికి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన మేలు మరే ఇతర ప్రవక్త చేయలేదని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బలంగా నమ్మేవారు.

"నిజమైన ప్రేమికుని లక్షణం ఏమిటంటే ప్రేమికుడు ఎల్లప్పుడు తన ప్రేమికుని స్మరణలోనే మునిగి ఉంటాడు. ప్రవక్త (స) వైభవం గురించి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు తెల్పిన విషయాలతో వారి (అ) పవిత్ర హృదయ ఫలకం ప్రవక్త (స) ప్రేమలో ఎంతగా లీనమయ్యారంటే ఆ ప్రేమికునిపై దురూద్, సలామ్ పంపడమే

వారి రాత్రింబవళ్ళు పనిగా ఉండేది. "

( సీరతుల్ మహ్ది భాగం 4, పుట 156)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దురూద్ షరీఫ్ శుభములను గురించి తమ స్వీయానుభవాలను తెల్పుచూ ఇట్లు వ్రాసిరి.: " ఒక రాత్రి నేను అత్యధికముగా దురూద్ షరీఫ్‌ను పఠించాను. ఆదే రాత్రి నేను మహోన్నతమైన కాంతి కిరణాల రూపంలో ప్రవక్త (స)ను నా ఇంటిలోకి తీసుకవస్తున్నారు. అంతేగాకా నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై పంపిన దురూద్ శుభాల ఫలితమే ఇది అని అనడాన్ని నేను విన్నాను. " ( బరాహీనే అహ్మదియ్య , రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 598)

ఒక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఇంటి ప్రక్కన ఉన్నటువంటి మస్జిద్ ముబారక్‌లో అటు ఇటు పచార్లు చేస్తూ ఏవో పదాలను నోటిలోనే ఉచ్చరిస్తూ కన్నీరు కార్చుచుండిరి. ఆ సమయంలో వారి ఒక ప్రాణ మిత్రుడు బయటి నుండి లోనికి వెళ్లి శ్రద్దగా వాటిని వినుటకు ప్రయత్నించగా వారు (అ) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క అనుచరుడైన హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ ప్రవక్త (స) మరణించిన సమయంలో పాడిన పద్యమును నోటిలోనే పాడుతూ కన్నీరు పెట్టుకోసాగిరి. ఆ పద్యము ఇలా గలదు.

కున్త స్సవాది లినాజిరి ఫ అమియ అలైక న్నాజిరు.

మన్‌షాఅ బ అదక ఫల్ యముత్ ఫఅలైక కున్త ఉహాజిరు.

అనగా ఓ అల్లాహ్ ప్రవక్తా! నీవే నా కనుపాపవు. నేడు నీ మరణం వలన అది గ్రుడ్డిదైపోయినది. ఇక నీవు మరణించిన తరువాత ఎవరే ఏమైపోయినా సరే నాకు మాత్రం నీ మరణ భయమే ఉండేది. అది కాస్త జరిగిపోయినది.

ఉల్లేఖించేవారు ఇట్లనిరి. మస్జిద్‌లో హత్రజ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక్కరే అటు ఇటూ పచార్లు చేస్తూ ఈ విధముగా దు:ఖించడాన్ని చూసి భయపడిపోయి నేను వారిని ఈ విధముగా అడిగాను. హజ్రత్ అసలు విషయమేమిటి?. మీకు ఏదైనా కష్టం వచ్చినదా?. అప్పుడు హుజూర్ (అ) ఇట్లు సమాధానమిచ్చిరి. ఇప్పుడు నేను హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ (రజి) పద్యమును చదువుచున్నాను. ఈ పద్యము నా నోటి వెంట వచ్చి ఉంటే ఎంత బాగుండేదని బాధపడుతున్నాను."

హత్రజ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై చాలా కఠిన సమయము కూడ వచ్చినది. సకల కష్టాలను వారు చూసినారు. అనేక రకాల ఆపదలను భరించారు. దుర్ఘటణలను చూశారు. వ్యతిరేకుల ద్వారా కఠినాతి కఠినమైన పరిస్థితులు సృష్టించబడ్డాయి. అంతేగాదు. హత్యాయత్నపు వ్యాజ్యాలను కూడ ఎదుర్కొనవలసి వచ్చింది. పిల్లలు, ప్రియులు, స్నేహితులు మరియు అనుచరుల మరణాలను చూసిన వారు కేవలం తన బాధను వ్యక్త పరిచారు గాని ఎనాడు రోధించలేదు. కాని తమ నాయకుని ప్రేమలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణంను తలచుకొని అనాటి ప్రేమ పూర్వక పద్యాన్ని గుర్తుచేసుకొని వారు (అ) కన్నీరు పెట్టుకున్నారు. అంతేగాకా ఆ పద్యము నా నోటి నుండి ఎందుకు రాలేదు? అనే బాధను కూడ వెలిబుచ్చారు. (సీరతు తయ్యిబాహ్ పుట 22-23)

ఈ సంఘటణతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి తమ నాయకుడు, యజమాని అయినా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ఎంతటి ప్రేమాభిమానాలు ఉన్నాయో మనకు అర్థమవుతున్నది. నిస్సందేహముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానంలో ఇంకెవ్వరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు సాటి, పోటి రాలేరని చెప్పవచ్చును.

వారి (అ) రచనల్లోను ప్రవక్త(స)పై గల ప్రేమాభిమానాలే మనకు కనిపిస్తుంటాయి. వారి(అ) నడవడికలోను ప్రవక్త (స) ప్రేమయే ప్రస్పుటమవుతూ దర్శనమిస్తుంది. ఇటువంటి ప్రేమాభిమానాల సంఘటనలు హుజూర్ (అ) జీవితములో మనకు కోకొల్లలుగా కనిపిస్తుంటాయి. వాటిని మనం పరిశీలించినప్పుడు మనిషి ఆశ్చర్య సాగరంలో మునిగిపోతాడు. వారు (అ) ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమై ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఇలా వ్రాసినారు.

జిస్మీ యతీరు ఇలైక మిన్ షౌకిన్ అలా

యా లైత కానత్ ఖువ్వత తైరానీ.

అనగా ఓనా ప్రియనాయకుడా! నా ప్రాణం ఎప్పుడో మీదై పోయింది. ఇప్పుడు నా శరీరం కూడ మీ వైపే ఎగిరి రావాలనే కోరికతో నిండి యున్నది. ఒకవేళ నాలో ఎగిరే శక్తి ఉండి ఉంటే ఎంత బాగుండేది.

అభిమానం అనేది త్యాగం, అర్పితం మరియు స్వాభిమాన రూపంలో వ్యక్త మవుతుంది. కాబట్టి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ లక్షణాలన్నింటితో పరిపూర్ణముగా నిండి యున్నారు. కావున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై క్రైస్తవ పండితుల అసత్య, అపవిత్ర మరియు నిరాధార ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ వారు (అ) ఇలా తెల్పినారు.

" మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై క్రైస్తవ మిష్నరీలు లెక్కకు మించిన నిందలు వేసి తమ అబద్ధాల ద్వారా అత్యధిక ప్రాణకోటిని మార్గ భ్రష్టులను చేసినారు. వారు మన ప్రియతమ ప్రవక్త (స) గొప్పతనాన్ని పరిహసిస్తూ అవహేళన చేయడం వలన మనకు ఎన్నడు కలుగనంత బాధ కల్గింది. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ నా పిల్లలందరిని, పిల్లల పిల్లలందరిని. నా స్నేహితులను, నా సహాయకులను, నా ప్రియులందరిని నా కన్నుల ముందు హత్య చేసినను మరియు నా కాళ్ళు, చేతులు నరికివేసినను, నా కన్ను గ్రుడ్డు పీకి పారేసినను, నా కోరికలన్నింటి నుండి నన్ను దూరం చేసినను, నా సుఖ సంతోషాలన్నింటి నుండి నన్ను దూరం చేసినను వీటన్నింటిని నేను భరించగలను గాని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించినచో నేను మాత్రం భరించలేను. కావున ఓ నా ఆకాశ పరిపాలకుడా! నీవు మాపై దయజూపి నీ సహాయాన్ని అందించి ఈ మహా విపత్తు నుండి మాకు విముక్తిని ప్రసాదించుము."(సీరత్తు తయ్యబహ్ పుట 35-36)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై తనకున్న ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు వ్రాసినారు.

ఓ పేష్వా హమారా, జీస్‌సే హై నూర్ సారా,

నామ్ ఉస్‌కా హై ముహమ్మద్ దిల్ బర్ మెరా యహీ హై,

ఉస్ నూర్ పర్ ఫిదా హుc ఉస్‌కా హి మై హువా హుc.

ఓ హై మై చీజ్ క్యా హుc బస్ ఫైసలా యహీ హై.

అనగా ఈ సంపూర్ణ ధార్మిక జ్ఞానాన్ని , బోధనలను కాంతిని సర్వ మానవాళి కొరకు తీసుకవచ్చిన వారే మా నాయకులు, వారి పేరే ముహమ్మద్ (స).వారు మదిలో నిండి ఉన్నారు. వారు తీసుకవచ్చిన సన్మార్గం, కాంతిలోనే నేను మునిగి పోయి, పూర్తిగా ఆయనకే నేను అంకితమయ్యాను. ఆయన మహోన్నత, వైభవం ముందు నేను ఎంతటి వాడను, నా స్థాయి ఏపాటిది. ఇదే ఆయన ఉన్నత స్థాయి, ఔన్నత్యం గురించి నా తీర్పు.

ఒక మనిషి యొక్క రచనలు ఆయన మనో భావాలు ఉత్తమ ప్రతిరూపంగా ఉంటాయి. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) యొక్క విశ్వాస భరిత అభిమాన సహిత రచనల్లో నుండి కొన్నింటిని ఇక్కడ ఇస్తున్నాను.

" ఆ మహోజ్వలమైన కాంతి మానవునికే ప్రసాదించబడినా, మానవులందిరిలో సర్వోత్తముడైన మానవునికే అది విశేషముగా అనుగ్రహింపబడింది. ఆకాంతి దైవదూతలలో లేదు. నక్షత్రాలలో లేదు. సూర్య చంద్రుల్లోను లేదు. అది భూమి మీద ఉన్న మహా సముద్రాల్లోనూ, నదుల్లోనూ లేదు. అది నవ రత్నాల్లోను, పద్మ రాగాల్లోనూ, ఇంద్రనీలాల్లోనూ మరియు మౌక్తికాల్లోనే వజ్ర వైఢుర్యాల్లోనూలేదు. ఆ కాంతి భూమ్యాకాశపు ఏ పదార్థంలోనూ లేదు. అది పరిపూర్ణ మానవునిలోనే ఉంది. అంటే మానవుల్లో పరిపూర్ణుడు, సర్వోత్తముడు మరియు అత్యున్నతుడు అయినా ఆ మహాశక్తి మా నాయకుడు, యజమాని మరియు నిత్య జీవనపు ప్రదాత అయిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలోనే ఉంది. "

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5,పుట 160)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్పూర్తిగా అనుసరిస్తే మనిషి దైవ ప్రియుడవుతాడని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా వివరించారు:-

" అల్లాహ్ తాలా ఎవరినైనా ప్రేమించాలంటే వారు ఖచ్చితముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్పూర్తిగా ప్రేమించేవారై ఉండాలి. కావున ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్పూర్తిగా అనుసరించి, ప్రేమిస్తే మనిషిని దైవ ప్రియుడ్ని చేస్తుందని నేను స్వయముగా అనుభవించాను. ఈ విధముగా ఆ వ్యక్తి తన సర్వస్వాన్ని త్యాగం చేసి అల్లాహ్ వైపు వస్తాడు. అలాంటి వారి ఇష్టాలు, అకాంక్షలు కేవలం అల్లాహ్‌తోనే ముడిపడి ఉంటాయి. అప్పుడు దైవ ప్రేమాభిమాన కాంతి వారిపై పడి వారికి ఒక పరిపూర్ణ ప్రేమాభిమాన రూపాన్నిచ్చి తన పూర్తి శక్తితో తన వైపు లాక్కుంటుంది. అప్పుడు వారు మనోకాంక్షలపై విజయము సాధిస్తారు. మరియు అటు వంటి వారికి సహాయ సహకారాల్లో అన్ని రకాలుగా అల్లాహ్ తాలా మహాద్భుత కార్యాలు సంకేతాల రూపంలో బహిర్గత మవుతాయి. "

( హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్‌సంపుటి 22, పుట 67)

నిజమైన ప్రేమాభిమానం సువాసన వంటిింది. అది దాచిన దాగదు. ప్రతి వ్యక్తి దాన్ని చూడగల్గుతాడు. మరియు అనుభవించగలుగుతాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పైగల ప్రేమకు అనేక మంది సాక్షులుగా ఉన్నారు. ప్రజలే గాదు దైవదూతలు కూడ ఇదే సాక్ష్యము నిచ్చారు. ఇందుకు తనవారు సాక్షులుగా ఉన్నారు. మరియు పరాయి వారు సైతం అంగీకరించారు. వారు ఇలా తెల్పినారు.

"ఒకసారి దైవవాణి అవతరించినది. దాని అర్థం దేవదూతలు బేదాభిప్రాయంలో ఉన్నారు. అంటే ధర్మ పునర్జీవనానికి దైవాకాంక్ష ఉప్పొంగుతుంది. కాని ఆ సంఘ సంస్కర్త గురించి దైవదూతలు బేధాభిప్రాయంలో ఉన్నారు. ఎవరిని ఎంచుకోవాలో వారికి తెలియడం లేదు. ఇంతలోనే కలలో ఇలా చూసినాను. దేవదూతలు ఒక సంస్కర్తను వెతుకుతున్నారు. వారిలో ఒకరు నా ముందుకు వచ్చి " హజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్" అనగా ఈ వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అత్యధికముగా ప్రేమిస్తున్నాడు అని అనెను. దీని అర్థమేమనగా, ఆ హెూదాకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అమితమైన ప్రేమ చాలా ముఖ్యమైనది. అందుకే ఈ వ్యక్తి అర్హుడు. "(బరాహీనే అహ్మదియ్య, భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 598)

పరాయి వారి సాక్ష్యముగా నేను బాబు ముహమ్మద్ ఉస్మాన్ లక్నోవాసి తెల్పిన విషయాన్ని మీ ముందు ఉంచుతాను. వారు 1918లో ఒకసారి ఖాదియాన్‌కు చేరుకొని అక్కడి ప్రముఖ హిందువులైన లాలా బుడామిల్ లేదా లాలా మలామల్‌ను కలుసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితం ఎలా గడించింది?. వారిని గూర్చి మీ అభిప్రాయమేమిటి?. అని ప్రశ్నించెను. అందుకు వారు "తన ప్రవక్తను ఇంతగా ప్రేమించే మరొక వ్యక్తిని నేటి వరకు మేము ముసల్మానుల్లో చూడలేదు" అని సమాధాన మిచ్చిరి. (సీరతుల్ మహ్ది భాగం3, పుట 19)

అదే విధముగా ప్రముఖ రచయిత, అల్లామా నియాజ్ అహ్మద్ ఖాన్ నియాజ్ ఫతహ్ పూరీ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై గల అభిమానాన్ని అంగీకరిస్తూ ఇలా అన్నారు. " వారే ప్రవక్త (స) గారి నిజమైన అభిమాని". (నిగార్ జులై 1960, ఆధారం, తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పుట 141)

ఉపఖండ ప్రఖ్యాత సాహితివేత్త మిర్జా ఫర్హతుల్లాహ్ బేగ్ గారి సాక్షాన్ని ఇక్కడ ఇస్తున్నాను. వారి కథనం ప్రకారం. " వారి చిన్నాన్న మిర్జా ఇనాయతుల్లాహ్ బేగ్ ఒకసారి వారితో హజ్రత్ మిర్జా గులామ్ అహ్మద్ గారిని కలుసుకొనుటకు ఎప్పుడైనా వెళ్ళినచో వారి కన్నులను తీక్షణముగా చూసిరా అన్నారు. వారు ఇలా వ్రాస్తున్నారు. నేను ఖాదియాన్ వెళ్ళి వారి కన్నులను తీక్షణముగా చూడగా వాటిలో ప్రకాశవంతపు నీరు తిరుగుచున్నట్లుగా అనిపించింది. ఇదే విషయాన్ని నా చిన్నాన్నకు తెలుపగా వారన్నారు. ఫర్హత్ ! చూడూ వీరిని ఎప్పుడు దూషించకుము. వీరు పునీతులు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లలం సత్యప్రేమికులు. మరల వారిలా వ్రాసిరి. నేను నా చిన్నాన్నను ఇది మీకు ఎలా తెలుసునని అడిగినాను. వారన్నారు. ఏ ప్రేమికుడైతే నిత్యం ప్రవక్త (స) ప్రేమలో మునిగి ఉంటాడో వారి కళ్ళలోకి తేజస్సు వస్తుంది. ప్రకాశవంతమైన పొర ఏర్పడుతుంది. " (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పుట 579-580)

ఈ నా వ్యాసాన్ని , హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు సమస్త మానవాళిని అల్లాహ్ వైపు ఆహ్వానించి, ఋజుమార్గాన్ని చూపుతూ ముక్తి మార్గాన్ని చూపిన హక్కులను ప్రవేశపెట్టి ముగిస్తున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు.

" ఈ భూమండలంపై నివసిస్తున్న ఓ ప్రజలారా! మరియు తూర్పు, పశ్చిమాన జీవిస్తున ఓ సర్వ మానవ ఆత్మలారా! పూర్తి విశ్వాసంతో నేను మిమ్ములను ఇటువైపు ఆహ్వానిస్తున్నాను. నేడు భూమిపై కేవలం ఇస్లాం మాత్రమే నిజమైన ధర్మము. ఖుర్ఆన్ కరీం చూపుతున్న దైవం మాత్రమే నిజమైన దైవం. మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిత్య ఆధ్యాత్మిక జీవనం, మహాద్భుతమైన మరియు పరిశుద్ధ సింహాసనాన్ని అధిష్టించే ప్రవక్త!. (అంతేగాదు) వారి (స) ఆధ్యాత్మిక జీవితం పవిత్ర వైభవంలోనూ మరియు వారి (స) ని అనుసరించడం, అభిమానించడం వలనే దైవదూతలు మరియు దైవవాణి అవతరణ వంటి ఆకాశ నిదర్శనాలను కరుణగా పొందుతామనే ఆధారం మాకు లభించింది. "

(తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 141).

అల్లాహ్ యొక్క ఈ నిజమైన ప్రేమికుని జీవితంలో ఇటువంటివి అనేకం ఉన్నప్పటికి ఈ మూడు మహెూన్నత అంశాలను అధ్యాయనం చేయటం ద్వారా వారి (అ) ప్రేమాభిమానాలను, వ్యాకులతను అర్థం చేసుకోవచ్చును. ఆ ప్రేమాభిమానాలను సరిగా అంచనా వేయలేకపోవచ్చును గాని మన ఆలోచన , ఆధ్యాత్మిక ప్రకారం, ఒక స్థాయి వరకైనా వెళ్ళవచ్చు. ఫలితముగా మన ఆధ్యాత్మికతలోను అభివృద్ధి జరిగి మనము అటువంటి ఉన్నత స్థాయిని మనలో పెంపొందించుకోగలము. అల్లాహ్ తాలా మనకు ఆ సదావకాశాన్ని అందించుగాకా!. మరియు మనము మన వారసులు వారి(అ) తో ఎల్లప్పుడు పెనవేసుకొని ఉండే సౌభాగ్యాన్ని కల్పించుగాకా!. (ఆమీన్).

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**124వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**షేఖ్ సయీద్ అహ్మద్, సదర్ జమాఅత్**
**కాసర్లపహాడ్, సూర్యాపేట్, (తెలంగాణ).**

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**124వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**ముహమ్మద్ యాకూబ్ బి, భర్త రంజాన్ సాబ్.**
**తిమ్మాపురం, సూర్యాపేట్, (తెలంగాణ).**

# " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విరోధుల భయంకర మరణం "

వ్యాస కర్త: హిదాయతుల్లాహ్ మండాషి, మురబ్బి సిల్‌సిలా, నజారత్ నషర్ వ ఇషాఅత్, ఖాదియాన్.
అనువాదకులు : షబ్బీర్ అహ్మద్ యాకూబ్, ముబల్లిఘ్ ఇంచార్జ్, ఖమ్మం & నల్గొండ)

భూమిపై దైవ ప్రవక్తలు అవతరించినప్పుడు ప్రపంచ వాసులు వారిని వ్యతిరేకించినారు, తిరస్కరించినారు. దైవ మార్గములో ఆది నుండి కొనసాగుతున్న ఒక పద్ధతి, అలాంటి సందర్భాలలో అల్లాహ్ తాలా దైవ ప్రవక్తలకు సహాయాన్ని అందించి వ్యతిరేకులను నాశనం చేసినేను ఉన్నానని తన ఉనికిని చాటుకుంటాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కాలంలో దైవ సందేశహరుని రూపంలో అవతరించారు. తమరికి పూర్వం వచ్చిన సందేశహరుల వలే తమలో కూడ రెండు ప్రత్యేక లక్షణాలు ఉండేవి. ఒకటి అల్లాహ్ తో గొప్ప ధ్యానము, రెండవది దైవ దాసులతో అపార ప్రేమను కల్గి ఉండేవారు.

మానవ జాతి పట్ల తమరికి గల ప్రేమను తమరు ఇలా వ్యక్త పరుస్తున్నారు.

" నేను చాలా వినయ విధేయతలతో ముస్లిం, క్రైస్తవ మరియు హిందు ధర్మ పండితులకు ఈ ప్రకటన ద్వారా తెలుపునదేమనగా, సాంఘీకపరమైన, విశ్వాసపరమైన లోపాలను సవరించుటకు ప్రపంచములో అవతరించబడినాను. నేను హజ్రత్ ఈసా (అ)ను పోలి ఉన్నాను. అందుచే నేను మసీహ్ మౌవూద్ అని పిలువ బడుదును. నేను అసాధారణ చిహ్నముల ద్వారా పవిత్ర బోధనల ద్వారా ప్రపంచములో సత్యాన్ని విస్తరింపజేయుటకు అజ్ఞాపించబడినాను. ధర్మం కొరకు ఖడ్గము నుపయోగించుటకు మరియు మానవులను హతమార్చుటను నేను వ్యతిరేకిస్తాను,ముస్లింల నుండి ఇలాంటి తప్పిదాలను దూరం చేసి స్వచ్ఛమైన నైతికత న్యాయము సహనము వైపు వారిని ఆహ్వానించుటకు నేను ప్రయత్నింతును. నేను సమస్త ముస్లింలతో, క్రైస్తవులతో, ఆర్యులతో తెల్పునదేమనగా ప్రపంచములో నాకు శత్రువులెవరు లేరు. మానవాళిని నేను దయగల తల్లి వలే , అంతకంటే ఎక్కువగా ప్రేమిస్తాను. నేను కేవలం సత్యాన్ని నాశనం చేయు తప్పుడు నమ్మకాలను వ్యతిరేకిస్తాను. మానవ సానుభూతి నా బాధ్యత. అసత్యం, విగ్రహారాధన, క్రూరత్వం, చెడు కార్యం, అన్యాయం మరియు అసాంఘీక కార్యాలను వ్యతిరేకించుట నా నియమము. " (అర్బయీన్ భాగం 1, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 343)

తమరు (అ) హెచ్చరిస్తూ ఇలా ఉపదేశించారు. " నేను నీవెంట ఉన్నాను, నా ఆకాశ సైన్యం నీ వెంట గలదని ప్రతి రాత్రి ( అల్లాహ్ తాలా ) నాకు ధైర్యాన్నిస్తుంటాడు. సత్యవంతులు మరణించిన తరువాత అల్లాహ్‌ను చూస్తారు. అల్లాహ్ ప్రమాణముగా నేను ఇప్పుడు కూడ అతనిని చూస్తున్నాను. ప్రపంచము నన్ను గుర్తించదు. కాని నన్ను పంపినవాడు తప్పక నన్ను గుర్తించును. వారు పొరపడుతున్నారు, దురదృష్టవంతులు నా నాశనాన్ని కోరుకుంటున్నారు. నిజమైన యజమాని నాటిన వృక్షాన్ని నేను. నన్ను నాశనం చేయదలచినవాడు ఖారూన్, యహూద, ఇస్కర్ యూతి మరియు అబూజహల్‌గా మారును. " (తోహఫ గోలడ్వియా అనుబంధము, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 49)

గుర్తుంచుకోదగిన విషయమేమనగా, అవతార పరుషులను వ్యతిరేకించిన వారు, వారిని పరిహసించిన వారు ఇతరులకు గుణపాఠం కల్గించు విధముగా మరణాన్ని పొందినారు. ఏ ధర్మ చరిత్రను చదివినా ఇలాంటి ఉదాహరణలు లభించును. రామాయణం చూసినట్లయితే అందులో రామునికి వ్యతిరేకముగా రావణుడు నిలబడినాడు. అధికార బలం, సైన్య బలం వున్నా కూడ నాశనం అయినాడు. భయంకర మరణాన్ని చవిచూశాడు. హజ్రత్ మూసాకు వ్యతిరేకముగా ఫిర్‌ఔన్ మరియు అతని సైన్యం నిలబడింది. కాని అల్లాహ్ కోరిక మేరకు వారు హతమార్చబడినారు.

ఇలాంటి దైవిక పరంపర అనుసారముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జీవితమును పరిశీలించిచో తమరికి లభించు విజయాలతో పాటు తమరి వ్యతిరేకుల భయంకర జీవిత ఘటనలు మనకు కోకొల్లాలుగా కనిపిస్తాయి. తమరిని వ్యతిరేకించిన మొదటి వ్యక్తి అహ్‌లే హదీస్ ఫిర్కా నాయకుడు, తమరి బాల్య పరిచయస్తుడు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచన బరాహీనే అహ్మదియ్య ప్రచురణ సమయంలో ఈయన గొప్ప సమీక్ష వ్రాసారు. తమరి సాటిలేని సేవలను కొనియాడారు. కాని తమరు (అ) మసీహ్ మౌవూద్‌గా ప్రకటణ చేసిన తరువాత అతడు జమాఅత్‌ను నామరూపం లేకుండా చేయుటకు శత విధాల ప్రయత్నించాడు. నేనే అతనికి కీర్తి ప్రసాదించాను. నేనే అతన్ని అపకీర్తి పాలు చేస్తానని ప్రకటించాడు. తుదకు తమరికి వ్యతిరేకముగా " కుఫర్" అవిశ్వా తీర్మాణము సిద్ధము చేసి భారతదేశ ప్రముఖ ధార్మిక పండితులు మౌల్వీ నజీర్ హుస్సేన్ దహ్‌ల్వీతో ధృవీకరణ సంతకం చేయించాడు. అంతేగాకా భారతదేశ నలుమూలలలో ప్రయాణం చేసి దాదాపు రెండు వందల మంది ధార్మిక పండితులతో సాక్ష్యాలు సేకరించి పత్రికలో ప్రచురించాడు. దీని ఫలితముగా యావత్ భారతదేశంలో తమరి (అ) కి వ్యతిరేకముగా ప్రత్యర్ధుల అగ్ని జ్వాలలు కమ్ముకున్నాయి. ఇది సాధారణ తీర్మాణము కాదు. దీని వలన వారి వ్యతిరేకత అధికమయ్యింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా ఉపదేశించారు.

" ఈ దుర్మార్గుడు ఇస్లాం చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధముగా కలహము సృష్టించాడు. ఆ అవిశ్వాస తీర్మానముపై మసక భావాలు కలిగిన నజీర్ హుస్సేన్‌తో ముద్ర వేయించాడు. కొన్ని వేల మంది ముస్లింలను అవిశ్వాసులని, నరకవాసులని నిర్ణయించాడు. వీరు అవిశ్వాసంలో క్రైస్తవులను మించినవారని ఎన్నో సాక్ష్యాలను సేకరించాడు. అన్ని బంధుత్వాలు విచ్ఛిన్నం అయినాయి. అన్నదమ్ములు, తండ్రి కొడుకులు విడిపోయారు. ఎంత భయంకర సంక్షోభము ఏర్పడినదంటే దీని వలన నేటి వరకు ఎందరో దైవ సత్యదాసులు, ఇస్లాం ధర్మ పండితులు, దైవభీతి గలవారు అవిశ్వాసులుగా, నరకవాసులుగా పరిగణించ బడుచున్నారు."

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను అసత్యవాదని, దజ్జాల్ అని తన పత్రిక ఇషాతు సున్నలో ప్రతిరోజు వ్రాసేవాడు. తమరి(అ) కి నష్టము చేకూర్చుటకు ఎంతటి చెడు మార్గాన్నైన అవలంబించేవాడు. కొంత కాలం తరువాత ఒక క్రైస్తవ ఫాదరి డా॥ హన్రి మార్టన్ క్లర్క్ తమరి (అ) పై హత్యా ప్రయత్నం క్రింద అసత్య వ్యాజ్యము మోపినప్పుడు ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తమరి(అ) కి వ్యతిరేకముగా సాక్ష్యము ఇచ్చుటకు కోర్టుకు వచ్చాడు. క్రైస్తవుల అసత్య ఆరోపణలను బలపరుస్తూ సాక్ష్యమిచ్చాడు. కాని కోర్టు ఈ సాక్ష్యాన్ని సొంత కక్ష సాధింపు చర్యగా భావించి కొట్టివేసింది.

అదే విధముగా ఒక పోలీస్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ముహమ్మద్

బక్ష్ తమరి(అ)పై వేసిన వ్యాజ్యములో ఆజ్యము పోయుటకు ముహమ్మద్ హుస్సేన్ అక్కడికి చేరుకున్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన వ్యతిరేకులనుద్దేశించి కొంత కఠిన పదజాలంతో వ్రాసిన కొన్ని రచనలను కోర్టు ముందు ప్రవేశపెట్టి ఇలాంటి రచనలు చేసే వ్యక్తి ప్రజా శాంతికి ఎంతటి భంగం కల్గిస్తాడో చూడండని ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ కోర్టును ప్రశ్నించాడు. దైవ నిర్ణయం ప్రకారం అతడు ఇక్కడ కూడ తన ప్రణాళికలో విఫలమయ్యాడు. కోర్టు అతని ఆరోపణల పట్ల చర్య తీసుకునే బదులు అతడు మసీహ్ మౌవూద్ (అ) కు వ్యతిరేకంగా సంస్కార రహితమైన రచనలు తన పత్రికా ఇషాతు సున్నాలో చేసినందు వలన కఠినంగా మందలించబడినాడు. ప్రేక్షకునిగా అక్కడికి వచ్చిన అతనిని ఇక మీదట నీవు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నుద్దేశించి ఎలాంటి అనుచిత మాటలు వ్రాయకూడదని కఠినంగా హెచ్చరించి సంతకం తీసుకోవడం జరిగింది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దైవ నిర్మూలన గూర్చి ఇలా ఉపదేశించారు. " అతడు అత్యుత్సాహంతో నన్ను అవిశ్వాసుడన్నాడు. మరియు నన్ను అవిశ్వాసి, దజ్జాల్, అసత్యవాది అని తీర్మాణము ప్రవేశపెట్టినాడు. ముస్లింలను కలిమ చదువు వారిని అవిశ్వాసులని తీర్మాణించే ముందు అల్లాహ్ తో కొంచం కూడ భయపడలేదు. ఎందరో దైవా దాసులను, దైవ గ్రంథ అనుసారముగా జీవితాన్ని గడుపువారిని ఇస్లాం ధర్మము నుండి వేరు చేయునప్పుడు కొంచం కూడ అల్లాహ్‌కు భయపడలేదు. కాని జిల్లా మెజిస్ట్రేట్ ఒకసారి బెదిరించగానే నేను ఇక ముందు వారిని అవిశ్వాసుడని, దజ్జాల్ మరియు అసత్యవాదియని ఎన్నడూ అనని స్వీకరించాడు. తానే స్వయముగా తీర్మాణము సిద్దము చేశాడు. మరియు అధికారుల భయంతో ఆ నిర్ణయాన్ని రద్దు చేశాడు.

ఈ దైవ నిర్మూలన చర్య వలన ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ చవి చూచిన అవమానాన్ని గుణపాఠ చిహ్నముగా నిర్ధారిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా ఉపదేశించారు.

" ఒక వివేకము గల వ్యక్తికి కల్గిన ఈ అవమానము తక్కువేమి కాదు. అతని మర్యాద, సిగ్గుమాలిన మరియు నీచమైన అలవాట్ల కాగితాలు అతనికి వ్యతిరేకముగా కోర్టులో ప్రవేశపెట్టినది. అందరికి చదివి వినిపించబడినది. మౌల్వీగా ఉండి ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడినాడని అక్కడ వున్న శ్రోతలందరికి తెలిసింది. ఇంతకంటే నీచమైన చర్య, నీచమైన అలవాట్లు, నీచమైన సంస్కారం అధికారుల ముందు, ప్రజల ముందు బహిర్గతమగుట గౌరవ ప్రదమైనదా లేదా అగౌరవమైనదా? ఇలాంటి ద్వేషపూరితమైన, నీచమైన నడవడిక వలన కోర్టు మందలించుట కీర్తి చేకూరుస్తుందా? దీనితో మౌల్వీ స్థాయికి దిగజారిపోతుందా?.

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3, పుట 202-205)

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ రైలుబండి ఆగమన సమయంలో బటాల రైలు స్టేషన్‌కు వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్(అ)ను చూడాలని, వారి దావాల పరిశీలన కోసం ఖాదియాన్ వెళ్ళాలనుకొను వారిని మీరు ఖాదియాన్ వెళ్ళకూడదు, అక్కడ అధర్మం, అసత్యం తప్ప మరేమి లేదని తప్పుదోవ పట్టించేవాడు. అయినా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) స్థాపించిన ఈ సంస్థ యదావిధిగా అభివృద్ధి చెందినది. తమరి (అ) సంస్థలో చేరినవారి సంఖ్య నిత్యం పెరుగుతూపోయింది. దీనికి విరుద్ధముగా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ పరిణామము ఏమైనది?. దీని గూర్చి జమాఅత్ అహ్మదియ్య రెండవ ఉత్తరాధికారి ఇలా ఉపదేశించారు.

" హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు వ్యతిరేకముగా తీర్మాణము ప్రవేశపెట్టిన కొద్ది కాలంలోనే అల్లాహ్ తాలా మౌల్వీ సాహెబ్ గౌరవాన్ని ప్రజల హృదయాల నుండి తొలిగించాడు. తీర్మాణము ప్రచురించక ముందు లాహోర్, పంజాబ్ రాజధాని వంటి పట్టణాల్లో నివసించేవాడు. ముహమ్మద్ హుస్సేన్ చూసి గౌరవముగా నిలబడే వారు. కనుచూపు మేర అతని గౌరవార్థం లేచి నిలబడి వుండేవారు. ముస్లిం గౌరవాన్ని చూసి ఇతర ధర్మస్థులు కూడ వారిని గౌరవించేవారు. ప్రతిచోట వారికిగౌరవం లభించేది. ప్రభుత్వ అధికారులు, గవర్నర్ , గవర్నర్ జనరల్ లాంటి గొప్ప వ్యక్తులు మర్యాద పూర్వకముగా కలిసేవారు. కాని ఈ తీర్మానము ప్రచురించాకా ఎలాంటి బహిరంగ ప్రయత్నం లేకుండా అతని గౌరవం క్షీణించసాగింది. ఎంతగా అంటే చివరికి అతడు నాయకునిగా వ్యవహరిస్తున్న తెగవారు కూడ వారి నుండి దూరమైనారు. నేను స్వయముగా అతన్ని చూసినాను. స్టేషన్‌లో ఒంటరిగా చేతులతో వీపుపై తన భారి సామానును తీసుకొని పోవుచుండేవాడు. నలువైపుల జనం తోస్తుండేవారు. ఎవరూ మాట్లాడేవారు కాదు. అతనిపై నమ్మకం లేక బజారులో సరుకులు కూడ ఇవ్వకుండిరి. ఇతరుల ద్వారా సరుకులు తెప్పించుకునేవారు. స్వంత ఇంటివారు దూరమైనారు. కొడుకులు భార్య కలువకుండిరి. ఒక బాలుడు ఇస్లాంను వీడినాడు. మొత్తం మీద చివరకు అన్ని రకాల అపకీర్తులను మూట కట్టుకొని ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయినాడు. అతని జీవిత చివరి క్షణాలు ఈ సూక్తిని బలపరుస్తూ గడిచిపోయాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలాంటి దురదృష్టవంతులను గూర్చి తన ఫార్సి కవిత్వంలో ఇలా వ్రాసినారు.

అనగా ఓ దురదృష్టవంతుడా! నాపై అవిశ్వాస ముద్ర వేయుటకు సిద్దమైనావు. నీ ఇల్లు ఎడారిగా మారింది. మరి నీవు ఇతరులను అవిశ్వాసులుగా చిత్రీకరిస్తున్నావు.

రెండవ ఉదాహరణ పండిత్ లేఖ్రాం భయంకర మరణము. పండిత్ లేఖ్రాం దుర్భాషలాడు అజ్ఞాని, విద్యాపరమైన పరిజ్ఞానం లేని వ్యక్తి. ఇస్లాంను ఎగతాళి చేయుటలో అతడు హద్దులు దాటాడు. నవూజ్‌బిల్లాహ్ ఇస్లాం తప్పుడు మతం అని అతడు ప్రగాఢంగా విశ్వసించేవాడు. ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవాడు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను పరిహసించేవాడు. ఇతడు ఖాదియాన్‌కు వచ్చి తన ధర్మానికి చెందిన ఆర్యుల వద్ద బస చేసినాడు. ఖాదియాన్‌లో ఉన్నంత కాలం అసభ్యంగా వ్యవహరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను దూషిస్తూ, నాతో చర్చించుటకు రా లేదా నాకు ఏదైన చిహ్నము ఎందుకు చూపించవని తిక్క మాటలు మాట్లాడేవాడు. అతడు ఖాదియాన్‌లో ఉన్నంత కాలం ఇదే దినచర్యను కొనసాగించాడు.

ఖాదియాన్ నుండి వెళ్ళిన తరువాత అతని దుర్మార్గపు చర్యలు తారా స్థాయికి చేరుకున్నాయి. అతడు తన గ్రంథాలలో ఇస్లాం, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇతర ప్రవక్తల వ్యక్తిత్వాల పట్ల అసభ్యకర రచనలు వ్రాసినాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) భవిష్యవాణులను పరిహసించాడు. దీనికి అతని గ్రంథాలు "ఖబ్తే అహ్మదియ్య " "తక్‌జీబే బరాహీనే అహ్మదియ్య " నిదర్శనాలు. ఈ గ్రంథాలలో చాలా అసభ్యకర, అమర్యాద రచనలు చేసి తానే స్వయముగా అల్లాహ్ తాలా క్రోధానికి గురైనాడు.

1887లో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన గ్రంథము " సుర్మ చష్మ ఆర్యా" ప్రచురించారు. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్ మరియు వేదముల స్థాయిని పోల్చి చూచుటకు ఆర్యా సమాజ పండితులను చర్చకు రమ్మని అహ్వానించినప్పుడు పండిత్ లేఖ్రాం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)తో చర్చకు ముందుకు వచ్చాడు. ఆ తరువాత దైవ శిక్షకు గురైనాడు.

అతడు ఇలా వ్రాసినాడు. " ఓ పరమేశ్వరా! ఈ రెండు ధర్మాలలో

నిజమైన తీర్పు ఇవ్వుము. ఎందుకనగా అసత్యవాది సత్యవాది వలే నీ అస్థానంలో గౌరవమును పొందలేడు."

లేఖ్రాం చిహ్నాన్ని కోరుతు గర్వముతో ఇలా వ్రాసినాడు. " దైవ చిహ్నము చూపించుము. చర్చకు రాకున్న సరే అల్లాహ్ వైపు నుండి నా గూర్చి ఏదైన తీర్మాణము చేయు దైవ తీర్మాణమును కోరుకొమ్ము. (లేఖ్రాం)."

హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ఫిబ్రవరి 20, 1886న విడుదలైన ప్రకటనలో లేఖ్రాంను ఇలా వివరణ అడిగినారు. నీ గూర్చి చేయబోవు భవిష్యవాణిలో నీకు దు:ఖము చేకూర్చు విషయమున్నచో అటువంటి విషయాన్ని బహిర్గతము చేయాలా? వద్దా?. దానికి సమాధానముగా ఎంతో గర్వంతో నేను నీ భవిష్యవాణులను పనికి మాలిన మాటలుగా భావిస్తానని వ్రాసినాడు. నాగురించి నీ ఇష్టం వచ్చినట్లు ప్రచురించుకో నాకు ఎలాంటి అభ్యంతరము లేదు మరియు నేను దేనికి భయపడను. అని ప్రగల్భాలు పలికినాడు.

నిర్ణీతమైన గడువుతో కూడిన భవిష్యవాణి ప్రవేశపెట్టమని లేఖ్రాం పట్టుబట్టెను. అందుచే ఫిబ్రవరి 20, 1893న దుఆల ఫలితముగా తెలుపబడినదేమనగా, నేటి నుండి అనగా ఫిబ్రవరి 20, 1893 నుండి ఆరు సంవత్సరాల వ్యవధిలోపు మరణమిచ్చు గొప్ప శిక్షపడును. తీనికి తోడు అరబి భాషలో ఈ దైవవాణి చేయబడింది .......... అనగా ఇది ఒక నిర్జీవమైన దూడ. ఇందులో నుండి నిరర్థకరమైన చప్పుడు వస్తుంది. దీని కొరకు దు:ఖ కరమైన శిక్ష గలదు.

తమరు (అ) ఫిబ్రవరి 20, 1893 ఈ దైవవాణిని పత్రికా ప్రకటన ద్వారా తెలియపరిచారు. ఆ పత్రికా 2,3వ పేజిలో ఇలా వ్రాయబడింది. తమరు (అ) ఇలా వ్రాసినారు.

" ఈ భవిష్యవాణి ప్రచురించి ముస్లింల, ఆర్యుల మరియు క్రైస్తవులపై నేను వ్యక్తపర్చున దేమనగా ఒకవేళ నేటి నుండి ఆరు సంవత్సరాల వ్యవధిలో అసాధరణమైన మరియు దైవభీతితో కూడిన శిక్ష పడనట్లయితే నేను అల్లాహ్ వైపు నుండి కాదని, నాకు దేవునితో ఎలాంటి సంబంధము లేదని భావించుము."

మళ్ళి ఇలా వ్రాసారు: " ఈ వకీల్ ద్వారా వారికి పడు ఈ శిక్ష దూరము కావాలని ఆర్యులందరు దువా చేయాలి."

ఆర్యా ధర్మానికి చెందిన కొందరు పత్రికా విలేకరులు తమనీచ బుద్ధితో ఈ భవిష్యవాణి గౌరవాన్ని దిగజార్చాలనే ఉద్దేశంతో కల్పితాలు సృష్టించారు. ఆ సందర్భములో హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) వారి మాటలను తీవ్రంగా ఖండిస్తూ ఇలా ఉపదేశించారు.

"నేను ఇప్పుడు మాట్లాడుట నిర్ణీత సమయం కంటే ముందని నాకు తెలుసు. అభ్యంతరం తెలుపువారి ఆలోచన ప్రకారముగా ఏదైన చిన్న జబ్బు లేదా నొప్పి లేదా కలరా వ్యాధి లాంటివి సోకి కొద్ది రోజులలో మళ్ళి సాధారణ స్థితికి వచ్చినట్లయితే అది భవిష్యవాణి వలన వచ్చిన జబ్బు కాదని నేను ఈ సందర్భంగా మరోసారి అంగీకరిస్తున్నాను. చిన్న చిన్న వ్యాధులు ప్రతి ఒక్కరికి సోకుతాయి. మనందరం కూడ ఎప్పుడో ఒకప్పుడు అలాంటి జబ్బుల బారిన పడుతుంటాము. ఇదే జరుగుతే నేను పేర్కొన్న శిక్షకు నేను అర్హున్ని అగుదును. ఒకవేళ దైవ క్రోధాన్ని వ్యక్త పరుస్తూ స్పష్టమైన చిహ్నము బహిర్గతమైనచో అది అల్లాహ్ వైపు నుండి వచ్చిందని గుర్తుంచుకోండి.

(బర్కాతుద్దుఆ,రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 2)

ప్రపంచ వాసులు ఈ భవిశ్యవాణి ఎప్పుడు, ఎలా పూర్తి అగునని ఎదురుచూస్తున్నారు. మరొ ప్రక్క పండిత్ లేఖ్రాం తన అంతాన్ని పూర్తిగా మైమరచి అహంకారముతో దుర్భాషలాడుతుండెను. మరొవైపు ఈ ప్రవక్తను దూషించిన వ్యక్తికి, దుర్భాషలాడు వానికి శిక్షించుటకు దేవదూతలు అతనివైపు పరుగెత్తుకుంటు వస్తుండిరి. భవిష్యవాణి చేసిన తరువాత 5వ సంవత్సరపు మొదటి మాసం అనగా మార్చి 1897ఆరంభములో దైవ నిర్ణయం ప్రకారం అతడు సుతి మొత్తని కత్తితో అంతమొందించబడెను.

దీని పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. లేఖ్రాం ఆ రోజులలో లాహొర్ పట్టణ ఒక వీధిలో గల ఒక ఆర్యసోదరుని ఇంట్లో నివాసముండెవాడు. 6 మార్చి 1897 శనివారం రోజున పండిత్ లేఖ్రాం పండితుల వస్త్రాలను ధరించి పై అంతస్తులో కూర్చొని ఏదో వ్రాస్తుండెను. వ్రాయడం ముగిసిన తరువాత పొట్ట భాగాన్ని ముందుకు అనుకుంటూ ఆవలింత తీసాడు. హిందూ ధర్మాన్ని స్వీకరించుటకు అతని వద్దకు కొన్ని రోజుల క్రితం వచ్చిన ఒక నవ యువకుడు. ఆ రోజు సాయంత్రం దుప్పటి కప్పుకొని అతని వద్దనే కూర్చొని యుండెను. అతడు తన హస్తముతో కటారిని లేక్రాం పొట్టలో దింపెను. దానితో అతడి ప్రేగులు బయటపడెను. అప్పుడు లేఖ్రాం ఎద్దుల వలె పెద్దగా అరవసాగెను. ఆ అరుపులు విని అతని భార్య, అతని తల్లి అతని గదికి వచ్చే సరికి హంతకుడు పారిపోయెను. ఆ తరువాత పోలిసులు లేఖ్రాంను లాహొర్ మేవ దావాఖానకు తీసుకవచ్చారు. ఆ సమయంలో అక్కడ ఉన్న డా॥ పీరు గారు అతనిని బ్రతికించుటకు అన్ని విధాలుగా కృషి చేసినాడు, కాని దైవ ప్రవక్తను దూషించు ఈ దుర్మార్గుడు రాత్రి మొత్తం మరియు మరుసటి రోజు కొంత సమయం వరకు తల్లడిల్లి మరణించెను.

ఈ విధముగా దైవదూత భవిష్యవాణి ఇస్లాం మరియు పవిత్ర ప్రవక్త సత్యాన్ని సూర్య కిరణాల వలె వెలుగతూ వైభవోపేతమైన రీతిలో పూర్తి అయ్యి తమరి సత్యాన్ని మరియు తమరు అల్లాహ్ వైపు పంపబడిన వారనుటలో ఎలాంటి సందేహము లేదనుటకు ఇదొక గొప్ప చిహ్నముగా మిగిలింది.

లేఖ్రాం మరణవార్తను విని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మానవ సానుభూతి దృక్పథంతో చాలా బాధను వ్యక్తపర్చినారు. మరోవైపు దైవవాణి పూర్తి అయినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపారు. తమరు ఇలా ఉపదేశించారు. "అతడు యుక్త వయస్సులో ఒక కఠినమైన శిక్షకు గురై మరణించుట మానవ సానుభూతి పరంగా నాకు చాలా బాధ కల్గింది. కాని మరోవైపు అల్లాహ్ తాలా ముందే తెల్పిన మాటలు పూర్తి కావడం వలన మేము దేవుని కృతజ్ఞతలు తెల్పుచున్నాము. మా హృదయ రహస్యములు ఎరుగు ఆ దేవుని మీద ఒట్టు భయంకర మరణంలో చిక్కుకున్న అతడు లేదా మరేవరైనా మా సానుభూతితో బ్రతుకుతాడను కుంటే మేము తప్పక రక్షింతుము. కాని ఇది దేవుని వైపు నుండి గొప్ప చిహ్నము. అతని దాసున్ని పరిహసించిన వాడు మేలుకోవాలని అతడు ఇలా చేసినాడు. "

( మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 2, పుట 337-338)

మూడవ ఉదాహరణ మెజిస్ట్రేట్ లాలాచందూ లాల్ అంతము మౌల్వీ కరీమొద్దీన్ మొదటి కేసులో అపజయాన్ని పొందిన తరువాత జనవరి 26, 1903లో హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) మరియు హకీం ఫజలొద్దీన్ గార్లకు వ్యతిరేకముగా కాఫ్‌రాలో గల జిల్లా మెజిస్రేట్ జహలం కోర్టులో క్రిమినల్ కేసు వేసినాడు. దీనికి కారణం ఏమనగా, హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) తన రచన మవాహిబుర్రహ్మాన్ (1903)లో నన్ను కజ్జాబ్ (అసత్యవాది) అని సంబోధించాడని, ఇలాంటి పదాలు అవిశ్వాసుడైనా వలీద్ బిన్ ముఘైరా కోసం గతంలో వాడబడినవని అలాంటి పదాలు నా పట్ల వాడి నన్ను అవమాన పరిచాడని, నన్ను అవిశ్వాసుడితో పోల్చినాడని కేసు పెట్టినాడు. మౌల్వీ సాహెబ్ కేసు దాదాపు 2 సంవత్సరాల వరకు వివిధ కోర్టులలో ప్రవేశపెట్టబడింది. ఈ కేసు విషయములో ఎందరో ప్రముఖులు హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ను ఇబ్బందులకు గురి చేయాలని

ప్రయత్నించారు. కాని చివరకు అలాంటి వారందరు భయంకర పరిస్థితులకు గురైనారు. మౌల్వీ కరీమొద్దిన్ కూడ చివరకు కజ్జాబ్ (అసత్యవాది) అని, దుర్మార్గుడని కోర్టు నుండి అవమానంను పొందినాడు. అతడు కూడ భయంకర అవమానాన్ని చవి చూశాడు. జూన్ 29న ఈ కేసు గుర్దాస్‌పూర్ కోర్టులో ఆర్య సమాజానికి చెందిన లాలా చంద్‌లాల్ బి.ఏ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ సమక్షంలో ప్రవేశ పెట్టబడింది. జిల్లా గుర్దాస్‌పూర్ మెజిస్ట్రేట్ లాలా చందులాల్ స్వభావములో ఆరంభం నుండే వ్యతిరేకత, పక్షపాత వైఖరి వ్యక్త మగుచుండెను. గుర్దాస్‌పూర్ ఆర్యులందరు అతనితో కలసి ఈ వ్యక్తి మన శత్రువని, మన నాయకుడు లేఖ్రాంను హత్య చేసినవాడని అతడు ఇప్పుడు నీ చేతిలో చిక్కిన వేట అని, మన జాతి వారందరు నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, నీవు గనుక అతనికి శిక్ష వేయకపోతే నీవు జాతికి శత్రువు అవుతావని రహస్య ప్రణాళిక రచించారు. అందుకు అతడు మెదటి పేషిలోనే నేను న్యాయపరమైన చర్య తీసుకుంటానని మెజిస్ట్రేట్ వారితో వాగ్దానం చేసినాడు. న్యాయపరమైన చర్య అనగా కేసు నడుస్తున్నప్పుడు లేదా కేసు ఆరంభములోనే ఎలాంటి హామి స్వీకరించకుండానే అపరాధిని జైలుకు పంపే అధికారం మెజ్రిస్టేట్‌కు గలదు.

ఈ అపవిత్ర రహస్య ప్రణాళిక కూడ హజ్రత్ మౌల్వీ సయ్యద్ సర్వర్ షా గారికి తెలిసింది. వారు 14 మార్చి1904న జరుగు పేషి ఏర్పాట్లను పరిశీలించుటకు గుర్దాస్‌పూర్‌కు వచ్చి యుండిరి. పేషి కంటే ఒక రోజు ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్(అ) గుర్దాస్‌పూర్ చేరుకున్నాక ఈ విషయాన్ని హుజూర్(అ)తో చెప్పుట అనివార్యమని మౌల్వీ గారు భావించి పూర్తి వివరాలను విన్నవించిరి. వారు వినిపించే విషయాలను హుజూర్ (అ) నిశబ్దముగా వినసాగిరి. కాని ఎప్పుడైతే మీరు వారి చేతిలో చిక్కన వేట అనే పదాన్ని విన్నారో ఒక్కసారిగా లేచి కూర్చొని నేను అతడి చేతిలోని వేటనా?. నేను వేటను కాదు పులిని, దైవ పులిని. వారు దైవపులిపై చేయి వేయగలరా? అలా వేసి చూడమనూ అని అనిరి. ఎప్పుడు క్రిందికి వంగి వుండే వారి కన్నులు ఆ సమయంలో పులి కన్నుల వలే ఎర్రగా మారి మెరుస్తుండెను. వారి ముఖం కూడ కోపంతో ఎర్రగా మారిపోయెను.

వారు ఆ స్థితి నుండి తేరుకున్నాక ఇలా ఉపదేశించిరి. నేను ఏమి చేయాలి?. నేను నీ ధర్మం కొరకు చేతికి, కాళ్ళకు బేడీలు వేసుకొనుటకు కూడ సిద్ధమేనని అల్లాహ్ సమక్షంలో మొర పెట్టుకున్నాను. కాని నేను నిన్ను అవమానం నుండి రక్షిస్తానని అతడు (అల్లాహ్) నాకు ధైర్యానిస్తున్నాడు.

ఒకవైపు శత్రువు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాడు. మరోవైపు దేవుడు తన దాసుడిని అవమానాల నుండి రక్షించుటకు ఈ ప్రణాళికను సిద్ధం చేస్తున్నాడు. హుజూర్ (అ) హఠాత్తుగా వాంతి వచ్చి నోటిలో నుండి రక్తం పడింది. వెంటనే ఒక ఆంగ్లేయ వైద్యుడు డా॥ ఎస్.పి మోర్ స్థానిక దవాఖానలో సివిల్ సర్జన్‌గా సేవలందించే వాడు. పిలిపించబడినాడు. వారు వైద్య పరిక్షలు చేసి వీరికి ఒక నెల రోజులు విశ్రాంతి అవసరమని అందుకు తగిన సర్టిఫికెట్ ఇచ్చి ఇలాంటి పరిస్థితులలో కోర్టుకు వెళ్ళడం మంచిది కాదని చెప్పారు. ఈ కారణం వలన హుజూర్ (అ) పేషి కంటే ముందే ఖాదియాన్‌కు బయలు దేరినారు.

మరుసటి రోజు పేషి రోజున ఆ సర్టిఫికెట్‌ను మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టబడింది. అతడు ఆశ్చర్యపోయెను. సాక్ష్యము ఇచ్చుటకు ఆ డాక్టర్‌ను పిలిపించాడు. ఆ డాక్టర్ వచ్చి నా సరిఫికెట్ నిజమని, నా సర్టిఫికెట్ అన్ని ఉన్నత న్యాయస్థానాలలో చెల్లుతుందని చెప్పారు. అప్పుడు మెజిస్ట్రేట్ చేసేది ఏమి లేకా కేసు ను మరో తేదికి వాయిదా వేసాడు.

రెండవ పేషికి ముందు సివిల్ సర్జన్ స్వయముగా హుజూర్ (అ) ను చూచుటకు ఖాదియాన్ వచ్చినాడు. తమరి ఆరోగ్యాన్ని పరిశీలించి ఆరు వారాల పాటు విశ్రాంతి అవసరమని, ఈ సమయంలో ప్రయాణం చేయుట ఆరోగ్యానికి మంచిది కాదని సర్టిఫికెట్ ఇచ్చినాడు. ఈ విధముగా అల్లాహ్ తాలా తన దూతను ప్రతి అవమానము నుండి రక్షించుదునని శుభవార్తనిచ్చి యున్నాడు. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం పక్షములో ఈ దైవ ప్రణాళికను వ్యక్తపరుస్తూనే మరోవైపు లాలా చందూ లాల్ స్వయముగా దైవ క్రోధానికి గురి చేయు సామాగ్రి సిద్దమైనది. ఈ దైవ ప్రణాళిక గూర్చి అల్లాహ్ తాలా స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు మొదలే తెలియపర్చినాడు. కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో కొందరు అహ్మదీయేతర ప్రముఖులు వచ్చి తమరి పట్ల సానుభూతి వ్యక్తపరుస్తూ చందూలాల్ ఉద్దేశము మిమ్ముల్ని బంధిచాలని ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ మాటలు విని పరుపు మీద పడుకున్న తమరు హఠాత్తుగా లేచి కూర్చొని ఇలా ఉపదేశించారు.

"నేను చందులాల్‌ను న్యాయస్థాన కుర్చిపై ఉన్నట్లుగా చూచుట లేదు." (అల్ హకమ్, 14 జులై 1904)

దీని పూర్వ పరాలు ఇలా గలవు. గుర్దాస్‌పూర్ జైలులో ఒక ఖైదిని ఉరి తీయవలసి వుండెను. దీని కొరకు చందులాల్ నియమించబడెను. నేను చాలా సున్నిత మనస్సు గలవాడనని, అపరాధిని ఉరితీస్తూ చూడలేనని, నన్ను క్షమించి ఈ బాధ్యత నుండి తప్పించగలరని చందులాల్ ఉపకమీష్నర్‌కు విన్నవించుకున్నాడు. ఉపకమీష్నర్ ఆ బాధ్యతను మరొక మెజిస్ట్రేట్‌కు అప్పగించాడు. మరియు చందులాల్‌ను గూర్చి ఇతడు క్రిమినల్ కేసులు చూచుటకు అర్హుడు కాదని ప్రభుత్వానికి నివేదిక పంపినాడు. ఈ నివేదిక ఆధారముగా చందులాల్ అదనపు సహాయక కమిష్నరి నుండి తొలిగించబడి సాధారణ న్యామూర్తిగా నియమించబడి గుర్దాస్‌పూర్ జిల్లా నుండి ముల్తాన్ జిల్లాకు బదిలీ చేయబడినాడు. ఈ విధముగా దుర్మార్గులు దైవదూతను అపకీర్తి పాలు చేయుటకు చేసిన ప్రణాళికలన్ని పటా పంచలైనాయి. అతడు ఈ అవమానాన్ని తట్టుకోలేక పిచ్చివాడై మరణించాడని తరువాత తెలిసింది.

నాల్గవ ఉదాహరణ: అమెరికాకు చెందిన డాక్టర్ జాన్ అలెగ్జాండర్ డూయి భయంకర అంతము. ఇతడు స్కాట్‌లాండ్‌లో నివసించేవాడు. తన తల్లిదండ్రులతో ఇతడు ఆస్ట్రేలియా వచ్చాడు. 1872లో ఇతడు గొప్ప వక్తగా, ఫాదరిగా ప్రజలకు పరిచయమైనాడు. ఏసు మసీహ్ కఫ్ఫారాను విశ్వసిస్తే అనారోగ్యులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే శక్తి కల్గుతుందని మరియు ఈ కాలంలో ఈ శక్తి నాకు ప్రసాదించబడిందని బహిరంగముగా ప్రకటించాడు. 1888లో అమెరికా నూతన ప్రపంచములో తన ఆలోచనలు వ్యాపింపజేయుటకు "సాన్ ఫ్రాన్సిస్కో " చేరుకున్నాడు. సాన్ ఫ్రాన్సిస్కో పరిసర ప్రాంతాలలో మరియు పశ్చిమ రాష్ట్రాలలో విజయవంతమైన సమావేశాలు నిర్వహించిన తరువాత 1893లో షికాగో పట్టణంలోతన కార్యకలాపాలు ఆరంభించాడు. ఒక ఇల్లును అద్దెకు తీసుకొని దాని పేరు జాయిన్ రూమ్ అని పెట్టాడు. మరో భవనంలో జాయిన్ ప్రిటింగ్ మరిము పబ్లిషింగ్ హౌస్‌ను ప్రారంభించాడు. అదే విధముగా న్యూస్ ఆఫ్ హౌస్‌తో ఒక పత్రికను ప్రారంభించాడు. అతి కొద్ది కాలంలో అతనికి అమెరికా మొత్తంలో ప్రఖ్యాతి లభించింది. అతనిని విశ్వసించువారి సంఖ్య వేగంగా పెరుగసాగింది. డూయి తన విజయాన్ని చూసి ఫిబ్రవరి

22, 1896లో ఒక క్రొత్త ఏర్పాటు చేసినాడు. దానికి క్రిస్చన్ కేథోలిక్ చర్చ్ అని నామకరణం చేసినాడు. 1899-1900 మధ్యలో ప్రవక్తృత్వ ప్రకటన చేసి క్రిస్చన్ కేథోలిక్ అబాస్టిక్ చర్చ్ అనే ఒక తెగను ఏర్పాటు చేసినాడు.

అతడు తన అభివృద్ధిని పరుగెత్తించుటకు సైహూన్ అనే ఒక ప్రత్యేక పట్టణాని ఏర్పాటు చేసి ఈ పట్టణంలో మసీహ్ అవతరిస్తాడని బహిర్గత పర్చాడు. అప్పటి నుండి అతని భక్తుల సంఖ్య విపరీతముగా పెరుగసాగింది. మరియు ఆర్థిక రాబడి కూడ చాలా వేగంగా పెరుగసాగింది. సంవత్సర ఆరంభదశలోనే అతనికి 30 లక్షల వరకు తన భక్తుల నుండి నూతన సంవత్సర కానుకగా ముట్టింది. అతడు రాకుమారుల వలే జీవితాన్ని అనుభవించసాగెను. ఈ అభివృద్ధిని చూసి అతడు తన పత్రిక " న్యూస్ ఆఫ్ హైలింగ్" తో ఈ పురోగతి ఇలానే కొనసాగుతే ఇరవై సంవత్సరాలలో ప్రపంచాన్ని జయించగలమని వ్రాసినాడు. డూయి మొదటి నుండి ఇస్లాం మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ద్వేశించేవాడు. అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అసత్యవాది అని (నవూజుబిల్లాహ్) నమ్మేవాడు. మరియు తన నీచ స్వభావము వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవాడు. అతని నీచ స్వభావాన్ని అంచనా వేయుటకు అతడు తన పత్రిక న్యూస్ ఆఫ్ హేలింగ్ 25 ఆగష్టు 1900వ సం॥లో ప్రచురించిన ఈ భవిష్యవాణి అమెరికా మరియు యూరప్ క్రైస్తవ జాతులకు నేను తెల్పునదేమనగా, ఇస్లాం ధర్మము నిర్జీవమైనది కాదు, ఇస్లాం శక్తి వంతమైనది. ఇస్లాం ఎప్పుడో నాశనం కావలసింది. కాని ఈ బలహీన లాటిన్ క్రైస్తవ మతం యూనాని క్రైస్తవ మతం ద్వారా ఇస్లాం నాశనం కాదు.

డూయి ఇంత అహంకరముగా వ్యవహరిస్తున్న సమయంలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సెప్టెంబర్ 1902లో ఒక సమగ్ర ప్రకటన వ్రాసి అందులో మూడు దేవుళ్ళ ఆరాధనను విమర్శిస్తూ తన మసీహియ్యత్ దావా ప్రస్తావన చేస్తూ ఇలా ఉపదేశించారు.

వర్తమాన కాలంలో అమెరికాలో ఏసు మసీహ్ ప్రవక్త డూయి అవతరించాడు. ఏసు మసీహ్ దైవ రూపంలో అతన్ని ప్రవక్తగా చేసి పంపినాడని అతడుదావా చేస్తున్నాడు. మసీహ్ తప్ప మరెవరు దేవుడు లేదని జనం నమ్మాలని అతడు ఇలా చేస్తున్నాడు. మరియం కొడుకును, దేవుడిని, నన్ను అతని ప్రవక్త అని నమ్మిన వారు తప్ప మిగిలిన ముస్లింలందరు మరణిస్తారని నా దేవుడు ఏసు మసీహ్ నాకు చెప్పుతున్నాడని అతడు తన పత్రికలో పదే పదే వ్రాస్తున్నాడు.

ఈ విషయాన్ని పరిష్కరించుటకు హజ్రత్ మసీహ్మౌఊద్ అలైహిస్సలాం డూయికి ఈ సలహా ఇచ్చారు. కోట్ల ముస్లింలను హతమార్చే బదులు ఈ సమస్య పరిష్కారానికి ఒక ఉత్తమ మార్గాన్ని ఎంచుకోవాలి. దానితో డూయి దేవుడు సత్యవంతుడా లేకా నా దేవుడు సత్యవంతుడా తేలిపోవాలి. డూయి పదే పదే ముస్లింలకు మరణ వార్త వినిపించకుండా నన్ను దృష్టిలో పెట్టుకొని మన ఇద్దరిలో ఎవరు అసత్యవాదో వారు మొదలు మరణించాలని దుఆ కోరుకోవాలి. డూయి ఏసు మసీహ్ని దేవుడని విశ్వసిస్తాడు. నేను అతన్ని ఒక విధేయత గల దాసుడని, ప్రవక్త అని విశ్వసిస్తాను, దాని ద్వారా మన ఇరువురిలో సత్యవంతులెవరో తేలిపోవాలి. ఈ దుఆ దాదాపు వెయ్యి మంది సాక్ష్యాలతో పత్రికలో ప్రచురించబడి నా వద్దకు చేరిన పిదప నేను కూడ వెయ్యి మంది సాక్ష్యులతో కూడిన దుఆను ప్రచురిస్తాను.

ఈ విధమైన పోటీ వలన క్రైస్తవ మిత్రులకు సత్యాన్ని గుర్తించుట సులభతర మగును. ఈ విధమైన పోటీకి డూయినే ముందుకు వచ్చాడు. నేను కాదు. అతని ఉత్సాహాన్ని చూసి అల్లాహ్ తాలా నాలో కూడ ఉత్సాహాన్ని నింపినాడు. ఈ దేశంలో నేను సాధారణ మానవున్ని కాదు. డూయి ఎదురు చూస్తున్న మసీహ్ మౌఊద్ను వ్యత్యాసమేమనగా మసీహ్ 25 సంవత్సరాలలోపు అవతరిస్తాడని డూయి ప్రకటిస్తున్నాడు. కాని నేను ఆ మసీహ్ అవతరించాడని అది నేనే అని శుభవార్తనిస్తున్నాను. భూమ్యాకాశములు నా కోసం వందల కొద్ది చిహ్నములు బహిర్గతపర్చాయి. ఎంతో వేగంగా అభివృద్ది చెందు ఒక లక్ష సభ్యులు గల సంఘం నా తో గలదు.

తమరు(అ) డూయిని ఉద్దేశిన్తూ ఇలా నవాలు విసిరినారు.డూయి తన ప్రవక్తృత్వ వాగ్దానములో మరియు మూడు దేవుళ్ళ విశ్వాసంలో అసత్యవాది. అతడు నాతో పోటికి దిగినచో నా జీవితంలోనే ఎంతో నిరాశకు, దు:ఖానికి గురై మరణించును. నాతో పోటికి దిగకపోయినా అల్లాహ్ శిక్ష నుండి తప్పించుకోలేదు.

డూయి ఈ చాలెంజ్కు ఏం సమాధానం ఇస్తాడోనని అమెరికా వాసులందరు ఎదురు చూడసాగెను. కొంత కాలం గడిచింది పత్రికల్లో చర్చలేదు. హుజూర్ (అ) ఉత్తరాలకు సమాధానం లేదు. చివరకు హుజూర్ (అ) తన ముబాహిల వ్యాసాన్ని మరి కొన్ని విషయాలను జోడిస్తూ అమెరికా యూరప్ వార్త పత్రికలల్లో మరల ప్రచురించారు. ఇందులో ప్రత్యేకముగా ఈ విషయాన్ని ప్రచురించారు. నేటి తేది 23 ఆగష్టు 1903 నుండి పూర్తిగా ఏడు మాసాల వ్యవధిని ఇస్తాను. ఈ మధ్య కాలంలో అతడు నాతో పోటికి దిగితే పోటి పరిణామం ఎలా ఉండునో ప్రపంచము త్వరగా చూడును. నా వయస్సు 70 సం॥, అతని మాటల ప్రకారం అతడు 50 సం॥ వయస్సు గలవాడు. కాని నేను నా పెద్ద వయస్సును లెక్క చేయలేదు. ఎందుకనగా ఈ పోటికి వయస్సు హద్దులతో నిమిత్తం లేదు. భూమ్యాకాశాల దేవుడు, అధికారి దీనిని నిర్ణయించును.

తమరి (అ) ఈ ప్రకటన గూర్చి అమెరికా, యూరప్ వార్తా పత్రికలలో విస్తృత చర్చ జరిగింది. ఉదా॥ " గలస్కో హెరాల్డ్ ॥ 27 అక్టోబర్ 1903లో ఇలా ప్రచురించింది. మిర్జా గులాం అహ్మద్ తేది 23 ఆగష్టు 1903న భవిష్యవాణి ప్రచురిస్తూ రాబోవు 7 మాసాల వరకు పోటి పిలుపుకు సమాధానం కొరకు ఎదురు చూస్తానని ప్రకటించారు. ఈ సమయంలో డా॥ డూయి ఆ పోటిని పూర్తి నిబంధనల ప్రకారం స్వీకరిస్తే పోటి పరిణామం ఎలా ఉండునో ప్రపంచం చూడును. ఒకవేళ డా॥ డూయి ఈ పోటిని తిరస్కరించినట్లైయితే అమెరికా ప్రవక్త ప్రకటన అసత్యమగును. అతడు అసత్యవాది యగును. "


అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి
124వ జల్సా సాలాన ఖాదియాన్
" శుభాకాంక్షాలు "
దుఆలు కోరు వారు:
షేఖ్ షరీఫ్ సాహెబ్, సదర్ జమాఅత్
విశాఖపట్నం, ( ఆంధ్ర ప్రదేశ్ ).

అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి
124వ జల్సా సాలాన ఖాదియాన్
" శుభాకాంక్షాలు "
దుఆలు కోరు వారు:
షేఖ్ హుస్సేన్, ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్
అహ్మదియ్యా, ఖమ్మం, (తెలంగాణ).

ఈ ప్రకటన తరువాత డూయి పోటి మైదానంలో అడుగుపెట్టి సెప్టెంబర్ 226, 1903లో తన పత్రికలో ఇలా ప్రచురించాడు. మీరు ఫలాన ఫలాన మాటలకు సమాధానం ఎందుకు ఇవ్వరని నన్ను కొందరు ప్రశ్నిస్తుంటారు. క్రిమి కీటకాలకు నేను సమాధానమిత్తునని మీరు ఆలోచిస్తున్నారా?. నేను నా పాదాన్ని అతనిపై వేసి ఒక్క క్షణంలో నాశనం చేయగలను. అతడు నా నుండి దూరం వెళ్ళి ఇంకా కొద్ది రోజులు జీవించాలని నేను అతనికి అవకాశం కల్పించాను.

అతడు 12 సెప్టెంబర్ 1903న ఇలా వ్రాసినాడు.

" దేవుని భూమిపై నేను దైవ ప్రవక్తను కాకుంటే మరెవ్వరు లేరు."

ఆ తరువాత 27 డిసెంబర్ 1903న హుజూర్ (అ)ను నీచముగా దూషిస్తూ పత్రికలో ఇలా వ్రాసినాడు. ముహమ్మది మసీహ్ మూర్ఖుడని సంబోధిస్తూ భారత దేశంలో ఒక మూర్ఖుడు ముహ్మది మసీహ్‌నని ప్రకటిస్తూ, హజ్రత్ ఈసా కశ్మీర్‌లో ఖననం చేయబడినారని వారి సమాధిని అక్కడ చూడవచ్చునని పదే పదే నాకు ఉత్తరములు వ్రాస్తున్నాడు. అతడు ఆ సమాధిని స్వయముగా చూసినట్లుగా అంగీకరించాడు. హజ్రత్ మసీహ్ భారతదేశంలో మరణించాడని తెలివి తక్కువ మాటలు మాట్లాడుతున్నాడు. వాస్తవమేమనగా మసీహ్ "బైత్ అత్‌మా" ప్రదేశంలో ఆకాశంపైకి ఎత్తబడినారు. అతడు తన ఆధ్యాత్మిక శరీరముతో అక్కడ ఉన్నాడని ప్రకటించాడు.

జనవరి 23 1904న ముస్లింల వినాశనం గూర్చి భవిష్యవాణి చేస్తూ ఇలా వ్రాసినాడు. కొన్ని వేల కోట్ల ముస్లింలు ఇప్పుడు అసత్య ప్రవక్త ఆధినంలో ఉన్నారు. వారు దేవుని పిలుపును అనుసరించాలి. లేకపోతే వారందరు నాశనమగుతారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి అనుసారంగా మొట్ట మొదలు అల్లాహ్ శిక్ష అతని స్వంత ఉత్తరాల ఆధారంగా అవమానానికి గురైనాడు. అతని జననము అక్రమ సంబంధము వలన జరిగిందని న్యూయార్క్ వర్ల్డ్ పత్రికా బహిర్గతపర్చింది. అతడు స్వయముగా తన తండ్రికి (మేరేడూయి) కి అక్రమ సంతానమని తెలియపరుస్తూ వ్రాసిన ఉత్తరాలను బహిర్గత పర్చి ఆ పత్రిక ప్రచురించింది. ఈ విషయం పట్ల దేశంలో విస్తృత చర్చ జరుగుచున్న సమయంలో అక్టోబర్ 1, 1904న డూయి ప్రకటన జారి చేసినాడు. నేను డూయి కుమారుడిని కాదు కనుకా ఇక ముందు నా పేరుతో డూయి వాడకండి.

ఈ నైతిక మరణం పొంది ఇక సంవత్సరము గడిచాక అక్టోబర్ 1, 1905న అతడు పక్షవాతం బారిన పడ్డాడు. 19 డిసెంబర్ 1905న మరోసారి పక్షవాతం దాడి చేసింది. అతడు ఈ భయంకర వ్యాధి వలన నిస్సహాయుడై సైహూన్ నుండి ఒక ద్వీపము వైపు వెళ్ళిపోయాడు.

అతడు సైహూన్ నుండి బయటికి వెళ్ళిన మరుక్షణమే అతని అనుయాయులకు అతని గూర్చి భయంకర నిజాలు తెలిసినాయి. అతడు దుర్మార్గుడని, అతడు అనుయాయులకు మత్తు పానియములు ఇచ్చేవాడని తెలిసింది. అతని ప్రత్యేక గది నుండి మద్యము సీసాలు కూడ లభ్యమైనాయి. పెండ్లి కాని కొందరి అమ్మాయిలతో అతనికి అక్రమ సంబంధము లున్నాయని కూడ తెలిసింది. దాదాపు 85 లక్షలు దుర్వినియోగం జరిగినట్లుగా తెలిసింది. దాదాపు లక్ష రూపాయల వరకు సైహూన్ అందమైన స్త్రీలకు కానుకల రూపంలో ఖర్చు చేసినట్లు ఋజువైనది. ఈ ఆరోపణలన్నియు అబద్ధమని డూయి నిరూపించలేక పోయాడు. 1906వ సంవత్సరము డూయి కేబినెట్ ప్రతినిధుల బృందం తరువున మేము నీకు బదులుగా వాల్వాను ప్రతినిధిగా ఎన్నుకుంటున్నామని మరియు నీ నీచమైన వ్యవహారాన్ని నీ దుర్మార్గపు కార్యాలను కఠినముగా ఖండిస్తున్నామని ఒక సందేశాన్ని పంపారు. ఈ సందేశములో ప్రత్యేకించి మేము క్రొత్తగా ఏర్పాటు చేసుకునే ఏర్పాట్లలో నీవు ఎలాంటి ఆటంకమును కల్గించుటకు ప్రయత్నించిన నీ నీచమైన కార్యాల రహస్యాలన్ని లోకానికి తెలియపరుస్తామని గట్టిగా హెచ్చరించారు.

కోర్టు సహాయముతో సైహూన్‌ను మరియు డబ్బును ఆధీనపర్చుకోవాలని డూయి ప్రయత్నించాడు. కాని ఫలితం దక్కలేదు. సైహూన్ పట్టణంలో డూయి సూచనలతో వేల మంది నడిచేవారు. అలాంటిది ఇప్పుడు ఒక్కరు కూడ అతని స్వాగతానికి రాలేదు. అతడు తన అనుయాయులను మళ్ళీ దగ్గరకు తీసుకోవాలని ప్రయత్నించాడు. కాని అతనికి నిరాశే ఎదురైనది. భౌతికముగా అతని శరీరము చాలా చెడిపోయింది. అతడు స్వయముగా ఒక అడుగు కూడ వేయలేని పరిస్థితిలో వున్నాడు. అతని సేవకుడు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశంనకు ఎత్తుకొన్ని తీసుకెళ్ళేవాడు.

ఈ స్థితిలోనే అతడు పిచ్చివాడై 9 మార్చి 1907న ఉదయం ఎంతో దు:ఖముతో నిరాశతో ఈ లోకాన్ని వదిలి వెళ్ళాడు. ఈ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) భవిష్యవాణి చేసినట్లుగా నేను చూస్తుండగానే అతడు ఈ లోకాన్ని వదిలి వెళ్ళును పూర్తి అయినది.

డూయి మరణించగానే అమెరికా యూరప్ పత్రికలు విస్తృతముగా ఈ విషయాన్ని ప్రచురించాయి. ఈ విషయాన్ని సంపాదకీయముగా తీసుకొని వివరముగా వ్యాసాలు వ్రాసినారు. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారి భవిష్యవాణి ప్రకారం డూయి మరణించాడని, అతని మరణంతో ముహమ్మదియ్య మసీహ్‌కు విజయం లభించిందని డూయి అపజయానికి గురైనాడని పత్రికల్లో ప్రచురించారు. కొందరైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఫోటోను ప్రచురించి డూయి మరణాన్ని ఇస్లాం గొప్ప విజయముగా నిర్ణయిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వారిని గొప్పగా ప్రశంసించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన గ్రంథము " అంజామే ఆథమ్" ద్వారా ఇలాంటి నీచ, దుర్మార్గ స్వభావం కల్గిన పండితులందరిని పోటికి ఆహ్వానించారు. పోటి ( ముబాహిల) లో ఇలా దుఆ చేయాలి. ఓ దేవుడా! మాలో ఎవరైతే అసత్యవాదో అతడు ఒక సంవత్సరము లోపు ఏదేని భయంకర వ్యాధికి గురై లేదా పాము కాటు లేదా ఇతర మరేదైనా కష్టాన్ని ఎదుర్కొని ఆర్థిక ఇబ్బందులకు గురై మరణించుగాకా!.

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**124వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**సూఫి అహ్మద్ సాహెబ్. జమాఅత్ అహ్మదియ్య**
**పెనుగొండ, పశ్చిమ గోదావరి, (ఆంధ్ర ప్రదేశ్).**

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**124వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**షబ్బీర్ అహ్మద్ యాకూబ్, ముబల్లిఘ్ ఇంచార్జ్,**
**జిల్లా ఖమ్మం & నల్గొండ, (తెలంగాణ).**

ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా దుఆ కోరినారు. ఓ భూమ్యాకాశములు మీరే సాక్ష్యము!. ఈ పత్రికా చేరిన తరువాత చర్చలకు రాకుండా ధిక్కార చర్యలకు పాల్పడు, దూషించు వారిని అల్లాహ్ నాశనం చేయుగాకా!

(అంజామే ఆథమ్ పుట 66-67)

అల్లాహ్ తాలా తమరి దుఆలను స్వీకరించాడు. తమరి నోటి నుండి వచ్చిన ఒక్కొక్క మాట ప్రభావం చూపింది. విరోధులైన పండితులు ఎవరైతే తమ వ్యతిరేక స్వభావంను మార్చుకోలేదో అలాంటి వారికి వారి చర్యలకు ఫలితముగా ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన శిక్ష పడింది. మౌల్వీ రషీద్ అహ్మద్ గంగోతి చూపును కోల్పోయాడు. మరియు పాము కాటుకు గురై మరణించాడు. మౌల్వీ అబ్దుల్ అజీజ్ మరియు మౌల్వీ ముహమ్మద్ లాంటి మేధావులు కేవలం 13 రోజుల్లోపు ఒకరి తరువాత మరొకరు మరణించారు. వారి పూర్తి వంశము నాశనమైనది. నూతన ముస్లిం మౌల్వీ సాదుల్లాహ్ మరియు రసూల్ బాబా ప్లేగ్ వ్యాధి బారిన పడ్డారు. మౌల్వీ గులాం దస్తగీరు కుసూరి తన గ్రంథము ఫతేహ్ రహ్మాని పేజి నం॥ 26, 27 లో తమరి కి వ్యతిరేకముగా దుఆ చేసినాడు. ఆ గ్రంథము ప్రచురించకు ముందే అతడు మరణించాడు. వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనేవారు చాలా మంది వారి (అ) జీవితంలోనే నాశనమైనారు. 1906 వరకు చాలా మంది వ్యతిరేకులు మరణించారు. బ్రతికి ఉన్నవారు కూడ ఏదో ఒక ఆపదలో చిక్కుకొని ఉన్నారు. తమరి (అ) మరణం తరువాత మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ, మౌల్వీ సనా ఉల్లాహ్ అమృతసరీ అహ్మదియ్యా జమాఅత్ అభివృద్ధి చూచుటకు కొంత కాలం బ్రతికి ఉన్నారు. తుదకు వారు కూడ బాధలకు గురై పక్షవాతం వచ్చి మరణించారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 550-551)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన ఉర్దూ కవిత్వంలో ఇలా తెల్పినారు.

శత్రువులందరిని నీవు గుంటలో దింపావు,
మా కీర్తిని పెంపొందించినావు.
వీరందరు నాతో ఓడిపోయారు,
నీతోనే వీరందరు హతమార్చబడ్డారు.
వారి దుర్మార్గపు చర్యలు వారినే చుట్టాయి
మా పనులల్లో వారు ఆటంకములు కల్గించలేకపోయిరి.
వారికి బాధ మాకు సంతోషము కలిగెను

నన్ను అవమానించదలచిన నా శత్రువులను పవిత్ర అల్లాహ్ అవమానించెను.

పాఠకుల కొరకు ఇక్కడ నేను ఇంకా కొందరు విరోధుల సంఘటనలను ప్రస్తావిస్తాను.

మౌల్వీ రసూల్ బాబా అమృతసరీ హుజూర్ (అ) కు వ్యతిరేకముగా నీచమైన గ్రంథాన్ని రచించాడు. అందులో హుజూర్ (అ)ను దూషించాడు. ఇతడు ప్లేగు వ్యాధి బారిన పడి మరణించాడు.

హఫీజాబాద్ మండలం, బట్టీ ఛట్టా నివాసి నూర్ అహ్మద్ ప్లేగ్ వ్యాధి నన్ను నాశనం చేయదని, అది మిర్జా సాహెబ్‌ను నాశనం చేయుటకు వచ్చిందని చాలా గర్వముగా మాట్లాడినాడు. ఆ తరువాత వారం గడువక ముందే అతడు మరణించాడు.

మౌల్వీ జైనులాబిదీన్ ఒక అహ్మదీతో పోటి పడ్డాడు. కొద్ది రోజుల తరువాత అతడు, అతని భార్య, అల్లుడు మొత్తం 70 మంది వరకు ప్లేగ్ వ్యాధి బారిన పడి మరణించారు.

హాఫిజ్ సుల్తాన్ సియాల్కోటి తన కుటుంబానికి చెందిన 9 నుండి 10 మందితో ప్లేగ్ వ్యాధి సోకి మరణించాడు.

హకీం ముహమ్మద్ షఫీ సియాల్కోటి అతని భార్య మరియు తల్లి, సోదరుడు అందరు ఒకరి తరువాత ఒకరు ప్లేగ్ వ్యాధివలన మరణించారు.

మిర్జా సర్దార్ బేగ్ సియల్కోటి తన దుర్భాషల మరియు గర్వం వలన ప్లెగు వ్యాధి బారిన పడ్డాడు.

చిరాఘ్‌దీన్ జమ్మూ తన అహంకారముతో మరణించాడు.

మౌల్వీ ముహమ్మద్ అబుల్ హసన్ హుజూర్ (అ) వ్యతిరేకముగా ఒక పుస్తకాన్ని రచించాడు. ఇందులో అసత్యవాదికి వ్యతిరేకముగా దుఆ చేశాడు. చివరకు అతడు ప్లేగ్ వ్యాధి వలన మరణించాడు.

అబుల్ హసన్ అబ్దుల్ కరీం ఈ పుస్తకము రెండవ ఎడిషన్ ప్రచురించ దలచిన కారణముగా అతడు కూడ ప్లేగు వ్యాధి సోకి మరణించాడు.

అదే విధముగా ఒక వ్యక్తి ఫకీర్ మిర్జా దవామ్‌యాల్ జిల్లా జిహ్‌లమ్ నివాసి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు వ్యతిరేకముగా దుర్భాషలాడుతూ ఈ వ్రాత పూర్వక భవిష్యవాణి చేసినాడు.


**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**

**124వ జల్సా సాలాన ఖాదియాన్**

**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**

**షేఖ్ మునవ్వర్ మస్తాన్, ముబల్లిఘ్ ఇంచార్జ్**

**జిల్లా కృష్ణా, (ఆంధ్ర ప్రదేశ్).**



## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరవున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
HYDARABAD, TELANGANA.
Mobile:98663 58609,75693 58609.
email: javidashu123@gmail.com

"మిర్జా గులాం అహ్మద్ పరంపర 27 రంజాన్ 1321 వరకు అంతమగును మరియు బాధకరమైన అవమానాన్ని ఎదుర్కొనును. ఇది ప్రపంచము చూచును. "

ఈ భవిష్యవాణి 7 రంజాన్‌న వ్రాయబడింది. తదుపరి సంవత్సరము రంజాన్ వచ్చేవరకు అతని వీధిలో ప్లేగ్ వ్యాధి వ్యాపించింది. మొదలు అతని భార్య తరువాత అతడు ఫకీర్ మిర్జా అతి భయంకర ప్లేగు వ్యాధి బారిన పడి ఒక సంవత్సరము తరువాత రంజాన్ 7 అనగా 16 నవంబర్ 1904న నిరాశ మరియు అపజయాన్ని మూటగట్టుకొని ఈ లోకము నుండి వెళ్ళిపోయాడు.

హుజూర్(అ)తో పోటీ పడిన ప్రతి ఒక్కరు హతమార్చబడినారు. హుజూర్ (అ) ప్లేగ్ వ్యాధి బారిన పడి మరణించాలని ఒక వ్యక్తి తమరికి వ్యతిరేకముగా దుఆ చేసి స్వయముగా అతడే ప్లేగ్ వ్యాధితో మరణించాడు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 479-480)

పద్యము:-

నా సహాయం కొరకు నీవు ప్లేగ్ వ్యాధిని పంపినావు,
దానితో సత్య నిదర్శనాలు వెలుగులోకి వచ్చాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

"చాలా ఆశ్చర్యము! నా విరోధులు ఇన్ని మార్లు అపజయాన్ని చవిచూచినను నా గురించి వారికి ఎప్పుడైనా ఈ వ్యక్తి పరోక్షముగా సహాయ పడు ఏదో శక్తి ఉంది. అది ప్రతి దాడి నుండి అతన్ని రక్షిస్తుందని అలోచన రాలేదా?. వారు దురదృష్టవంతులు కానట్లైతే వారి ప్రతి దాడి నుండి అల్లాహ్ నన్ను రక్షించాడు. అంతేగాకా నేను నిన్ను రక్షిస్తానని ముందే చెప్పేవాడు. ఇది వారి పట్ల గొప్ప అద్భుత కార్యం."(హఖీఖతుల్ వహీ పుట 122)

మరోచోట ఇలా ఉపదేశించారు:

"ఇది వింతగా ఉంది. ఈ భేదాన్ని ఎవరైనా అర్థం చేసుకోగలరా?.వారి దృష్టిలో నేను అసత్యవాదిని. దజ్జాల్‌ను కాని పోటి సమయంలో వారే హంతమగుదురు. దేవుడు ఏమైనా పొరపాటు పడుతున్నాడా?. (నవూజ్ బిల్లాహి) అంత మంచి వారిని అల్లాహ్ ఎందుకు శిక్షిస్తున్నాడు. చనిపోతున్నారు, అవమానానికి గురి చేయబడుతున్నారు. " (హఖీఖతుల్ వహీ పుట 227)

మరల ఇలా ఉపదేశించారు.

" ఈ దైవ సహాయం ఎందుకు అందించబడుతుందని వారిలో ఏ ఒక్కరు ఆలోచించరు. అసత్య వాదుల, ద్రోహుల, దజ్జాల్‌ల కొరకు పోటి సమయంలో దేవుడు విశ్వాపరులను, భక్తులను హతమార్చుతూ పోతాడా?,ఇవే నిదర్శనాలా?." (హఖీఖతుల్ వహీ 51)

"కొంత మంది మౌల్వీల వలన కొన్ని ఆటంకములు ఎదురైనను, ప్రజలు నన్ను ఆదరించకూడదని విశ్వ ప్రయత్నం చేశారు. మక్కా నుండి ఫత్వాలు కూడ తెప్పించారు. దాదాపు రెండు వందల మంది మౌల్వీలు నేను అవిశ్వాసున్నని తీర్మానం చేశారు. హతమార్చదగిన వాడని తీర్మాణాలు ప్రచురించారు. కాని వారు అన్ని ప్రయత్నాలలో విఫలమైనారు. నేను చేస్తున్న ఈ కార్యము మానవ కార్యమైనచో నీవు వ్యతిరేకించవలసిన అవసరం లేకుండెను. నన్ను హతమార్చుటకు మీరు ఇంత కష్టపడవలసిన అవసరం లేకుండెను. ఆ భగవంతుడే నన్ను హతమార్చేవాడు. "

(హఖీఖతుల్ వహీ పుట 250-251)

1934లో ఇహ్‌రార్ జమాఅత్ పడగ విప్పింది. ఇహ్‌రార్ జమాఅత్ వ్యవస్థాపకులు సయ్యద్ అతావుల్లాహ్ షా బుఖారి, అహ్మదీయులను మసీహ్ గొర్రెలంటూ తిరస్కారభావంతో ఇలా అన్నాడు. అహ్మదియ్యత్‌ను రూపుమాపుటకు ఎందరో వచ్చారు. కాని ఇది ఆ చేతులతో నాశనం కావాలని దైవ అభీష్టమై ఉండెను. కాని దైవవిధి అనుసారముగా ఇహ్‌రార్ జమాఅత్ మరియు దాని వ్యవస్థాపకుడు భయంకర అంతమును గూర్చి చెప్పనక్కర్లలేదు. ప్రపంచమే దీనికి సాక్ష్యం. 1974వ సం॥లో మన పొరుగు దేశ ప్రధాన మంత్రి జుల్ఫికార్ అలి భుట్టో దౌర్భాగ్య పండితులను సంతోషపెట్టుట కొరకు పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో అహ్మదీయులను ముస్లిమేతరులుగా నిర్ధారించి ఇక నా కుర్చిని ఎవరు కదపలేరని భావించాడు. కాని కుక్క ఎప్పుడు కుక్క చావే చస్తుందనే నానుడి ప్రకారం ప్రపంచ ఏ శక్తి కూడ అతన్ని ఆ భయంకర శిక్ష నుండి కాపాడలేక పోయేను.

అతడు ఒక సైనిక నియంత, అతడు అహ్మదియ్యత్‌ను క్యాన్సర్‌తో పోల్చేవాడు. అతడు అహ్మదీయులను చాలా హింసించాడు. చివరికి అహ్మదియ్యా ఖిలాఫత్‌ను ప్రత్యక్షముగా (36వ

(36వ పేజిలో చదువుము)

**బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదివించండి.**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పిరి:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మెరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక హింది, బెంగాళి, తెలుగు, మలయాలం, తమిళం వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన.

ఇట్లు

Tel: +91-1872-224757 Mobile.: +91 94170-20616 e-mail:managerbadrqnd@gmail.com

MANAGER
NAWAB AHMAD

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై ఏడు వ్యాజ్యములు, తమరి సత్యమునకు ఏడు నిదర్శనములు.

వ్యాసకర్త: నసీర్ అహ్మద్ ఆరీఫ్, మురబ్బి సిల్‌సిలా, నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయ, ఖాదియాన్.
(అనువాదం: ముహమ్మద్ జావేద్ అహ్మద్, ముఅల్లిమ్ సిల్‌సిలా & ఇన్స్‌పెక్టర్ బదర్. )

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు తెలిపెను.

వారి వద్దకు ఏ ప్రవక్త ఎప్పుడు వచ్చినను వారు అతనిని నీచముగా (పరిహసించు చుందురు) నిరాకరించు దాసులపై విచారము. అల్లాహ్ తాఆలా ఈ సూక్తిలో ప్రవక్తలను, అవతారులను , సందేశహరులను పంపు ఉద్దేశమును పరిపూర్ణం చేయుట క్రమంలో ఏదురయ్యే కష్టాలను, ఇబ్బందులను గురించి జాగురుత పరుస్తూ ఈ క్రమంలో అసహాస్యం, హేళన, భయంకరమైన క్రమ్ము చీకటి. ప్రమాదకరమైన కొండలు ఎదురైనప్పటికి వారి విశ్వాసము ఏ మాత్రము బలహీన పర్చలేరన్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలో వ్యతిరేకులు తమరిపై అసత్య నిరాదారమైన కేసులను వేసి చట్టపు చట్రంలో ఇరికించెందుకు అనేక విధాలుగా ప్రయత్నించినప్పటికి అల్లాహ్ తాలా అనుగ్రహంతో తమరు నిర్దోషిగా రావడం జరిగింది.

తమరి (అ) పై వ్యతిరేకుల వైపు నుండి ఏడు వ్యాజ్యములు (కేసులు) వేయడం జరిగినది. ఈ ఏడు కేసులు తమరి సత్యమునకు నిదర్శనములే. ఈ ఏడు కేసులను గురించి సంక్షిప్త వివరణ మీ ముందుంచడం జరుగుతుంది.

**వ్యాజ్యము నెం :1 (పోస్టాఫీసు వ్యాజ్యము.)**

1877 సం॥లో తమరి (అ)కి వ్యతిరేకముగా రవ్యారామ్ అనే క్రైస్తవుడు వ్యాజ్యమును వేయడం జరిగింది. ఈ వ్యాజ్యము తమరిపై మొదటిది. తమరు ఇస్లాం ప్రచారమునకై కలముతో యుద్ధయు చేస్తున్న కాలమది. ఇస్లాం సత్యమును గురించి అనేక వ్యాసములను వ్రాసి పుస్తక రూపంలో ప్రచురించేవారు. తమరు ఇస్లాం బోధనలను సమర్థిస్తూ ఒక వ్యాసమును వ్రాసి ప్రచురణ నిమిత్తము అమృత్‌సర్‌లోని ప్రెస్ కు ప్యాకెట్ రూపంలో పంపుతూ అందులో ప్రచురించమని కోరుతూ ఒక లెటర్ వ్రాయడం జరిగినది. ప్రెస్ యజమాని రెల్‌యా రామ్ అమృత్‌సర్‌లోని క్రైస్తవ మత మిషన్ సానుభూతి పరునిగా పేరు. అతడు ఆవేశంతో ఇదే అదనుగా భావించి పోస్ట్ చట్టం ప్రకారం ప్యాకెట్‌లో లేటర్ పెట్టడం నెరమని అందుకు ఐదు వందల రూపాయలు జరిమానా లేదా (6) నెలల వరకు జైలు ఖైదిగా శిక్ష అనుభవించాలి. ఈ విషయమును గురించి ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి తెలియదు.

రేల్‌యా రామ్ పిర్యాదు దారునిగా పోస్టాఫీస్ అధికారుల వావరా హుజూర్(అ)పై కోర్టులో కేసును నమోద్ చేసారు. హుజూర్ (అ) కోర్టులో కేసు నమోదును గురించి తెలియక ముందే రెల్‌యా రామ్ ఒకపామును తమరిని కాటు వేయుట కొరకు పంపడం మరియు తమరు ఆ పామును చేపను వలె కాల్చి తిరిగి పంపివేసినట్లు అల్లాహ్ తాలా స్వప్నములో తమరికి తెలిపెను. ఈ నేరము కారణంగా హుజూర్(అ) గుర్‌దాస్ పూర్ జిల్లాలో వివరణ కొరడం జరిగింది. ఈ కేసును గురించి అనేక మంది న్యాయవాదుల నుండి సలహాలు కోరగా ప్రతి ఒక్కరు ఈ కేసు నుండి నిర్దోషిగా బయట పడాలంటే ఆ ప్యాకెట్‌లో ఉత్తరం నేను పెట్టలేదని అబద్దము చెప్పడం తప్ప మరే మార్గం లేదని సూచించారు. తమరు (అ) న్యాయవాదులందరికి ఎట్టి పరిస్థితులలో అబద్దం చెప్పడం కుదరదన్నారు.

హజ్రత్ మసీహ్‌మౌవూద్ (అ)తరుపు న్యాయవాది షేక్ అలీ అహ్మద్ సాహెబ్ తెలుపుతూ నేను ఆ ప్యాకెట్‌లో ఉత్తరం పెట్టలేదని చెప్పుమని తమరిని అనేక మార్లు విన్నపించిన, బ్రతిమాలినా ఫలితం అత్యంత దారుణంగా ఉంటుందని, వంశ ప్రతిష్ట పరువు పోతుందని భయపెట్టినా సరే నిరాకరించేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారిని పోస్టాఫీస్‌కు చెందిన అధికారి కోర్టులో హాజరైన తర్వాత జడ్జీ హుజూర్ (అ) గారిని ఆ ప్యాకెట్‌లో ఉత్తరం మీరే పెట్టినారా అని అడగగా హుజూర్ (అ) వెంటనే ఆ ఉత్తరం నాదే. ప్యాకెట్ కూడ నాదే. కాని అందులో ఉత్తరాన్ని మాత్రం ప్యాకెట్ నుండి వేరు అని అనుకోలేదు. ప్రభుత్వాన్ని నష్టపరచడం నా ఉద్దేశముకాదు. జడ్జీ ఆ మాటలు విన్న వెంటనే అల్లాహ్ తాలా ఆ బ్రిటీష్ న్యాయమూర్తి హృదయాన్ని హుజూర్(అ) వైపు మళ్ళించడం జరిగినది. పోస్టాఫీస్ అఫీసర్ హుజూం (అ) గారికి వ్యతిరేకంగా ఎంత అరచిన అ న్యాయమూర్తి నో నో అంటూ అతని మాటలను నిరకారిస్తూ కేసును రద్దు చేయడం జరిగినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కోర్టు గది నుండి బయటకు వచ్చిన వెంటనే సత్యంపై స్థిరంగా ఉన్నందుకు కలిగిన అనుగ్రహము విజయమును గుర్తుకు చేస్తు దైవానికి కృతజ్ఞత తెలిపినారు.

హుజూర్ (అ) ఈ కేసుకు ముందే స్వప్నములో ఒక వ్యక్తి హుజూర్ (అ) టోపిని తోలిగించుట కొరకు తన చేతితో ప్రయత్నించగా హుజూర్ (అ) వారితో ఏమి చేస్తున్నావు అని అడగగా అతను ఆ టోపిని తమరి (అ) తలపైనే వదులుతూ మంచిది, మంచిది అనుచూ వెళ్ళిపోతాడు.

హుజూర్ (అ) తరువు న్యాయవాది ఎలగైనా శిక్షపడుతుందని భావించి కోర్టు నుండి వెళ్ళిపోయి తీర్పును విని ఆశ్చర్యాన్ని వ్యక్త పరుస్తూ తమ జీవితాంతం హుజూర్ గారి అభిమానిగా ఉన్నారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి మెదటి. పేజి 146)

**వ్యాజ్యము నెం 2, ఫాదర్ హెన్రి మార్టన్ క్లర్క్ వ్యాజ్యము.**

అహ్మదియ్య చరిత్రలో 1897 సంవత్సరము ఎల్లప్పుడు గుర్తుంచుకోదిగనది ఈ సంవత్సరంలో పండిత్ లేఖ్రాం హత్య జరిగినందున ప్రతత్యర్థుల వ్యతిరేకత వాతవరణం తీవ్ర స్థాయికి చేరుకున్నది. క్రైస్తవ పండితులు ఇదే అదునుగా భావించి భయంకరమైన పన్నాగాలతో హజ్రత్ అఖ్దస్ (అ)ను కేసులో ఇరికించడానికి అవకాశం దొరికిందనుకున్నారు. జంగే ముఖద్దస్ పోటి (అమృత్‌సర్ లోహజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు అబ్దుల్లాహ్ ఆథమ్ మధ్య జరిగిన రాత పూర్వక పోటి)లో క్రైస్తవులకు అతి ఘోరమైన ఓటమిని చవి చూడవలసి నందున ఇది వారిని ఉద్రేకతకు గురి చేసినది. ఫలితముగా క్రైస్తవ పండితులు అవకాశం దొరొకితే ప్రతికారం తీర్చుకొనుట కొరకు ఎదురు చూడసాగిరి. అదే సమయంలో వారి వద్దకు ఒక పోకిరి యువకుడు పేరు అబ్దుల్ హమీద్ చేరుకొనెను. ఇతను ముస్లిం నుండి క్రైస్తవునిగా మారి మళ్ళి హిందువుగా , మళ్ళి ముస్లింగా మారిన స్థితిలో ఖాదియాన్ కూడ వచ్చెను. హుజూర్(అ) చేతిలో బైత్ చేయుటకు సిద్ధమైనను హుజూర్ నిరాకరించెను. అందువలన అతను నిరాశతో

ఖాదియాన్ నుండి తిరిగి వెళ్ళిన తర్వాత క్రైస్తవుల మత గురువు ఫాదర్ హెన్రి మార్టిన్ క్లార్క్ వద్దకు చేరుకొని నేను ఖాదియాన్ నుండి ఇక్కడకు చేరుకున్నాను. నేను హిందు నుండి ముస్లింగా మారి ప్రస్తుతం క్రైస్తవునిగా మారుదాం అనుకుంటున్నానని అబ్దుల్ హమీద్ నోట వెంట ఖాదియాన్ నుండి రావడం అనే మాట వినగానే చాలా తెలివిగా ఒక పథకం ప్రకారం అతన్ని ఎరగా వాడుకొని హుజూర్ (అ) పైన హత్య కేసు నమోద్ చేయాలని పన్నాగం పన్నిరి. క్రైస్తవ మత గురువులు అబ్దుల్ హమీద్‌ను నిన్ను మిర్జా గులాం అహ్మద్ (అ) డా, మార్టన్ క్లర్క్‌ను హత్య చేయడానికి పంపించాడాని చెప్పాలని ఒత్తిడి తేవడం జరిగినది.

క్రైస్తవ మత గురువుల ఒత్తిడి మేరకు తప్పని సరి పరిస్థితులలో అబ్దుల్ హమీద్ వారు చెప్పిన విధముగా వారికి అనుకూలంగా ఒక ప్రకటన రాసెను. దానిపై ఏనమిది మంది ఫాదర్లు సాక్షి సంతకం చేసారు. క్రైస్తవ ఫాదర్లు అబ్దుల్ హమీద్‌ను నిన్ను మార్టన్ క్లర్క్‌ను మతమార్చాడానికి పంపాడని కాని నేను మార్టెన్ క్లర్క్‌ను చూడగానే నా ఉద్దేశం మారిపోయినదని కోర్టులో తెలపాలని అనిరి. ఫాదర్ మార్టిన్ క్లర్క్ ఈ వ్యాజ్యమును గురించి అబ్దుల్ హమీద్‌ను తన వెంట అమృతసర్ జిల్లా మెజిస్ట్రేట్ కోర్టులోకి తీసుకవెళ్ళి సెక్షన్ 107 క్రింద కేసు నమోదు చేయించిరి. అలాగే అబ్దుల్ హమీద్‌కు ముందుగానే ఏవైతే నేర్పించారో అవే మాటలను మార్టెన్ క్లర్క్ రాత పూర్వకంగా కోర్టులో ప్రవేశపెట్టిరి. కేసు చాలా సున్నితమైనదిగా భావించి, పిటీషన్ వేసినది తన మతానికే చెందిన వారైనందున జిల్లా మెజిస్ట్రేట్ అమృత్‌సర్ విచారణను వెంటనే క్రమినల్ సెక్షన్ 114 క్రింద హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పై అరెస్టు వారెంట్ జారి చేసిరి. ఈ కోర్టులో విచారణ తర్వాత శత్రువులు అబ్దుల్ హమీద్‌ను తదుపరి విచారణ కొరకు సిద్ధం చేయుటకై సన్నాహాలలో భాగంగా ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి సేవలను వినియోగించుకొనిరి. ఫలితంగా శత్రువులు మిర్జా సాహెబ్‌ను హత్య కేసులో శిక్షపడుతుందని పరస్పర సంతోషాన్ని వ్యక్తపరిచిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి ఈ కేసును గురించి ఎటువంటి సమాచారం లేదు. దేవుని దయ వలన జారి చేయబడిన వారెంటు పేపర్లు ఎక్కడో అదృశ్యమైనవి. కొన్ని రోజుల తర్వాత జిల్లా మెజిస్ట్రేట్‌కు జారి చేసిన ఉత్తర్వు చట్టానికి వ్యతిరేకమైనదని జిల్లా అమృత్‌సర్ మెజిస్ట్రేట్ ఏ దోషిపై కూడ వారెంట్ చేయు అనుమతి లేనందున కేసును అమృత్‌సర్ నుండి గుర్‌దాస్ పూర్ తరలించిరి. గుర్‌దాస్ పూర్ నుండి హజ్రజ్ అఖ్దస్ (అ) పేరుపై నోటిసు జారి అయినది. 10 ఆగష్టు 1898న డిప్యూటి కమీషన్ ఆధీనంలో హాజరు కావాలని తెలిపిరి. అదే రోజు ఉదయం బటాల వెళ్ళిరి. ప్రయాణంలో కేసును గురించి ప్రస్తావన జరిగినప్పుడు తమకు ముందుగానే అల్లాహ్ తలా వైపు నుండి దీనిని గురించి వార్త అందినదని, దైవానుగ్రహం సహాయం కొరకు ఎదురు చూస్తున్నామని అందుకొరకే దేవుని భవిష్యవాణి వచ్చినందున మేము సంతోషంగా ఉన్నామని తుది ఫలితం ఎంత గొప్పగా ఉండునని సన్నిహితులకు ఎలాంటి భయానికి గురవలిసిన అవసరం లేదని తెలిపిరి.

(కితాబుల్ బరియ్యా ప్రచురణ 1, పుట 237).

క్రైస్తవులతో ఆర్యులు కూడ కలిసారని అలాగే మౌల్వి ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి కూడ వారితోనే ఉన్నాడని ప్రస్తావన వచ్చినది. హుజూర్ గారు తెలిపిన దేమనగా, " మనతో దేవుడు ఉన్నాడు వారితో లేదు. అల్లాహ్ తాలా తన నిర్ణయాన్ని మనకు తెలియజేసి యున్నాడు. మనం అల్లాహ్‌పై నమ్మకము కలిగి యున్నాము. ఒకవేళ ప్రపంచమంత ఈ వ్యాజ్యములో మనకు వ్యతిరేకమైనను అణువంతైన బాధ కలగదు. అల్లాహ్ తాలా వైపు నుండి శుభవార్త అందిన తర్వాత కూడ అనుమానించినట్లయితే అది తప్పే అవుతుంది.

(హయాతే అహ్మద్ సంపుటి 4, పేజి 597-598).

హజ్రత్ అఖ్దస్ తమ భవదీయులతో పాటు బటాలలోని తపాలా బంగ్లా చేరి కోర్టు రూమ్‌లో అసీనులైరి. తమరి కొరకు డిప్యూటి కమీషనర్ విలియం మాన్టింగ్ డగ్లస్ సాహెబ్ కుర్చిని ఏర్పాటు చేసిరి. కోర్టు బయట వ్యతిరేకుల సమూహంతో పాటు మౌల్వీ ముహ్మద్ హుస్సేన్ బటాల్వీ చేరుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి చేతికి సంకెళ్ళు పడతాయని సంతోషంతో వేచి చూడసాగిరి. కొంత మంది సాక్షులను ప్రవేశ పెట్టిన తర్వాత తాము స్వయంగా సాక్షము చెప్పుట కొరకు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ కోర్టు ప్రాంగణంలో ప్రవేశించిరి. కాలి కుర్చి కొరకు చూడసాగిరి. న్యాయమూర్తిని ఉద్దేశించి హుజూర్ కుర్చి అని అడిగెను. డిప్యూటి కమీషనర్ రాజగులాం హైదర్ ఖాన్ సాహెబ్ కోర్టు అధికారిని మౌల్వీ సాహెబ్ గారికి అదికారుల ముందు కుర్చి లభించునా లేదా ? అని అడగగా వారు జాబితాను పరిశీలించి ఇందులో వీరి పేరు లేదని తెలిపిరి. దీనిపై డిప్యూటి కమీషనర్ స్పందించి మీకు ప్రభుత్వం తరపు కుర్చిని కేటాయించలేదని, నిల్చొని సాక్ష్యము చెప్పుమని తెలిపిరి. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తమ సాక్ష్యములో సాధ్యమైనంత వరకు వీలైనన్ని నిందలు మిర్జా సాహెబ్‌పై వేసిరి.

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ సాక్ష్యం తర్వాత కోర్టు నుండి బయటకు వచ్చి ఆవరణలో ఉన్న కాలి కుర్చి పై ఆసీనులైరి. కెప్టెన్ పోలీస్ నుండి అనుమతి లేదని అక్కడున్న కానిస్టేబుల్ వారిని కూర్చి నుండి లేపెను. అక్కడ నుండి మౌల్వీ సాహెబ్ దగ్గరున్న బట్టల మూటపై కూర్చోసాగిరి. బట్టల యజమాని వారు కూర్చునేలోపు ఒక ముస్లిం అయి పచ్చి అబద్దాలు చెప్పావని, దయ చేసి మా వస్త్రాలను అపవిత్రం చేయకని అనసాగిరి. మౌల్వీ నూరోద్దిన్ సాహెబ్ (మొదటి ఉత్తరాధికారి ) నిల్చోని మౌల్వీ సాహెబ్ చెయ్యి పట్టుకొని మీరు మా వద్ద కూర్చోండని వారితో పాటు కూర్చోబెట్టుకొనిరి. అబ్దుల్ హమీద్ సాక్ష్యము వివరణ ఇచ్చిన తర్వాత మిష్టర్ డగ్లస్ అబ్దుల్ హమీద్ సాక్ష్యం, ముహమ్మద్ ముస్సేన్ బటాల్వీ సాక్ష్యముపై ఆధారపడి యున్నదని గుర్తించిరి.

వాదనల అనంతరం ఇంకా తీర్పు వెలవడక ముందే కోర్టు ముగిసింది. డిప్యూటి కమిషనర్ సాహెబ్ దగ్గర నుండి వ్యాజ్య పత్రాలు తీసుకోను అధికారి రాజ గులాం హైదర్ ఖాన్ తెలుపుతూ నేను మిష్టర్ విలియం డగ్లస్‌ను తీవ్ర ఆందోళనలో ఉండుట గమనించితిని. కారణమడగగా వారు నేను మిర్జా గారి ముఖం చూసినపటి నుండి ఒక దేవదూత మిర్జా సాహెబ్ వైపు చేయి చూపుతూ ఈ యన దోషి కాదని చెబుతున్నది. వారిని పరిశీలిస్తే తప్పులేదని తెలుస్తుంది. కోర్టు వాదనలు ముగిసిన తర్వాత కూడ ఈ పని నేను చేయలేదని ఈ ఆరోపణలు అసత్యమని మిర్జా సాహెబ్ ముఖం నాతో చెబుతున్నట్లు కనిపిస్తుంది. ఈ పరిస్థితి నన్ను అయోమయానికి గురి చేసిందని తెలిపిరి. దీనిపై డిస్ట్రిక్ సూపరిండెంట్ పోలీస్ మిష్టర్ లెమన్ చంద్ సాహెబ్ స్పందించి సాక్షిని మీరు ఫాదర్ల దగ్గర ఉంచుట తప్పిదమే. వారు సాక్షికి ఏమి నేర్పితే అదే అతను ఇక్కడ చెప్పును. వెంటనే మిష్టర్ డగ్లస్ అబ్దుల్ హమీద్‌ను కస్టడిలోకి తీసుకోవాలని ఆదేశించిరి.

ప్రత్యర్థులు అబ్దుల్ హమీద్‌కు తన ప్రకటనకు కట్టుబడి ఉండాలని తన ప్రకటనను మార్చవద్దని తెలిపిరి. కాని మాస్టర్ లెమన్ చంద్ సాహెబ్ అబ్దుల్ హమీద్‌ను ఉద్దేశించి అనవసరముగా సమయాన్ని వృధా చేయవద్దని వాస్తవాన్ని తెలియజేయాలని తెలిపిరి. ఆ వెంటనే అబ్దుల్ హమీద్ కాళ్ళపై పడి ఏడుస్తూ మొత్తం జరిగినది కోర్టుకు వెల్లడించెను. తన సాక్ష్యము తిరిగి రాయడం జరిగింది. ఇంత వరకు జరిగినదంతా కుట్రలో భాగమని స్పష్టముగా ఇంతకు ముందు నేను చెప్పిన మాటలు నేర్పించడం వలనే ఒత్తిడి చేయడం వలనే చెప్పడం జరిగినదని వివరణ ఇవ్వడం జరిగినది.

20 ఆగష్టున మళ్ళీ కోర్టు విచారణ జరిగెను. అబ్దుల్ హమీద్ ప్రభుత్వ సాక్షి వలే కోర్టులో వాస్తవికతను బయట పెట్టిన సందర్భములో ఫాదర్లు మరియు వారి సహచరుల కాళ్ళ క్రింద భూమి లేకుండా పోయిన పనైనది. ఫాదర్ మార్టిన్ క్లర్క్ కూడ తమ తుది వివరణలో తన అమాయకత్వాన్ని ప్రదర్శించడానికి అటు ఇటు చూస్తూ అసలు విషయం బయట పడినందున ఏమి చేయలేక నిలుచుండిరి.

23 ఆగష్టు 1897నమిష్టర్ విలియం మానిటిగో డగ్లస్ హజ్రత్ అఖ్దస్ (అ)ను పూర్తిగా నిర్దోషిగా తీర్పునిస్తూ కేసుకు సంభందించినంత వరకు గులాం అహ్మద్‌కు సంభందించి శాంతి భద్రతల భాధ్యత పూర్తిగా మార్టిన్ క్లర్క్ స్వయంగా వహించవలసి ఉన్నదని తీర్పునిస్తూ నిర్దోషిగా విడుదల చేయడం జరుగుతుందని తెలిపినారు. తీర్పు ఆనంతరం మార్టిన్ క్లర్క్ నిండు సభలో నవ్వుతూ హుజూర్ (అ) శుభాకాంక్షలు తెలియజేసిరి. ఇప్పుడు మీరు మార్టిన్ క్లార్క్‌పై వ్యాజ్యము వేయవచ్చునని అనగా నేను ఎలాంటి వ్యాజ్యము వేయదలచుకోలేదని నా వ్యాజ్యము ఆకాశంపైనే నని విశ్వాస భరితమైన సమాధానమిచ్చిరి.

(హయాతే అహ్మద్ , సంపుటి 4, పేజి 602)

ఇదే విధముగా ఈ ఆపద కొన్ని దినములలో ముగిసెను. మరియు దేవుని సహాయముతో గుర్తుగా మారెను. తమరికి దేవునిపై ఉన్న నమ్మకం, విశ్వాసం ఏ విధమైన ఆపదలు, సునామి, భూకంపాలు గాలులలో మార్చలేవని మరోసారి రుజువు అయినది. (తారీకే అహ్మదియ్యత్ సంపుటి 1, పేజి 620).

**వ్యాజ్యము నెం: 3, ఆదాయ పన్ను వ్యాజ్యము.**

అల్లాహ్ తాలా సహకరము, ధన సహాయము:

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)తో అల్లాహ్ తాఆలా సహకారము, ధన సహాయము ఎల్లప్పుడు కల్గి యున్నది. ఈ పరిస్థితి చూసి కొందరు అసూయతో తమరి(అ)ది రాబడి ఎక్కువగా ఉన్నా కూడ చట్ట నియమానుసారము ఆదాయపు పన్ను చెల్లించ కుండా ప్రభుత్వ రాబడికి నష్టాన్ని చేకూర్తున్నాడని ఆరోపణలు చేసారు. 1898 సం॥లో కొందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)పై పంజాబ్ ప్రభుత్వానికి 72,000/- రూపాయలకు గాను 167.50 పై పన్ను విధించాలని కేసును నమోద్ చేసారు.

డాక్టర్ మార్టిన్ క్లర్క్ అనుచరులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ మన మొదటిది తప్పినది కాని ఈ కేసు ద్వారా నైనా తీరం చేరుకుంటుంది. అల్లాహ్ తాలా తన ప్రియ దాసునికి గౌరవము, ధనములో అభివృద్ధి కల్గించు సంకేతము అందులో దాగివున్న విషయము వారికి తెలియదు.

ఈ కేసు ఒక హిందూ రెవన్యూ అధికారి ఆధీనంలో నున్నది. హజ్రత్ అఖ్దస్ (అ) తరుపు న్యాయవాది జూన్ 20న 1898 సంలో అదే సందర్భంలో హుజూర్ ముబారక్ మస్జిద్‌లో సభ్యులతో రాబడి, ఖర్చులను గురించి చర్చిస్తుండగా తమరి (అ) స్వప్నావస్థ స్థితిలో హిందూ రెవన్యూ అధికారి బదిలి అయినట్లు చూడడం జరిగినది. ఈ స్వప్నావస్థతో పాటు విజయానికి సంబంధించిన శుభవార్త పూర్తి చేసే పరిస్థితులు ఏర్పడడం జరిగినది.

(హయాతే అహ్మద్ సంపుటి 5, పేజి 49)

ఆ వెంటనే హిందూ తహసిల్‌దారు బదిలీ అయి వారి స్థానంలో ముస్లిం వ్యక్తి మున్షి నాజ్‌దీన్ సాహెబ్ బాగ్‌బాన్ పూరి బటాలా రావడం జరిగినది. తమరు ఆగష్టు 1898న ఖాదియాన్ చేరుకొని హజ్రత్ మిర్జా గులాం గారి ఆదాయం, సంపద, రాబడిని గురించి రహస్యంగా పరిశోధన చేసి వివరణాత్మకంగా నివేదికను మిష్టర్ ఎఫ్.టి. డెక్సన్ కలెక్టర్‌జిల్లా గుర్‌దాస్‌పూర్ గారికి డెల్హౌసి పంపినారు. నివేదికలో మిర్జా గులాం అహ్మద్ సాహెబ్ ఆదాయమునకు సంభందించిన వివరాలు వ్యవసాయం, తోటల నుండి వచ్చు ఆదాయంపై ఆదాయపు పన్ను వర్తిస్తుందని తెలుపుతూ ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కొంతమందితో కలసి దర్యాప్తు చేయగా మిర్జా గులాం అహ్మద్ సాహెబ్‌కు సొంత ఆదాయం ఎక్కువగా ఉందని తెలిసిందన్నారు. మున్షి తాజ్‌దీన్ సాహెబ్ తమ నివేదిక చివరలో మిర్జాగులాం అహ్మద్ ఒక అత్యున్నతమైన వ్యక్తిత్వం గలవాడని ఉన్నత వంశానికి చెందిన వాడని స్వయంగా ఉద్యోగని, ధనవంతుడని ఆదాయం ఉన్నదని , ఆదాయపు పన్ను పరిదిలోనే ఉన్నదని ఆ నివేదికలో తెలిపినారు.

కలెక్టర్ మిష్టర్ ఎఫ్.టి డెక్సన్ నివేదికను పరిశీలించి మిర్జా సాహెబ్ భూమిలో పండే పంట రాబడి, ఆదాయంపై ఆదాయపు పన్ను మినహాయింపునిస్తూ వారు అందులో ఆదాయాన్ని ధార్మిక కార్యకలాపాలకు ఉపయోగించడం జరుగుతుందని మిర్జా సాహెబ్ ఉన్నతమైన వ్యక్తి అనే విషయంలో ఏలాంటి సందేహం లేదని తెలుపుతూ ఆదాయాపు పన్ను నుండి విడుదల చేస్తున్నామని తమ నిర్ణయాన్ని తెలిపినారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పేజి నెం 15)

మార్టిన్ క్లార్క్ వ్యాజ్యములో పరాజయం చవి చూసిన తర్వాత మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ దాని ప్రతీకారంగా తీవ్ర వ్యతిరేకతకు పూనుకున్నారు. అప్పుడు వారి స్నేహితుడు మౌల్వీ అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ లూధియాన్వి మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ సాహెబ్ ద్వారా హజ్రత్ మిర్జా కు బేషరతుగా బటాలలో ముబాహిలా విజ్ఞప్తి చేసినారు. దానిని హజ్రత్ సాహెబ్ స్వీకరించారు. మరియు ఒక ఉత్తరం ద్వారా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ బేషరతు ముబాహిలా కై ఆహ్వానించినారు. మరియు రెండు వందల రూపాయల బహుమతిని సూచించిరు. జమాఅత్ సభ్యులు ఆనందోత్సవాలను చూస్తూ ముహమ్మద్ హుస్సేన్ సాహెబ్ గెలుపొందితే ఈ ముబాహిలా బహుమతి రుసూమ్ రెండువేల ఐదు వందల ఇరవై ఐదు రూపాయల ఐదు అణాల వరకు వెళ్ళింది. మరియు గౌ॥ షేక్ యాఖూబ్ అలీ సాహెబ్ తురాబ్ అక్టోబర్ 1898లో ముబాహిలా కై అహ్వాన కర పత్రాన్ని ఇలా ప్రచురించారు. “ రా వచ్చి వీరునివై ముబాహిలా చేసి నీ అంగీకారాన్ని నవంబర్ 1898 వరకు తెలియజేప్పు” ఇందులో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ సాహెబ్ అహ్వానాన్ని స్వీకరించకుండా దుర్భాషలాడసాగారు. మరియు అబుల్ హసన్ తెబ్బి, ముల్లా ముహమ్మద్ బఖ్ష్ జఅఫర్ ఫిట్లీ తరపున వారు దూషణలతో నిండిన కరపత్రాన్ని ప్రచురించినారు. ఆ దూషణలతో నిండిన కర పత్రం హుజూర్ కు అందగా వారు (అ) ఈ క్రింది విధముగా కరపత్రాన్ని ప్రచురించినారు.

"ఆ కరపత్రము ఇప్పుడు నా ముందే ఉన్నది, నా మధ్య ముహమ్మద్ హుస్సేన్ మధ్యలో నీవే తీర్పునివ్వు మని అల్లాహ్ తాలాతో దుఆ చేసినాను. ఓనా మహోన్నతుడైన పరిపాలకుడా! ముహమ్మద్ హుస్సేన్ తన పత్రిక ఇషాఅతు సున్నహ్‌లో పదే పదే నా పట్ల అసత్యవాది, దజ్జాల్ మరియు మోసగాడు అనే పదాలను వాడినాడు. కావున నీ దృష్టిలో నేను అటువంటి వాడినే అయితే మరియు అసత్యవాదిని మోసగాన్ని అని నన్ను నీచమైన వానిగా చాలా దూషించినారు. ఓనా దైవమా! నీ దృష్టిలోను నేను అటువంటి వాన్నే అయితే నీవు నాపై 15 మాసాల్లో 15 సెప్టెంబర్ 1898 నుండి 15 జనవరి 1900 వరకు నీచంగా నన్ను చంపు, మరియు వారి గౌరవాన్ని గొప్పతనాన్ని బహిర్గతం చెయ్యి. ఒకవేళ నీదృష్టిలో నాకు గౌరవం మర్యాద ఉంటే నా కోసమే ఈ నిదర్శనాన్ని చూపు. ఈ ముగ్గురిని (మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ సాహెబ్, అబుల్ హసన్ తిబ్తి సాహెబ్ మరియు ముల్లా ముహమ్మద్ బఖ్ష సాహెబ్ జాఫర్ జట్లీ) నీ అగౌరవంతో నాశనం చెయ్యి ఆమీన్, సుమ్మ ఆమీన్.

నేను చేసిన ఈ దుఆలకు సమాధానంగా క్రింది దైవవాణి అందినది. "నేను దౌర్జన్యపరున్ని అవమానపర్చి అభాసుపాలు జేస్తాను. మరియు వాడు తన చేయ్యికోసుకుంటాడు."

ఇదే అల్లాహ్ యొక్క తీర్పు దీని సారంశం ఏమిటనగా కర పత్రములో ప్రస్తావించబడిన ఇరు వర్గాలు.. దైవాజ్ఞకు లోబడే ఉంటారు. వీరిలో ఎవరు అసత్యవంతుడోవారే అవమానానికి గురిఅవుతాడు.

ఈ కర పత్రంపై జాఫర్ 30 నవంబర్ 1898 న దూషణలతో కూడిన కర పత్రాన్ని ప్రచురించినాడు. అందులో హుజూర్‌ని తిరస్కరిస్తూ వారి ఆగ్రహాన్ని వెళ్ళగక్కినారు. ఇరు వార్గల సత్యాసత్యాలపై అల్లాహ్ బాధ్యత తీసుకున్నందు వల్ల మహనీయ హుజూర్ గారు 1898లో ఒక సంచికను రాజే హఖీఖత్ ను వ్రాసి తమ సంఘానికి ఇలా ఉపదేశించారు. "దైవభీతిని అనుసరిస్తూ వ్యర్థ మాటలకు పోటిగా వ్యర్థ మాటలనే మాట్లాడకుము. మరియు దూషణలకు, దూషణలతోనే సమాధానం ఇవ్వకండి. మీరు చాలా దూషణలను వినాల్సి ఉంటుంది. కాని నిశ్శబ్ధంగా ఉండండి, దైవభీతి పుణ్య దృష్టితో అల్లాహ్ దృష్టిలో సహాయ కారులుగా ఉండండి. దైవభీతిని, సహనాన్ని వీడకండి. ఏవరి పక్షపాతం వహించనని (దైవ) న్యాయస్థానములో ఈ వ్యాజ్య దస్త్రాలు ఉన్నాయి. మరియు గర్వాన్ని ఇష్టపడడు. కావున నేను మీతో చెప్పేదేమిటంటే దైవ దూషణకై భయపడండి. మరియు జాలి, దయా ఓర్పు మరియు పట్టు విడుపులను అవలంభించండి. దైవభీతిని పెంపొందించుకోండి. అల్లాహ్ దైవభీతి గల వారిని వృధా చేయడు." (రాజే హఖీఖత్ మొదటి ప్రచురణ పుట 2)

ఈ మధ్యలోనే మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఓటమికి అనేక సాధనాలు సిద్ధమయ్యాయి. అందులోని ఒక సంఘటన : మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ ప్రభుత్వంతో ప్రసన్నం చేసుకునేందుకై తన ఆంగ్ల పత్రికలో అంతిమ యుగపు ఇమాం మహ్దీ భవిష్యవాణులను పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు వ్రాస్తూ మహ్దీ వస్తారని తెలుపే హదీసులన్నీ విశ్వసించదగినవి కావని భావిస్తున్నాను అన్నారు. మరియు ప్రభుత్వం పట్ల తన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఇషా అతుసున్నలో ప్రకటన జారీ చేసినారు. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ కేవలం ప్రపంచ లాభాపేక్షతో కూడిన వ్యవహారాలను గమనించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) డిసంబర్ 1898లో భారత పండితులను ఫత్వా ఇవ్వాలని కోరుతూ "ఏ వ్యక్తి అయితే ఇమాం మహ్దీకి సంబంధించిన హదీసులన్నింటినీ పూర్తిగా తిరస్కరిస్తున్నాడో వాటినన్నింటిని పనికి రానివనీ వ్యర్థమని భావిస్తున్నాడో అటువంటి వ్యక్తిని అహ్లే సున్నత్ వల్ జమాఅత్ ఋజుమార్గంపై వున్నాడని భావిస్తారా? అని అడిగినాడు. అప్పుడు సర్వ పండితులు ఏకగ్రీవంగా ఇలా వ్రాసారు. "ఈయన (ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ) ప్రథమ అవిశ్వాసి మార్గభ్రష్టుడు, మార్గ భ్రష్టం చేయువాడు, మోసకారి మరియు అహ్లే హదీస్ జమాఅత్ బహిష్కృతుడు మరియు అసత్యుడు, దూషితుడు. అప్పుడు హుజూర్ ఉలమాల ఫత్వాను వివరిస్తూ ఒక కర పత్రాన్ని ప్రచురించి పంచినారు. అందులో వారు (అ) ఇలా వ్రాసినారు.

"మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ నన్ను దూషిస్తూ , అవమాన పర్చినాడు. మరియు నన్ను కాఫిర్ , మోసగాడు మరియు అసత్య వాది, నాస్తికుడు అంటూ ఇదే విధమైన అవిశ్వాస ఫత్వానునాపై పంజాబ్ మరియు భారతదేశ మౌల్వీలతో వ్రాయించినారు. ఇప్పుడు ఆ పంజాబ్ మరియు భారత దేశ మౌల్వీలే వారిపట్ల కూడ ఇదే ఫత్వాను ఇచ్చినారు."

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం పై మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తన ఆంగ్ల పత్రికలో ప్రభుత్వ ద్రోహి అని నింద వేసినారు. మరియు ఆంగ్లేయ ప్రభుత్వం ఎనమిది సం॥లలోనే అంతమవబోతుందని దైవవాణిని ప్రచురించినారని వారి(అ) పై వ్రాసినారు. అప్పుడు 1898లో హుజూర్ (అ) ఒక పుస్తకం కష్ఫ్ అల్ ఘితఅ ప్రచురించినారు. మరియు అందులో నాపైమోపబడిన దేశ ద్రోహి నింద కేవలం అబద్ధమని సుస్పష్టం చేస్తూ, నేను ఏ పుస్తకం కర పత్రములో ఆ యొక్క దైవవాణిని ప్రచురించినానో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ ను ఋజువు అడుగ వలసిందిగా కోరినాను. ప్రభుత్వం మొదట ఇటు దృష్టి పెట్టలేదు. కాని మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ యొక్క రహస్య ఆంగ్ల పత్రిక ప్రచురణపై వారికి నాలుగు బిరుదులను ప్రధానం చేసింది. మరియు వారి వార్తల వల్ల ప్రభుత్వం కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)పై చర్యకు సిద్ధమైంది. మరియు ఒక ఆంగ్ల కెప్టెన్ పోలీస్ మరియు పోలీస్ ఇన్స్‌పెక్టర్ (రానా జలాలుద్దీన్ సాహెబ్) కానిస్టేబుల్ ఒక బృందాన్ని తీసుకొని సాయంత్రానికి ఖాదియాన్ చేరుకున్నారు. కెప్టెన్ అన్నారు. మేము మీ ఇంటిని సోదా చేయాలి. మీకు అఫ్ఘనిస్థాన్ చక్రవర్తి అమీర్ అబ్దుర్రహ్మాన్ ఖాన్‌తో రహస్య సంబంధాలు ఉన్నాయని మాకు సమాచారం అందింది. హుజూర్ గారు "ఇది అవాస్తవం నేను ఆంగ్లేయ ప్రభుత్వ నీతి నిజాయితీ మరియు శాంతి భద్రతలు, మత స్వాతంత్ర్యాన్ని మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాను. అన్నారు. అయితే మీరు నిస్సందేహంగా సోదాలు చేసుకోవచ్చు గాని ఇప్పుడు మేము నమాజ్ చేసుకోవాలి గనక, మీరు కొద్ది సేపు వేచి ఉండండి అన్నారు. పోలీస్ కెప్టెన్ అందుకు ఒప్పుకున్నారు. మౌల్వీ అబ్దుల్ కరీమ్ సాహెబ్ అజాన్ ఇచ్చి మఘ్‌రిబ్ నమాజ్ చేయించినారు. వారి (ర) ఖుర్ఆన్ పఠనంలో చాలా ఆకర్షణీయత ఉండటం చేత దైవశక్తి గల వాక్కులను ఆలకించి కెప్టెన్ ఆశ్చర్యపోయినాడు. మరియు నమాజ్ ముగిసిపోగానే లేచి నిలబడి హజ్రత్ (అ)తో అన్నారు. మీరు నీతివంతులు. దైవభీతి గలవారని, మీరు సత్యవంతులనీ మరియు మీ శత్రువులు మీపై తప్పుడు నిందమోపినారనీ నేను నమ్ముతున్నాను అన్నారు. మరియు సోదాలు చేయ్యాలనే ఆలోచనలను విరమించుకుని మిర్జా సాహెబ్‌పై మోపిన నిందలు అసత్యమని ప్రభుత్వానికి నివేదికను సమర్పించినారు.

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ సాహెబ్ గారు ముబాహిలాహ్

ఆహ్వానంపై సమాధానం లేకుండెను. వారు తన పరాజయాన్ని గమనించి ఏదో ఒకటి చేయ్యటం ప్రారంభించినారు. మరియు 13 మాసాల పరాజయం కాలం నిర్ణయించుటతో తప్పించుకునేందుకు సాకులు వెతుకుతున్నారు. ఒక సేవ మార్గాన్ని ఎంచుకొని మిర్జా సాహెబ్ పండిత్ లేఖ్రాం వలే నా అంతానికై ఏర్పాటు చేసినాడు. నా అనుమానం ప్రకారం వారి సత్యం మరియు భవిష్యవాణి సత్యమైనవని నిరూపించుటకు నన్ను హత్య చేయిస్తాడని ఒక పదునైన కత్తిని ప్రజలకు చూపుతూ సామాన్యులను రెచ్చగొట్టటం మొదలు పెట్టాడు. కావున తనకు పిస్టోల్ మరియు ఒక తుపాకి ప్రాణ రక్షణ కొరకు ఇవ్వాలని బటాలా పోలీస్ స్టేషన్‌లోని ఉప కమీషనర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. బటాలా పోలీస్ స్టేషన్‌లో హజ్రత్ (అ) తీవ్ర వ్యతిరేకి ముహమ్మద్ బఖ్ష్ ఉప ఇన్స్‌పెక్టర్‌గా ఉండేవాడు. మిర్జా గులామ్ అహ్మద్‌కు పాస్టర్ హెన్రీ మార్టిన్ క్లర్క్ వ్యాజ్యములో నిర్దోషిగా విడుదల చేస్తూ కెప్టెన్ డగ్లస్ ఇక ముందెన్నడు ఇటువంటి కరపత్రం భవిష్యవాణి గాని చెయ్యరాదని తీర్పునిచ్చినాడు. కానీ మిర్జా సాహెబ్ ఇప్పుడు మళ్ళీ భవిష్యవాణిని చేసి తీర్పును ధిక్కరించి నందువల్ల శాంతి భద్రతలకు విఘాతం కల్గే ప్రమాదం ఉన్నదని నివేదిక సమర్పించినాడు. ఈ నివేదికను మరియు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ లైసెన్స్‌కై దరఖాస్తును డిప్యూటి కమిషనర్ 5 జనవరి 1899న విచారణకు పిలిచినారు. అప్పుడు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ వారి అనుయాయులు వ్యాజ్యంలో గెలుపుకై తీవ్రంగా కృషి చేయసాగినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు ఈ విషయాలన్ని తెలిసినప్పటికీ వారు ఎలాంటి ఆందోళన చెందలేదు. ఈ వ్యాజ్యములో పాల్గొనెందుకై హుజూర్ (అ) గుర్దాస్‌పూర్ వెళ్ళి తమ సంఘ సభ్యులతో కలసి న్యాయస్థానానికి వెళ్ళినారు. మరియు 12 గంటల వరకు న్యాయస్థానంలోనే వేచియున్నారు. ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ న్యాయవాది విజ్ఞప్తి మేరకు వ్యాజ్యాన్ని 11 జనవరికి వాయిదా వేసినారు. హుజూర్ (అ) గారు 11 జనవరి న మళ్ళి గుర్దాస్ పూర్ వచ్చి కోర్టులో హజరైనారు. ఈ రోజు ప్రతిపక్షం వారి వాదనలు జరిగినాయి. మరియు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ తన వాగ్మూలంలో నేను పండిత్ లేఖ్రాం హత్యతో భయభ్రాంతులకు గురైనాను. నా ఆత్మ రక్షణ కోసం కత్తిని దగ్గర పెట్టుకుంటున్నాను. అలాగే మిర్జా సాహెబ్ గారి 1898 కరపత్రం నాకు మరింత భయాన్ని కల్గించింది.

దీని తర్వాత హజ్రత్ మిర్జా సాహెబ్ వాంగూలంలో పండిత్ లేఖ్రాం భవిష్యవాణి వారి ఇష్టప్రకారం మరియు వారి రాత పూర్వక విజ్ఞప్తి మేరకే జరిగింది. పండిత్ లేఖ్రాం పేషావర్ నుండి ఖాదియాన్‌కు వచ్చి రెండు నెలలు ఉండి దూషించాడు. మరియు పండిత్ లేఖ్రాం నాగురించి కూడా కర పత్రాన్ని ప్రచురిస్తూ నీవు మూడు సంవత్సరాలలో గత్తర వ్యాధితో మరణిస్తావని భవిష్యవాణి ముందుగా ప్రచురించాడు. ఇరువార్గల వాగ్మూలాల తర్వాత పోలీస్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ ఇలా సాక్ష్యమిచ్చారు.

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా ,
జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

గుర్దాస్‌పూర్‌కు ముందు నేను లాహోర్ జిల్లా పోలీస్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసినాను. పండిత్ లేఖ్రాం హత్య జరిగినప్పుడు నేను అక్కడే ఉన్నాను. అయితే మిర్జా గులాం అహ్మద్‌కు ఈ హత్యతో సంబంధం ఉందనే అనుమానం సాధారణంగానే అందరికి ఉండేది. కావున ఇరు వర్గాల వాగ్మూలాల ప్రకారం శాంతికి విఘాతం కలిగే అనుమానం ఏమాత్రం లేదు.

ఈ వాగ్మూలాల తర్వాత ఈ వ్యాజ్యము 27కు వాయిదా పడి వాదనలు వినేందు కోసం దారివాల్‌ను ఎంపిక చేసినారు. ఈ సమయంలో ఆత్మ రక్షణ కొరకు హజ్రత్ (అ) ఒక సవివరనాత్మక వ్యాసాన్నీ వ్రాసి ఆగ్లంలో ముద్రించి న్యాయస్థానానికి అందించినారు. అందులో వారు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ, అబ్దుల్లాహ్ ఆథమ్ మరియు పండిత్ లేఖ్రాం గురించి గల తన భవిష్యవాణుల వాస్తవాన్ని సవివరంగా పేర్కొన్నారు. మరియు నా కరపత్రంలో వారి ధన మాన ప్రాణాలకు అపాయం కల్గించే అంశాన్ని తన భవిష్యవాణుల్లో గలదనే విషయాన్ని ఖండించినారు. మరియు నేను ఒక గౌరవమైన ఉత్తమ వంశానికి చెందినవాడిని అని వివరిస్తూ తమ వంశ ప్రతిష్ఠ, తమ సంఘపు స్థాయిని గురించి తెల్పి, తాను స్వయముగా శాంతి భద్రతల సందేశాన్ని తీసుకువచ్చానని వివరించినారు.

(తబ్లీఘ్ రిసాలత్ సంపుటి 7, పుట 24)

హుజూర్ గారు 27 జనవరి 12 గంటలకు న్యాయస్థానానికి విచ్చేసారు. హజ్రత్ (అ) తరుపున ముందు న్యాయవాది హజరైనారు. కాని మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తరుపు నుండి ఒక క్రొత్త లాయరు మిస్టర్ హార్‌బర్ట్ వాదనలకై వచ్చినారు. మరియు చట్ట ప్రకారం ఒకే పేశీలో వ్యాజ్యపు వాదనలు వినరాదు అని సాకు చూపినారు. కావున 14 ఫిబ్రవరి తేదిని వ్యాజ్యానికై నిర్ణయించినారు. ఈ రోజు ఉపకమీషనర్ ముందుగా హజ్రత్ (అ) వివరణను వినాలని ఆజ్ఞాపించినారు. కావున మరల నోటీస్ పంపాలని ఆజ్ఞాపిస్తూ మొదటి చర్యలను కొట్టివేసినారు.

3 ఫిబ్రవరి 1899 హుజూర్ (అ) గారికి స్వప్నం ద్వారా అల్లాహ్ తాలా మీరు విడుదల అవుతారని శత్రవులు పరాజయం పాలై తను లక్ష్యాన్ని చేరలేరని శుభవార్తను అందించినాడు.

(హఖీఖతుల్ మహ్దీ పుట 10)

చివరికి 14 ఫిబ్రవరి రానే వచ్చేసింది. వారు గుర్దాస్‌పూర్‌కు వెళ్ళినారు. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మరియు వారి స్నేహితులు ఈ రోజు మా శత్రువు కోర్టు బోనులో దోషిగా తేలుతాడువారికి గొప్ప విజయం లభిస్తుందని సంతోషపడుతున్నారు. కానీ న్యాయమూర్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నాగరిక రచనలకు పోటిగా హుహమ్మద్ హుస్సేన్ బటాల్వీ గారి దుర్భాషపూరితమైన కరపత్రాలను పరిశీలించి ఆశ్చర్యపోయి పోలీసులు చాలా కష్టంగా సిద్ధం చేసిన వ్యాజ్యాన్ని కొట్టేసినారు.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

మరియు ఒక ఒప్పంద పత్రంపై ఇరు వర్గాల వారు తమ వ్యతిరేకుల గురించి మరణం మొదలగు మనస్సును గాయపర్చే వ్యాస భవిష్యవాణులు చేయరాదు. ఏ ఒక్కరు మరొక్కరిని కాఫిర్ అవిశ్వాసి మోసగాడు అసత్యవంతుడు మరియు అబద్దీకుడు అనరాదు. ఎవరు ఇంకెవ్వరినీ ముబాహిలకై ఆహ్వానించరాదు. ఒకరికి వ్యతిరేకముగా మరొకరు జాలిని ప్రదర్శించాలి. మరియు దూషణలు దుర్భాషల నుండి దూరం ఉండాలి.

హజ్రత్ (అ)తో మిష్టర్ జే.ఎమ్ డూయి వ్యాజ్యాన్ని కొట్టేస్తూ ఇలా అన్నాడు.

ముహమ్మద్ హుస్సేన్ మరియు వారి స్నేహితులు మీ గురించి ప్రచురించిన నీచమైన దూషణలపై మీరు న్యాయస్థానం నుండి న్యాయాన్ని కోరుకునే హక్కు మీకు ఉంది. నష్టపరిహారం కోరే హక్కు కూడ ఉంది. వారు (అ)పై వేసిన ఈ వ్యాజ్యములో దైవ నిర్ణయం ప్రకారం వారి భవిష్యవాణి ప్రకారం నిర్దోషిగా విడుదలైనారు. కాని ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తీవ్ర అవమానం జరిగింది. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 26)

**5వ వ్యాజ్యము.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) 1897 జనవరిలో క్రైస్తవులకు ఒక వెయ్యి రూపాయల బహుమానం ప్రకటన ఇచ్చారు. అందులో వారు ఇలా పేర్కొన్నారు. యేసు భవిష్యవాణుల కంటే, నా భవిష్యవాణులు మరియు నిదర్శనాలు ఎక్కువగా ఉన్నాయి. ఏ పాస్టర్ అయినా నా భవిష్యవాణుల కంటే యేసు చిహ్నాలే ఎక్కువగా ఉన్నాయని నిరూపిస్తే వారికి నేను ఒక వెయ్యి రూపాయలు బహుమతిగా ఇస్తాను. కానీ ఇందుకై ఏ క్రైస్తవుడు ముందుకు రాలేదు. కాని ఒక ముస్లిం పండితుడు అస్ఘర్ అలీ హుస్సేన్ గుడ్‌గావ్‌ంలో లాలా జ్యోతి ప్రసాద్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు వ్యతిరేకముగా అభియోగాన్ని మోపుతూ ఈ సవాలును నేను స్వీకరిస్తున్నానని ఎందుకంటే నేను కూడ హ॥ ఈసా (అ)ను విశ్వసిస్తాను గనక ఒక రకంగా నేను క్రైస్తవుడినే కావున మిర్జా సాహెబ్ గారి ప్రకటన ప్రకారం నాకు ఒక వెయ్యి రూపాయలు ఇప్పించాలి అని పిర్యాదు చేసినారు.

ఆమ్ వార్త పత్రిక మరియు సత్ ధర్మ మొదలగు హిందూ పత్రిక ఇది తెలిసి, దీని పై వారు విస్తృతమై న వ్యాసాలను వ్రాసినారు.

కేసు సమన్లు ఖాదియాన్ అందినాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గౌ॥ మౌల్వీ ముహమ్మద్ ఎం.ఏ మిర్జా ఖుదా బఖ్ష్ (ర) మరియు మిర్జా అఫ్జల్ బేగ్‌ను కేసు చూసుకోవలసిందిగా గుడ్‌గావ్ం పంపినారు. లాలాజ్యోతి ప్రసాద్ సాధారణ విచారణ తర్వాత కేసును కొట్టేసినారు. మరియు ఈ కేసు వాదించదగినది కాదు. కానీ ఈ విధంగానైనా హజ్రత్ మిర్జా సాహెబ్ గారిని దర్శించుకో వచ్చునని నేను భావించినాను కానీ వారు రాలేదు. కావున నేను ఈ కేసును కొట్టేస్తున్నాను అన్నారు.

**ఆరవది మౌల్వీకరీమొద్దిన్ వ్యాజ్యము :**

(మౌల్వీ కరీమొద్దిన్ గారితో మొదటి వ్యాజ్యం) మౌల్వీ కరీమొద్దీన్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హకీమ్ ఫజల్ దీన్ సాహెబ్‌కు ఇలా ఉత్తరాలు వ్రాసినారు. పీర్ మహర్ అలీ షాహ్ గోల్డవి సైఫ్ చిష్తియాలు పుస్తకం వాస్తవంగా మోల్వీ ముహమ్మద్ హసన్ ఫైజీ విజ్ఞాన చౌర్యం, దీనికి ఆధారంగా పీర్ సాహెబ్ కరీమొద్దిన్‌కు హస్తిగోల్డ నుండి పంపిన కార్డును హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు పంపినారు. ఆ సమయంలో వారు (అ) నుజూలే మసీహ్ పుస్తకాన్ని వ్రాస్తున్నారు. ఆ ఉత్తరాలను హుజూర్ గారు ఆ పుస్తకములోను పొందుపర్చినారు. మరియు అల్ హకం పత్రిక ఎడిటర్ కూడ వాటిపై ఒక వ్యాసాన్ని ప్రచురించినారు. అందులో వీటి ప్రతులను కూడ ఇచ్చినారు. వీటి ముద్రణ తరువాత మౌల్వీ కరీమొద్దిన్ జిహలమ్ పత్రికలో ఒక వ్యాసాన్ని ప్రచురించారు. అందులో ఆ ఉత్తరాలన్నీ కల్పితమనీ నేను మిర్జా సాహెబ్ గారి అర్హతను పరీక్షించడానికి మోసం చేసినాననీ, ఇంకా మిర్జా సాహెబ్ చేసేదంతా అబద్దం మరియు మోసమనీమరియు తన ప్రకటనతో వారు అసత్యుడు, మోసగాడు అని వ్రాసినారు. మౌల్వీ కరీమొద్దీన్ వ్యాసంపై తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకునెందుకై న్యాయస్థానానికి వెళ్ళే అవకాశం ఉన్నప్పటికీ వారు (అ) ఓర్పుతో మౌల్వీ కరీమొద్దీన్ ఈ వ్యాసాన్ని స్వయంగా ఖండిస్తారని ఒక నెల వరకు వేచి చూసినప్పటికీ ఖండించలేదు. అప్పుడు జియా ఉల్ ప్రేస్ ఖాదియాన్ యజమాని హకీమ్ ఫజలొద్దీన్ కరీమ్‌దీన్‌కు విరుద్ధముగా గుర్దాస్‌పూర్‌లో అభియోగ పత్రాన్ని దాఖలు చేసినారు. మౌల్వీ కరీమొద్దీన్ ఇంకా ప్రచురణ దశలో ఉన్న నుజూల్ మసీహ్ పుస్తక పుటలను చూపినారు. అప్పుడు హకీం ఫజల్‌ద్దీన్ తాను ఆ ప్రెస్ యజమానిగా ఈ పుస్తకం నా ఆస్థి, ఇది ఇంకా పూర్తిగా ప్రచురితం కూడ కాలేదు. కావున ఇది దొంగిలించానని మౌల్వీ కరీమ్‌ద్దీన్ పై రెండవ అభియోగ పత్రాన్ని దాఖలు చేసిన వ్యాజ్యపు వాదనలు జరుగుతున్నాయి. కావున మౌల్వీ కరీమొద్దీన్ దాన్ని తన దగ్గర పెట్టుకోవడం అపరాదమే అవుతుంది. ఎందుకంటే అల్‌హకమ్ పత్రిక ఎడిటర్ గౌ॥ షేక్ యాకూబ్ అలీ తురాబ్‌కు వ్యతిరేకంగా వ్యాజ్యాన్ని దాఖలు చేసినారు. ఇలా మౌల్వీ కరీమొద్దీన్‌పై మూడు అభియోగా పత్రాలు దాఖలు అయినాయి. ఈ అభియోగాలకు సమాధానంగా మౌల్వీ కరీమొద్దీన్ సైతం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అబ్దుల్లాహ్ కశ్మీర్ మరియు షేక్ యాఖూబ్ అలీ తురాబ్ గార్లపై జిహలమ్ లోని రామ్ సన్సార్ చంద్‌గారి న్యాయస్థానంలో అభియోగ పత్రాలను దాఖలు చేసినారు. ఈ వ్యాజ్యములో హుజూర్ మరియు సహబాల పైనా వారెంట్లు జారీ అయినాయి. మరియు

ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

SUFI AHMAD

Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

17 జనవరి 1903న విచారణ రోజుగా నిర్ణయించబడింది. ఈ వ్యాజ్యముపై వ్యతిరేక పత్రికలు అంతులేని ఆనందాన్ని వ్యక్తం చేసినాయి.

జిహ్లమ్ ప్రయాణానికి ముందు మొదట "మవాహిబుర్రహ్మాన్" అను పుస్తకాన్ని ప్రచురించాలి. ఈ వ్యాజ్యంలో విజయం లభిస్తుందనే అల్లాహ్ యొక్క భవిష్యవాణి ఈ పుస్తకంలో ఉంది. ఈ పుస్తకం జనవరి 15న ముద్రణ పూర్తి అయినది. హజ్రత్ (అ) జిహ్లమ్‌కు ప్రయాణమై నిర్ణీత తేదీనా జిహ్లమ్ చేరుకొని మూడు గంటలకు న్యాయస్థానానికి చేరుకున్నారు. ఆ తరువాత వ్యాజ్యపు కార్యక్రమమం ప్రారంభమైంది. మరియు హుజూర్ (అ) లాయర్లు చట్టపరంగా కరీమ్‌దీన్‌కు కేసువేసే హక్కేలేదని ప్రశ్నను లేవనెత్తారు. ఎందుకంటే మరణించిన వారి దగ్గరి బంధువులు కాదు. మెజిస్ట్రేట్ 19 జనవరి ని తీర్పురోజుగా నిర్ణయించారు. అలాగే ఇరు వర్గాల వారు జిహ్లమ్‌లో ఉండవలసిన అవసరం లేదు, లాయర్ల సమక్షంలోనే తీర్పునిస్తామని తెల్పినారు. అప్పుడు హుజూర్ (అ) ఖాదియాన్‌కు తిరిగి విచ్చేసినారు. ప్రకటించిన ప్రకారం న్యాయస్థానం 19 జనవరి 1903న తీర్పునిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను విడుదల చేసింది. మరియు మౌల్వీ కరీమొద్దీన్ యొక్క అభియోగాలను త్రోసి పుచ్చినది. తీర్పులో ఈ విధముగా పేర్కొంది. ముహమ్మద్ హసన్ ఫైజి యొక్క విధవరాలు, పిల్లలు ఉండగా చట్టం ప్రకారం మౌల్వీ కరీమొద్దీన్‌కు కేసులు వేసే అధికారం లేదు. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ మౌల్వీ కరీమొద్దీన్ జిహలమ్ సెషన్ కోర్టులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హకీమ్ ఫజల్‌దీన్ అల్‌హకమ్ పత్రిక ఎడిటర్ మౌల్వీ అబ్దుల్లాహ్ పై అభియోగ పత్రాన్ని దాఖలు చేసినారు. కానీ దాన్ని సైతం త్రోసి పుచ్చినారు. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు వారి అనుయాయులు గౌరవముగా విడుదల అయినారు.(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 251).

1903 డిసెంబర్‌న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మౌల్వీ కరీమొద్దీన్ సాహెబ్ వాదనకు సమాధానమును తమరి విశ్వాసములను గురించి నిర్దిష్ట ఒక విషయ సూచికను కోర్టులో ప్రవేశ పెట్టిరి. అందులో హుజూర్ (అ) తన పరిచయమిస్తూ ఇలా తెల్పినారు. "నేను మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్, మహ్దీ మౌవూద్ మరియు ఈ కాలపు ఇమాం, ముజద్దిద్ మరియు ఛాయరూప ప్రవక్త సందేశహరుణ్ణి"

(రిసాల అల్ ఫుర్‌ఖాన్ జులై 1942)

14 జనవరి 1904న గుర్‌దాస్ పూర్‌లో విచారణ వుండెను. కాని హుజూర్ అఖ్దస్(అ) తమ అనారోగ్యం కారణంగా కోర్టుకు హాజరు కాలేక డాక్టర్ సర్టిఫికెట్ కోర్టులో సమర్పించగా తమరికి ఒక నెల రోజుల సెలవు దొరికెను. కేసు చాలా క్లిష్ట దశలో ఉండెను. ఎందుకంటే వ్యాజ్యము మెజిస్ట్రేట్ లాల చంద్‌లాల్ సాహెబ్ కోర్టులో ఉండెను. వారు ప్రత్యక్షముగా శత్రుత్వాన్ని ప్రదర్శించుచుండిరి. లాల చంద్‌లాల్ ఎలాగైనా చేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను కనీసం ఒక్క రోజైనా జైల్లో గడిపేలా చేయాలనే కుట్ర విఫలమైనది. దీనిని గురించి ఆర్యులు ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేసి అందులో ఇతను మన లీడర్ పండిత్ లేఖ్రాంను హత్య చేసిన హంతకుడు, ఇప్పుడు మీ చేతిలో ఉన్నాడు. సంఘము యొక్క దృష్టి అంతయు మీవైపే చూస్తుంది. ఒకవేళ మీరు ఈ అవకాశాన్ని వినియోగించనిచో సంఘము మొత్తానికి శత్రువైతారని మెజిస్ట్రేట్‌పై ఒత్తిడి తేవడం జరిగింది. దీనిపై లాల చందులాల్ సాహెబ్ స్పందిస్తూ నా చేతిలో ఉంటే నేను మిర్జా సాహెబ్ మరియు వారి అనుచరులందరిని నరకానికి పంపేవాడిని, కాని నా చేతిలో ఏమిలేదు. అయినను నేను నాశక్తి సామర్థ్యలొడ్డి రాబోయే (పేషి) వివరణ సందర్భంలోనే కోర్టులోనే చర్య తీసుకునేల అమలు పరుచటకై ప్రయత్నించెదను. ( అనగా జమానత్ (హామి)ని స్వీకరించకుండా బందిగా చేసి జైలులో వేయుట) మున్షీ ముహమ్మద్ హుస్సేన్ సాహెబ్ స్వయముగా జమాత్ వ్యతిరేకులై ఉండిరి. వారు గుర్‌దాస్ పూర్ కోర్టులో కార్యదర్శిగా ఉండిరి. వారు కూడ తమ ఆర్య మిత్రులతో కలసి ఆ మీటింగ్ జరిగే ప్రదేశానికి చేరుకొని, ప్రత్యక్షంగా ఆ సభలో పాల్గొనకపోయినప్పటికి తమ ఆర్య మిత్రుని కారణంగా ఒకవైపు నుండి ఆ సభలో జరిగే మాటలు వింటూ ఉండిరి. తిరిగి వచ్చి డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ గారికి జరిగినదంతా వివరిస్తూ నేను జమాఅత్‌కు వ్యతిరేకినే కాని ఒక గొప్ప వంశాన్ని హైందవుల చేతిలో అవమానానికి గురవడాన్ని నేను చూడలేనని తెలిపెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి ఈ విషయమును గురించి తెలిపిరి. హుజూర్ గుర్‌దాస్ పూర్ చేరుకొని డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ గారిని తమ గదిలోకి పిలిపించి ఆర్యులు సభలో తనపై జరిపిన కుట్రను వివరించిరి. ఎప్పుడైతే వేటాడాలనే పదం రాగానే హుజూర్ (అ) వెంటనే లేచి నిలబడిరి. తమ కన్నులు మెరిసెను. మరియు ముఖం ఎరుపు రంగులోకి మారెను. తమరు (అ) ఇంకను తెలిపెను. నేను తన వేటనా! నేను వేటను కాదు, నేను సింహాన్ని , దేవుని సింహాన్ని, దేవుని సింహంపై చెయ్యి వేయగలరా? అలా వేసి చూడుము! అని ఈ మాటలు పలుకుతుంటే తమరి ఆ శబ్దానికి గది బయట ఉన్న వారు ఒక్కసారిగా ఉలిక్కిపడిపోయారు. మెజిస్ట్రేట్ ప్రతిసారి తన వ్యతిరేక వైఖరిని ప్రత్యక్షముగా కొనసాగించసాగిరి. ఫలితముగా హుజూర్ (అ) కేసును వేరే కోర్టుకు బదిలి చేయుటకు విజ్ఞప్తి చేసిరి. కాని అది ఆమోదించబడలేదు. తిరిగి మళ్ళీ ఈ కేసు లాల చంద్‌లాల్ సాహెబ్ కోర్టులోకి వచ్చెను. ప్రస్తుతం కేసు చాలా సున్నిత దశలోకి చేరెను. ఈ సందర్భములోనే గుర్‌దాస్‌పూర్‌లో హుజూర్ (అ)కు ఆరోగ్యం దెబ్బ తినడం జరిగింది. అనారోగ్య కారణంగా తమరు (అ) నెల రోజులు కోర్టుకు హాజర్ కాలేకపోయిరి. విచారణ జరుగుతూనే ఉన్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరుపున ఖాజి కమాలొద్దీన్ సాహెబ్

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**124వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**
**షేఖ్ బాబూ జి, ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, కృష్ణా జిల్లా, (ఆంధ్ర ప్రదేశ్).**

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**124వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**
**ముహమ్మద్ మహబూబ్ అలి,**
**జిల్లా అధ్యక్షులు, తూర్పు గోదావరి (ఆంధ్రప్రదేశ్).**

మరియు మౌల్వీ ముహమ్మద్ అలీ సాహెబ్ గారు కేసును వాదించడం జరుగుతున్నది.

చివరికి లాల చందలాల్ సాహెబ్ 10 ఎప్రిల్ 1904 తేదిన హాజార్ కావాలని నిర్ణయించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఆరోగ్యం కుదుట పడిన తరువాత కోర్టులో హాజరైన రోజే తమ ప్రణాళిక ప్రకారం హుజూర్ అఖ్దస్‌ను జైలుకు పంపవచ్చునని శత్రువులు న్యాయమును అణిచివేతను తీవ్రతరం చేస్తూ అందరూ ఒక్కటై చూడసాగిరి. దైవం తన దాసునికి సహాయంనకు పూనుకునెను. ఫలితంగా లాల చందలాల్ సాహెబ్ ను ఆ స్థానం నుండి తొలిగించి ముల్తాన్‌కు (మున్‌సిఫ్) గా పంపించిరి.

అక్కడ కొన్ని రోజులు గడిచిన తర్వాత పెన్షన్ పొందుతూ లుధియాన చేరుకొనిరి. అక్కడ వారి మానసిక పరిస్థితి చెడి పరిస్థితి విషమంగా మారి చివరికి అతను ఈ ప్రపంచమును విడిచి వెళ్ళెను.

లాల చందలాల్ సాహెబ్ జరిగిన పరిస్థితియే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సత్యమునకు ఒక వెలుగుతున్న (చిహ్నమయ్యేను) సంకేతమయ్యేను. ఎందుకంటే దీనిని గురించి తమరు (అ) ముందుగానే భవిష్యవాణి చేసిరి. ఒకసారి కేసు సందర్భములో అహ్మదియేతరులు హుజూర్ గారి దగ్గరకు వచ్చి హుజూర్ లాలా చందలాల్ సాహెబ్ గారి ఉద్దేశం తమరిని ఖైదు చేయటమే కదా! అని అనిరి. తమరు (అ) అప్పుడు క్రింద పడుకుని ఉండిరి. తమరు ఒక్కసారిగా లేచి కూర్చొని " నేను అయితే చందులాల్‌ను తన కోర్టు (కుర్చిలో) పదవిలో చూడడం లేదని" తెలిపిరి. (అల్ హకమ్ 14 జులై 1935)

లాల చందూలాల్ సాహెబ్ గారి స్థానంలో వచ్చిన మెజిస్ట్రేట్ కూడ హిందువే. వీరి పేరు మెహ్తా ఆత్మరామ్. వీరైతే ముందున్న మెజిస్ట్రేట్ కంటే ఎక్కువగా ద్వేషాన్ని ప్రదర్శించినారు. ఫలితంగా హైందవుల, క్రైస్తవుల సన్నిహితునిగా మారి బహిరంగం గాను, ప్రత్యక్షంగాను తమ ద్వేషాన్ని ప్రదర్శించినారు. మరియు తొందర తొందరగా విచారణ తేదీలు వేయడం మొదలు పెట్టినారు. ఫలితంగా హుజూర్ (అ) మాటి మాటికి గుర్‌దాస్ పూర్ ప్రయాణం చేయవలసి వచ్చేది.

కేవలం ఈర్ష్య, ద్వేషం వల్లనే కేసును పొడిగించిరి. మరియు అబద్ధీకుడు అనే పదము మీద మాత్రమే వాదనలు జరిగేవి. విచారణ వెంట వెంటనే ఉండడం వలన హుజూర్ (అ) గుర్‌దాస్‌పూర్‌లోనే ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ పరిస్థితిని గమనిస్తున్నటు వంటి కొంత మంది మంచి స్వభావం గలవారు. ఇరువురి మధ్య సంధి కుదుర్చుటకు ప్రయత్నించిరి.

ఒక బృందం మౌల్వీ కరీమొద్దీన్ సాహెబ్‌తో కలసి హుజూర్ (అ) గారి వద్దకు వచ్చి సంధిని గురించి వివరించిరి. " మౌల్వీ కరీమొద్దీన్ సాహెబ్ గారు కోర్టులో ఏ ఉత్తరాలు వారివి కావన్నారో అవి వారివే అని అంగీకరించినప్పుడే శాంతి యుతంగా సంధి జరుగునని హుజూర్ (అ) తెలిపిరి. న్యాయమూర్తి దృష్టి మీపై అంత మంచిగా లేదని ప్రతినిధి బృందం హుజూర్‌కు తెలిపెను. న్యాయమూర్తి ఏం చేస్తాడు. నాకు శిక్ష విధిస్తాడు అంతేకదా! అని తమరు వెల్లడించిరి. ఇది విన్న ప్రతినిధి బృందం వెనుకకు తిరిగి వెళ్ళెను. ఈ విధముగా శాంతి సంధికి గల అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. (తబ్లీఘే రిసాలత్ సంపుటి 10, పేజి 44)

దీర్ఘకాల కోర్టు విచారణ తర్వాత విచారణ ప్రక్రియ మళ్ళీ ప్రారంభమైనది. విచారణ అనంతరం లాలా మెహ్తా ఆత్మరామ్ సాహెబ్ 1వ తేది సెప్టెంబర్ 1904న తీర్పును ప్రకటించుచున్నట్లు తెలిపిరి. కాని ఆ తర్వాత మొదట తెలిపిన తేదికి బదులుగా అక్టోబర్ 8వ తేదిన తీర్పును వెల్లడించిరి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు 500 రూపాయల జరిమాన మరియు హకీం ఫజల్‌దీన్ సాహెబ్ గారికి 200 రూపాయల జరిమాన విధించిరి. ఒకవేళ డబ్బులు చెల్లించని యెడల 6 నెలల జైలు శిక్షను విధించిరి. తీర్పు సమయంలో కోర్టులో పోలిసుల మొత్తం నిర్వహణ యున్నది. అక్టోబర్ 8వ తేది శనివారం రోజు కావున మెజిస్ట్రేట్ ఎంతో చాకచక్యంగా తన హువ్యంలో భాగంగా తీర్పుకు ఈ రోజు నిర్ణయించిరి. తర్వాతి రోజు సెలవు మరియు తీర్పు కూడ కోర్టు సమయం ముగించడానికి కొన్ని నిమిషాల ముందు ప్రకటించిరి. హజ్రత్ అఖ్దస్ (అ) వైపు నుండి వెంటనే జరిమాన సొమ్ము చెల్లించలేని కారణంగా శనివారం, ఆదివారం రెండు రోజులు జైలులో గడిపేలా చేయాలనే శత్రువుల ఉపాయాన్ని నిర్వీర్యం చేస్తూ అల్లాహ్ తాలా హుజూర్ (అ) సహాయక బృందంలోని యువకుల మనస్సులో తీర్పు రోజున డబ్బులు తమ వెంట తీసుకు వెళ్ళాలనే ఆలోచనను కలిగించినాడు. నవాబ్ ముహమ్మద్ అలీఖాన్ సాహెబ్ గారు తీర్పు కన్న ఒక రోజు ముందే 900 రూపాయలు గుర్‌దాస్‌పూర్ పంపించిరి. ఈ విధంగా తీర్పు వెలువడిన అనంతరం వెంటనే ఖాజ కమాలొద్దీన్ సాహెబ్ జరిమాన నగదును చెల్లించిరి. ఫలితముగా లాల మెహ్తా ఆత్మరామ్ మరియు వారి సహచరుల ప్రణాళికలు, ఎత్తుగడలు నీరుగారి పోయాయి. లాలా మెహ్తా ఆత్మరామ్ సాహెబ్ కూడ లాలా చందలాల్ వలే దేవుని ఉద్రేకత నుండి తప్పించు కోలేక పోయిరి. దైవ సేవకునితో క్రూరంగా వ్యవహరించి నందుకు గాను కోర్టు విచారణ జరుగుతున్న సమయంలోనే హజ్రత్ అఖ్దస్ (అ) భవిష్యవాణి ప్రకారం అతని ఇద్దరు కుమారులు ఒకరి తర్వాతా ఒకరు 20,


SEELIN
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి
124వ జల్సా సాలాన ఖాదియాన్
" శుభాకాంక్షాలు "
దుఆలు కోరు వారు:
షేఖ్ సుల్తాన్, ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యా, తూర్పు గోదావరి, (ఆంధ్రప్రదేశ్).



అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి
124వ జల్సా సాలాన ఖాదియాన్
" శుభాకాంక్షాలు "
దుఆలు కోరు వారు:



అజీజ్ ఖాన్ పఠాన్, జమాఅత్ అహ్మదియ్యా ఖాదియాన్, (పంజాబ్).

25 రోజుల వ్యవధిలో చనిపోయారు. ఆ బాధతో అతను సగం పిచ్చివాడిగా మారిన ఫలితంగా అతని కుటుంబమంతా దు:ఖ సాగరంలో మునిగిపోయెను. హుజూర్ గారు " ఆత్మా రామ్ పుత్ర శోఖంతో ధు:ఖ సాగరంలో మునిగి ఉండునని ముందుగానే ఈ కలను గూర్చి జమాత్ సభ్యులకు వినిపించి యుండిరి. (హఖీఖతుల్ వహి పేజి 121, 122).

1904 నవంబర్ 5వ తేదిన మిస్టర్ ఎ.ఐ హరిసాహెబ్ డివిజనల్ న్యాయమూర్తి అమృత్‌సర్ వారి కోర్టులో ముందుగా ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మౌల్వీ కరీమొద్దీన్ సాహెబ్ తరుపు నుండి అప్పీలు చేయడం జరిగినది. వ్యతిరేకుల వైపు నుండి ప్రభుత్వం న్యాయవాదిని నియమించినది. దేవుని శుభవార్త ప్రకారము 1905 జనవరి 7వ తేదిన డివిజనల్ న్యాయమూర్తి అమృత్‌సర్ గారు హజ్రత్ అఖ్దస్ (అ)పై వేసిన ఆరోపణల నుండి నిర్ధోషిగా తీర్పునిస్తూ మౌల్వీ కరీమొద్దీన్ సాహెబ్ గారి విన్నపాలను తిరస్కరించిరి. ఈ తీర్పు ప్రారంభ దశలోనే అయిపోవల్సినది. అనవసరంగా సమయాన్ని వృధా చేసారని తీర్పులో పేర్కొంటూ ఈ కారణంగా ఇద్దరు నిరపరాదులను అనగా మిర్జా గులాం అహ్మద్ మరియు హకీమ్ ఫజల్ దీన్ సాహెబ్ నిర్ధోషులని తెలుపుతూ జరిమానను కూడ తిరిగి ఇవ్వాలని తీర్పునివ్వడం జరిగినది. ఫలితంగా జనవరి 24వ తేదిన ప్రభుత్వ నిధి నుండి వీరి జరిమాన నగదు తిరిగి ఇవ్వబడినది. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పేజి 277)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)పై ఈ ఏడు వ్యాజ్యములు వారి వ్యతిరేకుల వైపు నుండి వేయడం జరిగినది. ఇందులో తమరి ప్రత్యర్థులు చాల అవమానానికి గురై నాశనమైరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సత్యము, విశ్వసనీయత, కాంతివంతంగా బహిర్గతమయ్యేను. వ్యతిరేకులు తమరిని ఇబ్బంది పెట్టడానికి ఏ అవకాశాన్ని వదలలేదు. దైవ సహకారం సహాయం ఎల్లప్పుడు తమరితో ఉండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తెలిపిరి.

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మసీహ్ మౌవూద్ గారికి "అస్సలాము అలైకుం" పంపిరి. వాస్తవముగా హజ్రత్ ముహమ్మద్ (స) గారి వైపు నుండి ఇదొక భవిశ్యవాణి. ప్రజలకు తెలుపు సాధారణ " సలాం" కాదు. ఏ విధముగానైతే వ్యతిరేకుల వైపునుండి బాధలు, కష్టాలు ఉద్భవించినప్పుడు తమరిని కాఫిర్ (అవిశ్వాసి) మరియు దజ్జాల్ (పచ్చి అబద్దీకుడు) అని ఆరోపిస్తూ మరియు గౌరవానికి ప్రాణానికి నష్టం కలిగించే ఉద్దేశాలతో వారు ప్రయత్నించిరి. దైవం ఆ విషయంలో వారిని అసంపూర్ణంగా ఉంచెను. వారి నుండి తమరు (అ) భద్రంగా ఉండిరి. తమరు " అస్సలాము అలైకుం" భావము ప్రకారము గౌరవంగా క్షేమంగా కాపాడబడిరి. " (తోఫ గోల్డ్వియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పేజి 131)

ఇంకను తెల్పిరి. అన్ని విధాల దాడులలో శత్రువులు అసంపూర్ణులుగానే మిగిలిరి. ఉరి తీయుటకు అనేక ప్రణాళికలు చేసిరి. ప్రతి యొక్క ఆపద సమయంలో నా దైవం నన్ను రక్షించెను. నన్ను గూర్చి ఆయన గొప్ప గొప్ప అద్భుతాలు మహిమలను చూపించెను. మరియు ధృడమైన హస్తములతో సహకరించెను. (చష్మాయే మసీహ్ , రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 354)

ఈ ఏడు వ్యాజ్యములు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి వ్యతిరేకుల పోటిలో లభించిన సహాయం, సహకారం అండదండలు తమరి సత్యమునకు ప్రత్యక్ష సంకేతములు.

(సమాప్తం)

(27వ పేజి తరువాత చదువుము)

నష్టపర్చాలనే దురుద్దేశంతో దుర్మార్గపు నిర్ణయాలు జారి చేసినాడు. కాని అల్లాహ్ తాలా మహత్వపూర్వకముగా నాలుగవ ఖలీఫా గారిని సురక్షితముగా లండన్ చేర్చినాడు. మరోవైపు ఈ కాలపు ఫిర్ఔన్ ముబాహిల వలన తన సైనికుల సమేతముగా అద్భుతమైన విమాన ప్రమాదానికి గురై అతని శరీరంలో ఏ ఒక్క భాగం కూడ గుర్తుపట్టని రీతిలో గాలిలో కలసి పోయింది. ఇదే సత్యము. ఆది నుండి కూడ ఫిర్ఔన్, హామాన్ లాంటి వారి అంతము ఇలానే జరుగుతు వస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు. వారి పొరపాటు ఇది. నా వినాశనాన్ని కోరుట దురదృష్టం. దేవుడు స్వయముగా తన హస్తాలతో నాటిన వృక్షాన్ని నేను. నన్ను నాశనం చేయాలనుకునేవారు. ఖారూన్, యహూదా, ఇస్కర్‌యూతి, మరియు అబూజహల్ వలే అంతమగుదురు. ఓ ప్రజలారా! మీరు నిశ్చయముగా అర్థం చేసుకోండి. అంతిమము వరకు నాకు సహాయపడు హస్తము నా వెంట గలదు. మీ పురుషులు, మీ స్త్రీలు, మీ యువకులు, మీ వృద్దులు మరియు మి చిన్నవారు, మీ పెద్దవారుఅందరు కలసి మూకుమ్మడిగా నన్ను చంపడానికి దుఆ చేయండి. సజ్దాలు చేసి చేసి మీ ముక్కులు అరిగిపోయినా చేతులు తిమ్మిరి పట్టినా సరే అల్లాహ్ తాలా మీ దుఆలు అసలే స్వీకరించదు. అతడు తన లక్ష్యాన్ని సాధించే వరకు ఆగడు. (తోహఫ గోల్డ్వియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట )

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ఉపదేశిస్తున్నారు.

" దేవుని ముందు పూర్తిగా మోకరిల్లుము. తద్వారా దుర్మార్గుని, కౄరత్వం పూర్తిగా నాశనమగును. మనం మన రాత్రుల బాణాలను ప్రత్యేకించి వదిలినట్లేయితే అల్లాహ్ తాలా తప్పక అసాధారణ చిహ్నములు బహిర్గత పర్చును. మన దేవుడు సత్యవాగ్దానాలు చేయువాడు. హజ్రత్ మసీహ్ (అ) దావా కాలం నుండి నేటి వరకు వ్యతిరేక సుడిగాలులు వీస్తూనే ఉన్నాయి. ద్వితీయ ఖిలాఫత్ కాలంలో ఇహ్‌రార్‌లు ఖాదియాన్‌ను ఇటుకలతో ఇటుకను వాయించుదుమని హెచ్చరించారు. మరొకరు అధికార మధంతో అహ్మదీయులు జోలే పట్టుకొని పోవాలి అని విర్రవీగాడు. కాని ఫలితమేమైనది?. నేడు అహ్మదియ్య జమాఅత్ 200 దేశాలలో స్థిరపడింది. ఈ జమాఅత్ దేవుడు ఏర్పాటు చేసిన జమాఅత్. మేము ప్రతి క్షణం దైవ సహాయాన్ని చూస్తున్నాము. కావున మనం ఇప్పుడు చింతించవలసిన విషయమేమనగా, మనం అల్లాహ్ వైపు మోకరిల్లు తున్నామా? లేదా?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కు వ్యతిరేకముగా వ్రాయబడిన పదాలను చదివి మనం మన హృదయాల్లో ఆందోళన చెందువారము కాకూడదు. రాత్రి దువాలలో దైవానుగ్రహాన్ని, అతని కరుణను ఆకాంక్షించేవారము కావాలి. తమ సజ్దా స్థానాలను తడపండి. బలహీనులను అధికారులుగా మార్చిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవాన్ని పిలువాలి. ఓ దేవుడా నీ దయను యాచిస్తూ, నేడు మేము కోరుతున్నదేమనగా, మా కొరకు బిగించబడుతున్న ఈ భూమిని మా కొరకు పూల వనము వలే మార్చుము. ఓ దయగల దేవుడా!, మమ్ము కరుణించి అనుగ్రహాన్ని ప్రసాదించుము. ...(ఆమీన్).